


నేటి దినపత్రిక
# సూర్య
www.suryaa.com

కరీంనగర్
పెద్దపల్లి, జగిత్యాల, రాజన్నసిరిసిల్ల

మంగళవారం 9 సెప్టెంబర్ 2025 16 పేజీలు




# తప్పుల తడకగా ఓటర్ల జాబితా..



- చనిపోయిన వారు బతుకున్నట్టు
- భర్త ఒకచోట భార్య మరోచోట
- ఇష్టారాజ్యంగా ఓటర్ల సర్వే

సూర్య రామడుగు

సెప్టెంబర్ లోగా స్థానిక సంస్థలు ఎన్నికలు నిర్వహించాలని హైకోర్టు రాష్ట్ర ప్రభుత్వానికి ఆదేశాలు ఇచ్చిన నేపథ్యంలో రాష్ట్ర ప్రభుత్వం సెప్టెంబర్ నెలలో స్థానిక సంస్థల ఎన్నికల ను నిర్వహించేందుకు కేబినెట్ గ్రీన్ సిగ్నల్ ఇచ్చింది. సెప్టెంబర్ (మిగతా 2లో)

## ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణాలపై
# ధరాఘాతం

- డబ్బులు సరిపోక అప్పులు
- నత్త నడకలో నిర్మాణ పనులు

2లో

సూర్య, హుజురాబాద్



## ఎం.ఓ.యులతో ప్రభుత్వ విద్యార్థులకు
# మరిన్ని రంగాల్లో సేవలు

- జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి

సూర్య కరీంనగర్

ప్రభుత్వ, ప్రైవేటు భాగస్వామ్యంతో ఎం.ఓ.యులు కుదుర్చుకోవడం ద్వారా ప్రభుత్వ పాఠశాలల విద్యారులకు మరిన్ని రంగాల్లో సేవలు అందిస్తామని జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి అన్నారు. ప్రభుత్వ, ప్రైవేటు భాగస్వామ్య ఒప్పంద ంలో భాగంగా కొత్తపల్లి (హవేళి) జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థులకు "ట్రస్మా" అధ్యక్షుడు, నందిని కాన్వెంట్ నిర్వాహకులు యాదగిరి శేఖర్ రావు జేఈఈ, ఐఐటి, నీట్ కోర్సు పుస్తకాలను ఉచితంగా అందజేశారు. ఈ పుస్తకాల పంపిణీ కార్యక్రమానికి హాజరైన జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి మాట్లాడుతూ జిల్లాలో ప్రైవేటు పాఠశాలలతో ఒప్పందం కుదుర్చుకొని ప్రభుత్వ విద్యా ర్థులకు విభిన్న రంగాల్లో విజయవంతంగా శిక్షణ ఇప్పించామని (మిగతా 2లో)





## సెప్టెంబర్ 10న స్థానిక సంస్థల
# తుది ఓటర్ జాబితా ప్రచురణ

- జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝ
- స్థానిక సంస్థల ఓటర్, పోలింగ్ కేంద్రాల జాబితాపై సమీక్ష నిర్వహించిన జిల్లా కలెక్టర్

సూర్య రాజన్న సిరిసిల్ల

సెప్టెంబర్ 10న స్థానిక సంస్థల తుది ఓటర్ జాబితా ప్రచురణ జరుగుతుందని జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝ తెలిపారు. సోమవారం జిల్లా కలెక్టర్ (మిగతా 2లో)



# తరగతి గదుల్లో టీచర్ల పాత్ర కీలకం

- కలెక్టర్ కోయ శ్రీ హర్ష

సూర్య పెద్దపల్లి ప్రతినిధి

2లో



# తప్పుల తడకగా ఓటర్ల జాబితా..

(మొదటి పేజీ తరువాయి)

నెలలోపు స్థానిక సంస్థల ఎన్నికలు నిర్వహించేందుకు సమాయత్తమవుతుంది.. ఈ నేపథ్యంలో గతంలోనే ఓటర్ల జాబితాలో ఓటర్ల చేర్పులు మార్పులు సర్వే చేపట్టారు.. కాగా ఈ నెల సెప్టెంబర్ 10న ఓటర్ల తుది జాబితా వెల్లడించాలని సీఎం రేవంత్ రెడ్డి మంత్రులతో కేబినెట్ మీటింగ్లో చర్చించారు. ఈ నేపథ్యంలో రాష్ట్ర ఎన్నికల కమిషనర్ ఆదేశాల మేరకు ఓటర్ల జాబితాను అన్ని గ్రామపంచాయతీలలో ఈ నెల 10న తుది జాబితాను ప్రదర్శించాలని రాష్ట్ర ఉన్నతాధికారుల నుండి ఆదేశాలు వచ్చాయి.. కాగా ఓటర్ల చేర్పులు మార్పులు సర్వే చేసిన ఓటర్ల జాబితా తప్పుల తడకగా మారింది.. ఈ ఓటర్ల జాబితాలో చనిపోయిన వారి పేర్లు బతికి న్నట్టుగా నమోదు అయ్యాయి.. రామడుగు



మండల కేంద్రంతో పాటు మండలంలోని పలు గ్రామాలలో ఒకే కుటుంబంలో భార్య భర్తల ఓట్లు ఒకే ఇంటి నెంబర్ లో ఉండాల్సింది పోయి భర్త పేరు ఒక వార్డులో భార్య పేరు మరో వార్డులో తప్పుగా నమోదు చేశారు.... ఇంకా కొందరి పేర్లు స్త్రీల స్థానంలో పురుషుల పేర్లు పురుషుల స్థానంలోస్త్రీల పేర్లు తప్పుగా నమోదయ్యాయి. మరికొందరి పేర్లు ఒక గ్రామంలో ఉండాల్సింది పోయి మరొక గ్రామంలో అడ్రస్ తప్పుగా నమోదయింది.. ఇంతే కాకుండా మరికొందరి ఓటర్ నమోదు మొత్తానికి ఓటర్ లిస్టులో లేకుండా చేశారు. దీంతో రానున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో పోటీ చేయాలనుకునే వారి పేర్లు కూడా గల్లంతు కావడంతో పోటీ దారులు లబోదిబోమంటున్నారు.. గత రెండు రోజుల క్రితం ఎంపీడీవో కార్యాలయంలో అన్ని ప్రధాన పార్టీల నాయకులతో ఓటర్ల జాబితా పై ఎంపీడీవో రాజేశ్వరి ప్రత్యేక సమావేశాన్ని ఏర్పాటు చేశారు.. ఈ సమావేశంలో ఓటర్లు ఎక్కువ శాతం గల్లంతు అయ్యాయని ప్రధాన పార్టీ నాయకులు సమావేశం దృష్టికి తీసుకువచ్చారు.. మరి ఇప్పటికైనా చేర్పులు మార్పులు మరో వారం రోజుల గడువు ఉన్న నేపథ్యంలో మండల ఉన్నతాధికారులు చర్యలు చేపడతారో లేదో చూద్దాం..

## సెప్టెంబర్ 10న స్థానిక సంస్థల తుది ఓటర్ జాబితా ప్రచురణ

(మొదటి పేజీ తరువాయి)

సందీప్ కుమార్ ఝ సమీకృత జిల్లా కలెక్టరేట్ మినీ సమావేశ మందిరంలో స్థానిక సంస్థల ఓటర్, పోలింగ్ కేంద్రాల జాబితా పై రాజకీయ పార్టీల ప్రతినిధులతో సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝా మాట్లాడుతూ,స్థానిక సంస్థలైన ఎంపీటీసీ, జడ్పిటిసి ఎన్నికల నిర్వహణకు డ్రాఫ్ట్ ఓటర్ జాబితా, పోలింగ్ కేంద్రాల వివరాలను విడుదల చేయడం జరిగిందని అన్నారు. 650 ఓటర్లకు ఒక పోలింగ్ స్టేషన్ ఏర్పాటు చేయడం జరిగిందని అన్నారు.సిరిసిల్ల జిల్లాలో 123 ఎంపిటిసి ,12 జడ్పిటిసి స్థానాలకు స్థానిక సంస్థల ఎన్నికలు జరుగనున్నాయని, వీటి పరిధిలో 3,53,351 ఓటర్లు ఉన్నారని, 278 లొకేషన్స్ లో 712 పోలింగ్ స్టేషన్స్ ఏర్పాటు చేయనున్నట్లు తెలిపారు.ఒక మేజర్ గ్రామ పంచాయతీ 2 ఎంపీటీసీ స్థానాల పరిధిలో ఉంటే ఒక కుటుంబం లోని సభ్యులందరూ ఒకే ఎంపీటీసీ స్థానంలో ఓటర్లుగా ఉండేలా చర్యలు చేపట్టామని అన్నారు. డ్రాఫ్ట్ ఓటర్ జాబితా, పోలింగ్ కేంద్రాలపై ఎటువంటి అభ్యంతరాలు ఉన్న సెప్టెంబర్ 8 సాయంత్రం లోపు అందించాలని, సెప్టెంబర్ 9న అభ్యంతరాలను పరిష్కరించి సెప్టెంబర్ 10న తుది ఓటర్ జాబితా ప్రచురించడం జరుగుతుందని కలెక్టర్ తెలిపారు.ఈ సమావేశంలో జడ్పీ సీఈవో వినోద్ కుమార్, సంబంధిత అధికారులు, వివిధ రాజకీయ పార్టీల ప్రతినిధులు పాల్గొన్నారు.

# ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణాలపై ధరాఘాతం

**సూర్య, హుజురాబాద్.**

నిరుపేదలకు గూడు కల్పించాలని ఉద్దేశంతో ప్రభుత్వం రూపొందించిన ఇందిరమ్మ ఇండ్ల పథకానికి ఆది నుంచి అరిష్టాలే.... ఎన్ని ఆశలతో ఇల్లు నిర్మించుకోవాలనుకునే లబ్ధిదారులకు పెరిగిన నిర్మాణ సామాగ్రి ధరలతో ఇండ్ల నిర్మాణ పనులు తలకు మించిన భారమవుతుంది. నిర్మాణ పనులు జరపడానికి ప్రభుత్వం ఇచ్చే డబ్బులు సరిపోక... అప్పులు పెరిగి లబ్ధిదారులకు తిప్పలు తప్పడం లేదు.

**- ధరాఘాతంతో లబ్ధిదారుల బెంబేలు**

ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణ పనులు చేపట్టిన లబ్ధిదారులకు పెరిగిన నిర్మాణ సామాగ్రి ధరలను చూసి బెంబేలు ఎత్తుతున్నారు. ఇసుక కంకర ఇటుక సిమెంటు ఇనుము ధరలు ఇబ్బడి ముబ్బడిగా పెరగడంతో నిర్మాణ పనులు చేయాలంటే తప్పనిసరిగా అప్పులు తప్పనిసరిగా చేయాల్సి వస్తుంది. కృత్రిమ కొరత సృష్టించి ప్రతి నిర్మాణ సామాగ్రి ధర లను వ్యాపారస్తులు అమాంతం పెంచేశారు. లబ్ధిదారులకు నిర్మాణ సామాగ్రి ధరలు పెరగడం వల్ల ఇబ్బంది కలగకుండా ఉండేందుకు ప్రభుత్వం అధికారులతో ధరలపర్యవేక్షణ చేయడానికి ఒక కమిటీని పర్యవేక్షణ కమిటీ పనులు అంతంత మాత్రమే. పర్యవేక్షణ లోపం తో వ్యాపారులు భయం లేకుండా ధరలు పెంచేశారు. దీనికి తోడు సెంట్రింగ్, మేస్త్రీలు, కూలీల ధరలు కూడా భారీ సంఖ్యలో పెరిగిపోయాయి. దీంతో ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణానికి కనీసం 15 లక్షల రూపాయలు లబ్ధిదారులు వెచ్చించాల్సి వస్తుంది. సిమెంట్ బస్తా పై ఒక్కంటికి 30 రూపాయల చొప్పున పెరిగింది. ఇనుము ధరలు సైతం వ్యాపారస్తులు పెంచేశారు.

**- మందగించిన ఇండ్ల నిర్మాణ పనులు**

ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణ పనులు జిల్లా లో అనేక కారణాల వల్ల మందగించాయి. జిల్లా మొత్తంలో 8239 ఇండ్లు మంజూరు కాగా మార్కౌట్ చేసినవి 5795 . కేవలం గ్రౌండ్ అయినాయి 3530 మాత్రమే. ఇందులో బేస్మెంట్ లెవెల్ వరకు పూర్తయినవి కేవలం 29 11 ఇండ్లు మాత్రమే. గోడలు పూర్తయిన ఇండ్లు 326 స్లాబ్ పడిన ఇండ్లు జిల్లాలో 295 మాత్రమే అని అధికారిక లెక్కలు చెబుతున్నాయి. కరీంనగర్ మున్సిపల్ కార్పొరేషన్ జమ్మికుంట మున్సిపాలిటీ చొప్పదండి మున్సిపాలిటీలలో ఒక్క స్లాబ్ కూడా పడలేదంటే ధరల ప్రభావం ఎంతగా ఉందో దీన్ని బట్టి అర్థం చేసుకోవచ్చు.

## ఎం.ఓ.యులతో ప్రభుత్వ విద్యార్థులకు మరిన్ని రంగాల్లో సేవలు

(మొదటి పేజీ తరువాయి)

అన్నారు. ప్రభుత్వ పాఠశాలల విద్యార్థులకు మరిన్ని సేవలు అందించేందుకు ప్రణాళికతో ముందుకు వెళ్తామని అన్నారు. విద్యార్థులు చదవడం, రాయడంపై దృష్టి పెట్టాలని సూచించారు. ఉపాధ్యాయులు ప్రతినెలా రీడింగ్, రైటింగ్ పరీక్షలు నిర్వహించాలని సూచించారు. ఐఐటీ, నీట్ కోర్సు పుస్తకాలను సద్వినియోగం చేసుకొని పట్టుదలతో రాణించాలని అన్నారు. కొత్తపల్లి ప్రభుత్వ పాఠశాలలో అన్ని వసతులు ఉన్నాయని, ఇక్కడ విద్యార్థులు విభిన్న రంగాల్లో ఎంపిక అవుతున్నారని తెలిపారు.అనంతరం విద్యార్థులకు రాగి జావా పంపిణీ కార్యక్రమాన్ని ప్రారంభించారు. పాఠశాల ఆవరణలో విద్యార్థులు నిర్వహిస్తున్న విటమిన్ గార్డెన్ ను పరిశీలించారు. కొత్తపల్లి మండల ప్రజా పరిషత్తులోని భవిత కేంద్రాన్ని సౌకర్యం దృష్ట్యా జిల్లా ప్రజా పరిషత్ పాఠశాలకు మార్చగా ఈ కేంద్రాన్ని కలెక్టర్ ప్రారంభించారు. పాఠశాలలోని ఏర్పాటు చేసిన గ్రంథాలయాన్ని పరిశీలించారు.ఈ కార్యక్రమంలో గుర్తింపు పొందిన పాఠశాలల సంఘం 'ట్రస్మా' అధ్యక్షులు యాదగిరి శేఖర్ రావు, ఎంఈఓ తుమ్మ ఆనందం, క్వాలిటీ కోఆర్డినేటర్ అశోక్ రెడ్డి, ప్రధానోపాధ్యాయులు కన్నం రమేష్ పాల్గొన్నారు.



# తరగతి గదుల్లో టీచర్ల పాత్ర కీలకం

**సూర్య పెద్దపల్లి ప్రతినిధి**

తరగతి గదుల్లో టీచర్ల పాత్ర కీలకమని విద్యార్థి జీవితాన్ని పూర్తిగా మార్చే సామర్థ్యం ఒక టీచర్ కు ఉంటుందని జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష అన్నారు .సోమవారం సమీకృత జిల్లా కలెక్టరేట్ లోని సమావేశ మందిరంలో టీచర్స్ డే సందర్భంగా నిర్వహించిన గురుపూజోత్సవం కార్యక్రమంలో కలెక్టర్ పాల్గొన్నారు. స్వాగతం నృత్యం అనంతరం డాక్టర్ సర్వేపల్లి రాధాకృష్ణ చిత్రపటానికి పూలమాలలు వేసి జ్యోతి ప్రజ్వలన గావించి కార్యక్రమం ప్రారంభించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ మన జిల్లాలో మిగిలి ఉన్న ప్రభుత్వ పాఠశాలలో అవసరమైన మౌలిక వసతుల కల్పన పనులు 6 నెలలో పూర్తి చేస్తామని అన్నారు. జిల్లాలో అవసరమైన మేర ఉపాధ్యాయులు అందుబాటులో ఉన్నారని, విద్యార్థులకు మెరుగైన బోధన అందించడంలో కీలకపాత్ర పోషించాలని కలెక్టర్ కోరారు. తరగతి గదులలో డిజిటల్ క్లాస్ రూమ్ అదనపు సౌకర్యం మాత్రమేనని, టీచర్లు మాత్రమే కేంద్రంగా తరగతి గదులు ఉండాలని కలెక్టర్ పేర్కొన్నారు. పిల్లలకు మెరుగైన విద్య అందించేందుకు ప్రభుత్వం చర్యలు తీసుకుంటుందని అన్నారు. ప్రభుత్వ పాఠశాలల్లో మౌలిక వసతుల కల్పన గతంతో పోలిస్తే చాలా మెరుగైందని అన్నారు. పిల్లలు చదవడం, రాయడం అనర్గళంగా మాట్లాడటం నేర్పించడంలో కొంత వెనుకబడి ఉన్నామని అన్నారు. ఉపాధ్యాయులంతా కలిసి జిల్లాలో ప్రభుత్వ పాఠశాలల్లో బోధనా పద్ధతులను ఇంప్రూవ్ చేయాలని కలెక్టర్ సూచించారు.ప్రస్తుత విద్యా సంవత్సరంలో ప్రతి ప్రాథమిక పాఠశాలలో తొలిమెట్టు కార్యక్రమాన్ని పకడ్బందీగా అమలు చేస్తూ కనీసం 80 శాతం విద్యార్థులకు కనీస విద్యా ప్రమాణాలు ఉండేలా చూడాలని కలెక్టర్ ఉపాధ్యాయులను కోరారు. పిల్లలపై ఉపాధ్యాయులు చూపించే ప్రభావం జీవిత కాలం గుర్తుంటుందని అన్నారు. సమాజంలో చాలామంది జీవితాల్లో వెలుగు నింపే అవకాశం ఉపాధ్యాయులకు లభించిందని, దీనిని పూర్తిస్థాయిలో సద్వినియోగం చేసుకోవాలని కలెక్టర్ విజ్ఞప్తి చేశారు. అనంతరం ఉత్తమ ఉపాధ్యాయులుగా ఎంపికైన 48 మంది టీచర్లకు ప్రశంస పత్రాలు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ రెవెన్యూ వేణు, జిల్లా విద్యాశాఖ అధికారి డి.మాధవి, జడ్పీ సీఈవో నరేందర్, పాఠశాల ఉపాధ్యాయులు, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# రాజకీయాలు కాదు.... రైతుల బాధలు తీర్చండి

## - బోనస్ ఎగ్గొట్టడానికి యూరియా పై నిర్లక్ష్యం

## - ఎస్సీ కార్పొరేషన్ మాజీ చైర్మన్ బండ శ్రీనివాస్

**సూర్య, హుజురాబాద్**



ఒక వైపు అకాల వర్షాలు... మరో వైపు యూరియా కొరతతో రైతులు ఇబ్బందులు పడుతుంటే... ప్రభుత్వం వాటిని పరిష్కరించక ఇతరుల మీద నెపం పెట్టి చోద్యం చూస్తుందని, రాజకీయాలు వద్దు... రైతుల బాధలు తీర్చాలని బిఆర్ఎస్ రాష్ట్ర కార్యదర్శి, ఎస్సీ కార్పొరేషన్ మాజీ చైర్మన్ బండ శ్రీనివాస్ అన్నారు. సోమవారం ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలో అనేక సమస్యలతో రైతులు ఇబ్బందులు పడుతున్నారని అన్నారు. వర్షాభావ పరిస్థితులు సరిగా లేక కొన్ని ప్రాంతాల్లో రైతులు తమ పొలాల్లో నాట్లు వేసుకోలేదని, మరికొన్ని ప్రాంతాల్లో అల్ప పీడనంతో భారీ వర్షాలకు పంటలన్నీ నాశనం అయ్యాయని అన్నారు. అతివృష్టి, అనావృష్టి కలిగిన పరిస్థితుల మధ్య రైతులు ఇబ్బందులు పడుతుంటే ప్రభుత్వం మాత్రం రైతుల బాధలు తీర్చడానికి కనీస చర్యలు తీసుకోకపోవడం దారుణమని అన్నారు. ఇతర సమావేశాల్లో గత ప్రభుత్వాలను తిడుతూ కాలం గడుపుతున్న ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి రైతుల ను పరామర్శించే సమయం లేకపోవడం కాంగ్రెస్ రైతుల పట్ల ఉన్న చిత్తశుద్ధి తెలుపుతుందని అన్నారు. వరి పైరుకు మూడుసార్లు యూరియా చల్లడం వల్లనే పంట దిగుబడి వస్తున్న విషయం అందరికి తెలుసని, కానీ ప్రభుత్వం మాత్రం యూరియా దొరకక రైతులు ఇబ్బంది పడుతుంటే ఇతరులపై నెపం మోపి తన తప్పు లేదన్నట్లుగా వ్యవహరిస్తున్నారు. యూరియా డిమాండ్ ను బట్టి ముందస్తుగా నిల్వ చేసుకోవడం ప్రభుత్వానికి తెలియదని, అందువల్లనే రైతులు ప్రతిరోజు యూరియా కోసం ఏదో ఒక ప్రాంతంలో ఆందోళన చేస్తున్నారని అన్నారు. గత ప్రభుత్వంలో మాజీ సిఎం కేసీఆర్ దూర దృష్టితో ఆలోచించి రైతులకు యూరియా కష్టాలు లేకుండా చేశారని అన్నారు. రైతులు కన్నీరు పెడితే ఆ ప్రభుత్వం ఎక్కువ కాలం నిలువజాలదని, ఎద్దు ఏడ్చిన వ్యవసాయం..... రైతేడ్చిన రాజ్యం..... ఉండదని ఆయన అన్నారు. యూరియా కొరత తో పంటల దిగుబడి తగ్గుతుందని, తద్వారా ప్రభుత్వానికి బోనస్ రైతులకు ఇవ్వకుండా ఉండొచ్చని దురుద్దేశంతో ప్రభుత్వం రైతులపై కక్ష కట్టి యూరియా కొరతను నివారించడం లేదని అన్నారు. 9 సంవత్సరాలుగా ఒక్కసారి కూడా రైతులు యూరియా కోసం రోడ్డు ఎక్కలేదని, ఇప్పుడు ఎందుకు యూరియా కొరత ఏర్పడిందో కాంగ్రెస్ ప్రభుత్వం ఆత్మ విమర్శ చేసుకోవాలని అన్నారు. ప్రభుత్వా నికి సరైన ప్రణాళిక లేకపోవడంతోనే యూరియా సరఫరా చేయడంలో విఫలమైందన్నారు. యూరియా కొరత తీర్చడంతో పాటు తక్షణమే సన్న రకం వరి ధాన్యానికి సంబంధించిన బోనస్ డబ్బులను రైతుల బ్యాంకు ఖాతాల్లో జమ చేయాలని డిమాండ్ చేశారు.



నేటి దినపత్రిక
# సూర్య
www.suryaa.com

రాజన్నసిరిసిల్ల

మంగళవారం 9 సెప్టెంబర్ 2025




## విద్యార్థుల న్యాయమైన డిమాండ్లను ప్రభుత్వం వెంటనే తీర్చాలి

**- బిఆర్ఎస్ పార్టీ నియోజకవర్గ ఇన్చార్జి చల్మెడ లక్ష్మీనరసింహారావు - పోలీస్ స్టేషన్‌లో విద్యార్థులకు మద్దతు**

**సూర్య, వేములవాడ**

జేఎన్టీయూ విద్యార్థులపై పోలీసుల దౌర్జన్యాన్ని తీవ్రంగా ఖండిస్తున్నామని, వారి న్యాయమైన డిమాండ్లను తీర్చాల్సిన బాధ్యత ప్రభుత్వంపై ఉందని బిఆర్ఎస్ పార్టీ వేములవాడ నియోజక వర్గ ఇన్చార్జి చల్మెడ లక్ష్మీనరసింహారావు అన్నారు. సోమవారం జేఎన్టీయూ విద్యార్థులు తమ డిమాండ్ల సాధనకై ధర్నా, రాస్తారోకో చేయడంతో వారిని పోలీసులు అడ్డుకొని దౌర్జన్యంగా పోలీస్ స్టేషన్‌కు తరలించారు. విషయం తెలుసుకున్న చల్మెడ లక్ష్మీనరసింహారావు పోలీస్ స్టేషన్లో ఉన్న విద్యార్థుల వద్దకు చేరుకొని వారికి మద్దతు తెలిపారు. సందర్భంగా ఆయన మాట్లాడుతూ గడిచిన బిఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో మాజీ మంత్రివర్యులు కేటీఆర్ సిరిసిల్లలో జేఎన్టీయూ యూనివర్సిటీ ఉండాలని మండపల్లిలో 20 ఎకరాల స్థలాన్ని చూసి సుమారుగా 450 కోట్ల



రూపాయలతో జేఎన్టీయూ యూనివర్సిటీకి జీవో విడుదల చేశారు. కానీ ప్రభుత్వం మారిన తరణంలో ఇప్పుడు కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చి కనీసం వారికి తరగతి గదులు, హాస్టల్, ఉపాధ్యాయులను ఏర్పాటు చేయడంలో విఫలమైందని, వారి న్యాయపరమైన డిమాండ్లను వెంటనే తీర్చాలని పైఅధికారులను, వైస్ ప్రిన్సిపాల్‌ను, కలెక్టర్‌ను విద్యార్థులు కోరినప్పటికీ వారు పట్టించుకోకపోవడంతో ఈరోజు వారు అగ్రహారం వద్ద రాస్తారోకోకు దిగడంతో పోలీసులు అడ్డుకొని వారిని పోలీస్ స్టేషన్‌కు తీసుకువచ్చి నిర్బంధించడం ఎంతవరకు సమంజసమని మీడియా ద్వారా ప్రశ్నిస్తున్నామన్నారు. వెంటనే ముఖ్యమంత్రి నిధులను విడుదల చేసి భవనాన్ని నిర్మించేందుకు శంకుస్థాపన చేయాలనీ విద్యార్థుల పక్షాన డిమాండ్ చేస్తున్నమన్నారు. అలాగే పోలీసులు విద్యార్థుల వెంటనే విడుదల చేయాలన్నారు. వారి వెంట సీనియర్ నాయకులు ఏనుగు మనోహర్ రెడ్డి, బొల్లి రామ్మోహన్, మాజీ సెస్ డైరెక్టర్ రామతీర్థపు రాజు, పట్టణ ప్రధాన కార్యదర్శి క్రాంతి కుమార్, మాజీ కౌన్సిలర్లు మారం కుమార్, నిమ్మశెట్టి విజయ్, నరాల శేఖర్, జోగిని శంకర్, గోలి మహేష్, నాయకులు నీలం శేఖర్, సందీప్ కుమార్ తదితరులు ఉన్నారు.

## మా ఊరి బడికి ఉపాధ్యాయులను కేటాయించండి కలెక్టర్ సార్

**- కందికట్కూరు విద్యార్థుల తల్లిదండ్రుల వినతి**

**సూర్య, ఇల్లంతకుంట**

ఇల్లంతకుంట మండలం కందికట్కూర్ గ్రామంలోని ఎంపిపిఎస్ బడికి ఉపాధ్యాయులను నియమించాలని డిమాండ్ చేస్తూ జిల్లా కలెక్టర్ కు వినతి పత్రాన్ని సోమవారం అందజేశారు. ఈ సందర్భంగా అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీ అధ్యక్షురాలు బత్తిని కావ్య మాట్లాడుతూ సర్కార్ బడి కందికట్కూర్ బడి విద్యార్థుల తల్లిదండ్రులం మేము, మా బడిలో ఇప్పటివరకు ముగ్గురు ఉపాధ్యాయులు ఉండేవారు. ఇందులో ఒకరు ఇటీవలే బదిలీ అయి వెళ్ళినారు. ప్రధానోపాధ్యా యులు ఈ నెలలో పదవి విరమణ కు సిద్ధంగా ఉన్నారు.



"85 మంది" విద్యార్థులు ఉన్న మాబడిలో ఒకరు మాత్రమే ఉపాధ్యాయులుగా ఉన్నారన్నారు. అందుకు కలెక్టర్ సార్ మా విద్యార్థుల భవిష్యత్తు దృష్టిలో ఉంచుకొని వెంటనే ఇద్దరు ఉపాధ్యాయులను నియమించాలని కోరారు. ఈ కార్యక్రమంలో విద్యార్థుల తల్లిదండ్రులు 50 మందితో పాటుగా,అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీ అధ్యక్షులు బత్తిని కావ్య, సభ్యులు గుగ్గిళ్ళ రవలి, నక్క కాంతవ్వ, తంగళ్ళపల్లి గౌతమి, నార్ల పద్మ, బత్తుల రమ, పైడి నిర్మల, రాచకొండ అన్నపూర్ణ, అంగూరు సదాలక్ష్మి, జక్కుల లత, టేకు రేణుక, కంకణాల లాస్య, ఉరడి రజిత, గౌరవేణి జ్యోతి, హరిత, దేవరకొండ సత్యలక్ష్మి, కామారం సదాలక్ష్మి, విద్యార్థుల తల్లిదండ్రులు భూమల్ల అనిల్ కుమార్,ముత్యం శ్రీనివాస్, సింగరవేణి వెంకటేశం, బిగుళ్ల అశోక్, తాళ్లపల్లి కిషన్, గొట్టం శ్రీకాంత్, నక్క పరశురాం, నక్క మోహన్, బిగుళ్ల రాజ్ కుమార్, బొజ్జ పరుశురాం గుగ్గిళ్ళ శ్రీకాంత్, దయ్యాల శ్రీకాంత్, గ్రామస్తులు పాల్గొన్నారు.

## కరాటేలో ఓకినవా అకాడమీ విద్యార్థుల ప్రతిభ

**సూర్య, వేములవాడ**



వేములవాడ పట్టణంలోని మహదేవ్ ఫంక్షన్ హాల్‌లో ఓకినవా స్పోర్ట్స్ కరాటే అకాడమీ ఆధ్వర్యంలో సోమవారం కరాటే గ్రేడింగ్ టెస్ట్ నిర్వహించారు. అకాడమీ ఫౌండర్, చీఫ్ ఎగ్జామినర్ అబ్దుల్ మన్నాన్ పర్యవేక్షణలో జరిగిన ఈ పరీక్షల్లో సుమారు 80 మంది విద్యార్థులు తమ ప్రతిభను చాటుకొని వివిధ బెల్టులు, సర్టిఫికెట్లు పొందారు.కార్యక్రమానికి మార్కెట్ కమిటీ చైర్మన్ ఆర్. రాజు, వైస్ చైర్మన్ కనికరపు రాకేష్, కాంగ్రెస్ పార్టీ అర్బన్ అధ్యక్షులు సాగరం వెంకటస్వామి, బీజేపీ పట్టణ అధ్యక్షులు రాపెల్లి శ్రీధర్, కాంగ్రెస్ నాయకులు మైలారం రాము, రోమాల ప్రవీణ్ హాజరై విద్యార్థులకు బెల్టులు, సర్టిఫికెట్లు అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ చిన్న వయసులోనే కరాటే శిక్షణ పొందడం వల్ల శారీరక, మానసిక దృఢత్వం పెరుగుతుందని పేర్కొన్నారు. గత 35 ఏళ్లుగా కరాటే శిక్షణ ఇస్తూ జాతీయ, అంతర్జాతీయ స్థాయిలోనే కాకుండా రాష్ట్ర స్థాయిలో కూడా అనేక పతకాలు సాధించేందుకు విద్యార్థులను ప్రోత్సహించిన అబ్దుల్ మన్నాన్ సేవలను కొనియాడారు. ఈ కార్యక్రమంలో కరాటే మాస్టర్లు దండగల తిరుపతి, లోలోపు రాజు, కనికరపు రాజశేఖర్, ఫర్హాన్ అబ్బాసి తదితరులు పాల్గొన్నారు.

## డిగ్రీ విద్యార్థులకు మౌలిక సదుపాయాలు కల్పించాలి

**- ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి మల్లారపు ప్రశాంత్**

**సూర్య, సిరిసిల్ల టౌన్**

అగ్రహారం డిగ్రీ కళాశాలలో విద్యార్థులకు తరగతి గదులు సరిపోక ఇబ్బందులు పడుతున్నారని ఒకే ప్రాంగణంలో డిగ్రీ కళాశాల,జేఎన్టీయూ విద్యార్థులు ఉండడం వల్ల మౌలిక సదుపాయాలు లేక ఇబ్బందులు పడుతున్నారని డిగ్రీ కళాశాల విద్యార్థులకు సరిపడా తరగతి గదులు కేటాయించాలంటూ సోమవారం ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో జిల్లా కలెక్టర్‌కు ప్రజావాణిలో విద్యార్థులతో కలిసి వినతి పత్రం అందించారు. ఈ సందర్భంగా ఎస్ఎఫ్ఐ రాజన్న సిరిసిల్ల జిల్లా కార్యదర్శి మల్లారపు ప్రశాంత్ మాట్లాడుతూ అగ్రహారంలో ఉన్న డిగ్రీ కళాశాలలో గత నాలుగు సంవత్సరాల క్రితం జేఎన్టీయూ విద్యార్థులు సొంత భవనం లేకపోవడంతో డిగ్రీ కళాశాలలో సర్దుబాటు చేయడం జరిగిందని,ఇటీవల డిగ్రీ కళాశాలలో విద్యార్థుల సంఖ్య పెరగడంతో తరగతి గదులు సరిపోకపోవడంతో విద్యార్థులు ఇబ్బందులు పడవలసిన పరిస్థితి ఏర్పడిందని,గతంలోనే జేఎన్టీయూకి సొంత స్థలం కేటాయించిన ఇప్పటి వరకు నిర్మాణం చేపట్టకపోవడం సిగ్గుచేటని అన్నారు. ఉన్నత అధికారులు, ఎమ్మెల్యే చొరవ తీసుకొని డిగ్రీ కళాశాల విద్యార్థులకు సరిపడా తరగతి గదులతో పాటు మౌలిక సదుపాయాలను కేటాయించాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ జిల్లా గర్ల్స్ కన్వీనర్ సంజన, జిల్లా కమిటీ సభ్యులు, డిగ్రీ కళాశాల విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.



## తెలంగాణ గ్రామీణ బ్యాంకు మేనేజర్‌గా గుడిసె విజయ్

**సూర్య, చందుర్తి**



చందుర్తి మండల కేంద్రంలోని స్థానిక తెలంగాణ గ్రామీణ బ్యాంకు నూతన మేనేజర్‌గా గుడిసె విజయ్ సోమవారం రోజున బాధ్యతలు చేపట్టారు. బ్యాంకులోమేనేజర్‌గా పని చేస్తున్న అనుజా జోషి హైదరాబాద్ బదిలీపై వెళ్లగా నూతన మేనేజర్ గుడిసె విజయ్ ఆమె నుండి బాధ్యతలు తీసుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బ్యాంక్ ఖాతాదారులకు ఎలాంటి సమస్యలు రాకుండా సేవలందిస్తానని బ్యాంకు బలోపేతానికి ప్రతి ఒక్కరు కృషి చేయాలని ఈ సందర్భంగా అన్నారు. ఈ కార్యక్రమంలో బ్యాంకు సిబ్బంది ఉన్నారు.

## రాజకీయ పార్టీలతో సమావేశం ఎంపీడీవో

**సూర్య, బోయినపల్లి**



మండల పరిషత్ కార్యాలయము అన్ని రాజకీయ పార్టీలకు చెందిన మండల స్థాయి అధ్యక్షులు కార్యదర్శులు నాయకులతో స్థానిక సంస్థలు 2వ సాధారణ ఎంపీటీసీ,జడ్పీటీసీ ఎన్నికల నిర్వహణకు సంబంధించిన ఓటర్ల జాబితా పోలింగ్ స్టేషన్ల యొక్క తుది జాబితా ప్రకటన కొరకు ఏమైనా అభ్యంతరలు స్వీకరణ గురించి సమావేశం ఏర్పాటు చేసిన ఎంపీడీవో భీమా జయశీల. తేదీ 09.09.2025 రోజున అభ్యంతరాలను పరిశీలిస్తారు. తుది జాబితాను తేదీ 10.09.2025 రోజున ఎంపీడీవో నోటీసు బోర్డుపై ప్రచురిస్తామని తెలిపారు.

## చదువు మానేసిన, బడికి వెల్లని పిల్లలందరినీ తిరిగి చదువుకునే విధంగా ప్రోత్సహించాలి

**- మండల విద్యాధికారి సిహెచ్ శ్రీనివాస్ గౌడ్**

**సూర్య, ఇల్లంతకుంట**



చదువు మానేసిన, బడికి వెళ్ళని ప్రతి ఒక్కరిని చదువు కొనేందుకు ప్రోత్సహించాలని మండల విద్యాధికారి సిహెచ్ శ్రీనివాస్ గౌడ్ కోరారు.సోమవారం మండల కేంద్రంలోని ఎంఆర్‌సిలో నవ భారత అక్షరాస్యత కార్యక్రమంపై అవగాహన సదస్సును నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామాల విఓఏలతో పాటుగా, ఆయా పాఠశాలల ప్రధాన ఉపాధ్యాయులతో సమావేశాన్ని ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా పెద్ద లింగాపూర్ ప్రధాన ఉపాధ్యాయుడు,రిసోర్స్ పర్సన్ గుర్రం సందీప్ రెడ్డి, యాద రవిలు నవభారత సాక్షరతపై అవగాహనలో భాగంగా వారికి వివరించారు. ఈ కార్యక్రమంలో పాఠశాలల ప్రధానోపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

## వేగంగా విద్యుత్ సేవల పునరుద్ధరణ చర్యలు

**- సెస్ డైరెక్టర్ గొలినేని నారాయణరావు**

**సూర్య, గంభీరావుపేట**



గత నెలలో కురిసిన అకాల వర్షాలకు గంభీరావుపేట మండలం నర్మాల ఎగువ మానేరు ప్రాజెక్టు నుండి పెద్ద మొత్తంలో భారీగా వరద నీరు మానేరు నది పరివాహక పంట పొలాల నుండి వరద నీరు వెళ్లడంతో విద్యుత్ స్తంభాలు ట్రాన్స్ఫార్మర్లు నేలకొరిగి విద్యుత్తుకు అంతరాయం కలగడంతో మల్లారెడ్డిపేట రైతులు పంట పొలాలు ఎండిపోతున్నాయని, పొలాలకు నీళ్లు పెట్టడానికి జనరేటర్లు పెట్టి నడిపిస్తున్నామని దాని వలన మాకు అదనపు భారం పడుతుందని, సెస్ డైరెక్టర్ గొలినేని నారాయణరావు దృష్టికి తీసుకురాగా, వెంటనే స్పందించి సోమవారం నూతన ట్రాన్స్ఫార్మర్లను విద్యుత్ స్తంభాలను పునరుద్ధరించారు. మానేరు నది పరివాహక గ్రామాలలో విద్యుత్ పునరుద్ధరణకు సిబ్బంది నిరంతరం పనిచేస్తున్నారని ముమ్మురంగా చర్యలు తీసుకుంటున్నామని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో సెస్ ఏఈ ఆనంద్ కుమార్ రైతులు తదితరులు పాల్గొన్నారు.

# ప్రజావాణి అర్జీలను సత్వరమే పరిష్కరించాలి

## - జిల్లా కలెక్టర్ బి. సత్య ప్రసాద్

**సూర్య జగిత్యాల ప్రతినిధి**

ప్రజావాణి అర్జీలను సత్వరమే పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ బి.సత్య ప్రసాద్ తెలిపారు. సోమవారం కలెక్టరెట్ ఆడిటోరియంలో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో ప్రజల నుండి 29 ఫిర్యాదులు, వినతులను స్వీకరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సమస్యల పరిష్కారం కోరుతూ జిల్లా కేంద్రంతో పాటు జిల్లాలోని



వివిధ ప్రాంతాల నుండి ప్రజలు ఎన్నో వ్యయ ప్రయాసలకు ఓర్చి వస్తారని, అధికారులు వారి శాఖల వారిగా స్వీకరించిన ఫిర్యాదులపై సానుకూలంగా వ్యవహరించడంతో పాటు సమస్యల పరిష్కారానికి ప్రాధాన్యత ఇవ్వాలని అన్నారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ బి.ఎస్.లత, జగిత్యాల, మెట్ పల్లి, కోరుట్ల ఆర్డీఓలు మధుసుధన్, శ్రీనివాస్, జీవాకర్ రెడ్డి, వివిధ జిల్లా అధికారులు, తహసీల్దార్లు, కలెక్టరేట్ పర్యవేక్షకులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# విద్యారంగాన్ని పట్టించుకోని ప్రభుత్వం

## - ఏబీవీపీ రాష్ట్ర సంయుక్త కార్యదర్శి మల్యాల రాకేష్

**సూర్య జగిత్యాల ప్రతినిధి**

రాష్ట్ర ప్రభుత్వం విద్యారంగాన్ని పట్టించుకోవడంలేదని ఏబీవీపీ రాష్ట్ర సంయుక్త కార్యదర్శి మల్యాల రాకేష్ ఆరోపించారు. పెండింగ్‌లో ఉన్న 8700 కోట్ల ఫీజు రియంబర్స్మెంట్ స్కాలర్షిప్‌లను విడుదల చేయాలని డిమాండ్ చేస్తూ అఖిల భారతీయ విద్యార్థి పరిషత్ జగిత్యాల శాఖ ఆధ్వర్యంలో సోమవారం స్థానిక కొత్త బస్టాండ్ చౌరస్తా వద్ద ధర్నా నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం విద్యా రంగాన్ని పూర్తిగా విస్మరించిందని విద్యార్థులకు రావలసిన ఫీజులను 8700 కోట్లను పెండింగ్‌లో పెట్టింది. తద్వారా విద్యార్థులు ఉన్నత చదువులకు వెళ్లాలంటే కళాశాల యాజమాన్యాలు ఫీజులు చెల్లించాలని పేద బడుగు బలహీన దళిత గిరిజన విద్యార్థుల దగ్గరి నుండి ఫీజులు వసూలు చేసుకోవాల్సిన పరిస్థితి



ఏర్పడిందని అన్నారు. పేద విద్యార్థులను ఉన్నత విద్యకు దూరం చేసే కుట్రపూరిత చర్య రేవంత్ సర్కార్ చేస్తుందని తెలియజేశారు. బడుగు బలహీన విద్యార్థులు విద్యావంతులై సమస్యల పట్ల నాణ్య మైన విద్య పట్ల అధికారులను ప్రశ్నిస్తారని ఎక్కడికక్కడ అణిచివేస్తూ విద్యారంగాన్ని అదో పాతాళానికి నెట్టివేస్తుంది. ఎన్నికల హామీలు కేవలం హామీలుగానే ఉన్నాయి తప్ప అమలు కావడం లేదని ఎద్దేవ చేశారు. అధికారులు మంత్రులు పేపర్ల ప్రకటనలకే తప్ప సమస్య పరిష్కారం జరిగిన దాఖలాలు లేవని తెలిపారు. అదేవిధంగా సకాలంలో ఫీజులు అందని కార ణంగా కొన్ని ప్రైవేటు కళాశాలల్లో డిగ్రీ కళాశాలలో మూసివేసిన వైనం చోద్యం చూస్తుంది ఈ ప్రభుత్వం. కాబట్టి రాష్ట్ర ప్రభుత్వం మొద్దు నిద్ర వీడి వెంటనే మొండి బకాయలను విడుదల చేయాలని ఏబీవీపీ డిమాండ్ చేస్తుంది అని అన్నారు. తక్షణమే విద్యా సంస్థలను విద్యారం గాన్ని అభివృద్ధి చేయాలని సూచించారు. విద్యా శాఖకు మంత్రి లేకపోవడమే రేవంత్ రెడ్డి సర్కారికి విద్యారంగంపై ఉన్న చిత్తశుద్ధి అర్థమవుతుం దని అన్నారు. ఇకనైనా రాష్ట్ర ప్రభుత్వం పెండిం గ్‌లో ఉన్న ఫీజు రీయింబర్స్మెంట్ స్కాలర్షిప్ లను విడుదల చేయకపోతే రాష్ట్ర సచివాలయం ముట్టడిస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో జోనల్ ఇంచార్జీ రాపాక నిఖిల్, మనోజ్, రాజు, అనిల్, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# ఆంజనేయ స్వామికి అభిషేకం

## - భక్తుల్లో కోలాహలం

**సూర్య ఎండపల్లి**



మండలంలో నిన్నటి రోజున చంద్రగ్రహణం సందర్భంగా మూసివేసిన దేవాలయాలు తిరిగి దేవాలయాలు సోమవారం ప్రారంభించి, ఆంజనేయ స్వామి ఆలయాన్ని సంప్రోక్షణ స్వామి వారికి అభిషేకం చేశారు. అలాగే ఉండేడ గ్రామంలో ఆంజనేయ స్వామి ఆలయంలో ప్రత్యేక పూజలు ప్రశాంత్ శాస్త్రి ఆధ్వర్యంలో నిర్వహించారు. భక్తులు కోలాహలంతో ఉత్సాహంగా పాల్గొని స్వామివారికి ప్రత్యేక పూజలు చేశారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ చైర్మన్, కమిటీ సభ్యులు, భక్తులు పాల్గొన్నారు.

# పెండింగ్ బకాయిలు విడుదల చేయండి

## - ఏఐఎస్ఎఫ్ జగిత్యాల

**సూర్య జగిత్యాల అర్బన్**

పెండింగ్లో ఉన్న స్కాలర్ షిప్స్,ఫీజు రియంబర్స్మెంట్ విడుదల చేయడంలో తెలంగాణ ప్రభుత్వం జాప్యం చేస్తుందని అఖిల భారత విద్యార్థి సమైక్య ఏఐఎస్ఎఫ్ నాయకులు అన్నారు .సుమారుగా 8500 కోట్ల రూపాయల



బకాయిలు పేద విద్యార్థులకు అందించకుండా గత మూడు సంవత్సరాల నుండి కాలయాపన చేస్తుందని మండిపడ్డారు బి.ఆర్.ఎస్ ప్రభుత్వం చేసిన తప్పులను ప్రస్తుత కాంగ్రెస్ ప్రభుత్వం కూడా చేస్తుందని బకాయిలు విడుదల చేయకపోతే కాంగ్రెస్కు కూడా అదే గతి పదుతుంది హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో నాయకులు రేవంత్, గణేష్, యశస్వి, మణిదీప్, నిఖిల్ తౌఫిక్ పాల్గొన్నారు.

# బీజేపీ మండల ప్రధాన కార్యదర్శిగా ఏనుగు రవీందర్ రెడ్డి

**సూర్య రాయికల్**


రాయికల్ మండల భారతీయ జనతా పార్టీ ప్రధాన కార్యదర్శిగా అయోధ్య గ్రామానికి చెందిన ఏనుగు రవీందర్ రెడ్డి నియామకమయ్యారు. కాగా ఇట్టి నియామక



పత్రాన్ని జగిత్యాల జిల్లా అధ్యక్షులు రాచకొండ యాదగిరి బాబు రవీందర్ రెడ్డికి అందజేశారు.ఈ నియామకం తక్షణమే అమలులోకి వస్తుందని రాయికల్ మండల బిజేపీ అధ్యక్షులు ఆకుల మహేష్ తెలిపారు.

# దిశ కమిటీ సభ్యునికి ఘన సన్మానం

**సూర్య రాయికల్**



జిల్లా దిశా కమిటీ సభ్యుడిగా ఎన్ని కైన ధావన్‌పల్లి గ్రామానికి చెందిన హపావత్ బిక్కు నాయక్‌ని బీజేపీ నాయకులు ఘనంగా సన్మానించారు.ఈ కార్యక్రమంలో భూపతి పూర్ సింగిల్ విండో చైర్మన్ ఏనుగు ముత్యం రెడ్డి, మండల ప్రధాన కార్యదర్శి ఏనుగు రవీందర్, ఎస్టీ మోర్చా అధ్యక్షులు తిరుపతి నాయక్, మండల కార్యదర్శి సబిత, దావనపెల్లి మాజీ సర్పంచ్ రెబ్బాస్ మల్లయ్య, నాయకులు బలరాం, శంకులాల్ పాల్గొన్నారు.

# రోడ్డు ప్రమాదంలో యువకుడు మృతి

**సూర్య పెగడపల్లి**

ద్విచక్ర వాహనం అదుపుతప్పి విద్యుత్ స్తంభానికి ఢీకొని యువకుడు మృతి చెందిన సంఘటన మండలంలోని లింగాపూర్ గ్రామ శివారులో చోటుచేసుకుంది. పోలీసుల కథనం ప్రకారం బుగ్గారం మండలం శెకల్ల గ్రామానికి చెందిన జక్కు ఆనంద్ (25) తన అత్తగారు ఊరు పెగడపల్లి మండలంలోని బతికపల్లి గ్రామానికి ఆనంద్ ద్విచక్ర వాహనంపై వస్తుండగా మండలంలోని లింగాపూర్ గ్రామ శివారులో ఉన్న ఎల్లమ్మ గుడి దగ్గర ఆనంద్ నడుపుతున్న ద్విచక్ర వాహనం అదుపుతప్పి రోడ్డు పక్కనే ఉన్న విద్యుత్తు స్తంభానికి ఢీకొని అక్కడికక్కడే మృతి చెందినట్లు ఎస్సై కిరణ్ కుమార్ తెలిపారు.మృతిని తండ్రి జక్కు వెంకన్న ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై కిరణ్ కుమార్ పేర్కొన్నారు.

# ఉపాధ్యాయులు విద్యా రథసారథులు

## - తహసీల్దార్ నాగార్జున

**సూర్య,రాయికల్**

జాతీయ ఉపాధ్యాయ దినోత్సవాన్ని పురస్కరించుకుని రాయికల్ జిల్లా పరిషత్ బాలుర ఉన్నత పాఠశాలలో మండల స్థాయి ఉత్తమ ఉపాధ్యాయ పురస్కార ప్రదానోత్సవ కార్యక్రమం జరిగింది.దీనిలో భాగంగా రాయికల్ మండలంలో పనిచేస్తున్న 240 మంది ప్రభుత్వ ఉపాధ్యాయులలో వివిధ కేటగిరీలకు చెందిన 22 మంది సీనియర్ ఉపాధ్యాయులను,జిల్లా ఉత్తమ ఉపాధ్యాయ అవార్డు సాధించిన రాయికల్ మండల ఉపాధ్యాయులు సురేందర్,సతీష్,నరేష్,సుజాతలను సన్మానించారు. ఈ సందర్భంగా రాయికల్ తహసీల్దార్ నాగార్జున మాట్లాడుతూ విద్యార్థుల భవిష్యత్తును తీర్చి దిద్దే గురుతర బాధ్యత ఉపాధ్యాయులపై ఉందని, ఉపాధ్యాయులు సమాజ మార్గదర్శకులు,విద్యా రథసారథులు అని అన్నారు.మండల అభివృద్ధి అధికారి చిరంజీవి మాట్లాడుతూ ఉపాధ్యాయ వృత్తి గౌరవ ప్రదమైనదని, విద్యార్థులకు ఉపాధ్యాయులు ఆదర్శంగా నిలవాలని కోరారు.విద్యార్థుల మనసులో ఉపాధ్యాయులు చెరగని ముద్ర వేసే అవకాశం ఉపాధ్యాయులకు మాత్రమే ఉందని అన్నారు.ఈ కార్యక్రమంలో ఎంపీఓ సుష్మ,పాఠశాల సముదాయ ప్రధానోపాధ్యాయులు కాపు శ్రీనివాస్,భోగ రమేష్, రమణి, ఉపాధ్యాయ సంఘ నాయకులు అంతడుపుల గంగారాజం,రజనీకాంత్,రాజ్ కిషోర్,లక్ష్మారెడ్డి,స్వామి యాదవ్,మహేశ్వర్ శర్మ,నరేందర్ ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.



# స్థానిక సంస్థల ఎన్నికల ఓటర్ ముసాయిదా బిల్లుల అభ్యంతరాలపై సమీక్ష సమావేశం

**సూర్య కోరుట్ల రూరల్**



తెలంగాణ రాష్ట్ర ఎన్నికల కమిషన్ ఆదేశముల ప్రకారం ఈ రోజు మండల పరిషత్ కోరుట్ల కార్యాలయములో వివిధ రాజకీయ పార్టీల అధ్యక్షులు ప్రధాన కార్యదర్శులతో ఎంపిటిసి, జెడ్పిటిసి ఎన్నికల పోలింగ్ స్టేషన్ వారిగా ముసాయిదా ఓటర్ లిస్ట్ మరియు ముసాయిదా పోలింగ్ స్టేషన్స్‌పై ఏమైనా అభ్యంతరములు ఉంటే తెలుపుటకు కొరకు సమావేశము నిర్వహించడ జరిగింది.ఈ కార్యక్రమంలో ఎంపిడీఓ వి.రామకృష్ణ, భూమేష్, ముక్కెర లింబాద్రి, ప్రశాంత్, సుతరి రాములు,రఫీ తదితరులు పాల్గొన్నారు.

# ఉత్తమ ఉపాధ్యాయులను సన్మానించిన కలెక్టర్

**సూర్య జూలపల్లి**

జిల్లా కలెక్టరేట్‌లో సోమవారం మధ్యాహ్నం నిర్వహించిన జాతీయ ఉపాధ్యాయ దినోత్సవ వేడుకల్లో జిల్లా ఉత్తమ ఉపాధ్యాయులుగా ఎన్నికైన మండలానికి చెందిన ముగ్గురు ఉపాధ్యాయులను జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష ఘనంగా సన్మానించారని ఎంఈఓ సరస్వతి తెలిపారు. మండలకేంద్రంలోని ప్రాథమిక పాఠశాల ఎస్సీ కాలనీ ప్రధానోపాధ్యాయురాలిగా విధులు నిర్వహిస్తున్న నీరుకుల్ల అరుణకుమారి,ఉన్నత పాఠశాల తేలుకుంటలో స్కూల్ అసిస్టెంట్ తెలుగు భోదిస్తున్న ఎం.వ్యాస కృష్ణ, బాలికల ఉన్నత పాఠశాల జూలపల్లిలో స్కూల్ అసిస్టెంట్ గణిత ఉపాధ్యాయుడు టి.శ్రీకాంత్ రెడ్డిలు విద్యార్థులకు ఉత్తమ బోధనలు అందిస్తూ విద్యారంగంలో విశేష కృషి చేస్తున్నందుకు వీరి సేవలను గుర్తించిన జిల్లా విద్యాశాఖ ఇటీవల జిల్లా ఉత్తమ ఉపాధ్యాయులుగా ఎన్నిక చేయగా సోమవారం



కలెక్టరెట్‌లో జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష ఘనంగా సన్మానించారని మండల విద్యాధికారిణి సరస్వతి తెలిపారు.ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ బుడి బడి అడుగులతో పాఠశాలలో చేరిన బాల్య దశలో అక్షర జ్ఞానం కల్పించి విద్యార్థుల్లో ఉన్న ప్రతిభను వెలికి తీసి అజ్ఞానమనే చీకటిని తరిమికొట్టి విజ్ఞానవంతులుగా తీర్చిదిద్ది ప్రపంచానికి పరిచయం చేసే వారే ఉపాధ్యాయులన్నారు. కుల మత భేదాలు,ధనిక పేద వ్యత్యాసాలు లేకుండా అందరికీ సమానమైన జ్ఞానాన్ని అందిస్తారని అటెండర్ నుంచి ఐఏఎస్, ఐపీఎస్, రాష్ట్రపతి, ప్రధానమంత్రి వరకు కూడా ప్రతి ఒక్కరు ఉపాధ్యాయుల వద్ద విద్యను అభ్యసించడం వల్లనే ఆ స్థాయికి చేరుకోగలుగుతారని అలాంటి ఉపాధ్యాయులు సమాజానికి ఆదర్శవంతులు అన్నారు. అనంతరం ఉత్తమ ఉపాధ్యాయులుగా ఎంపికైన ఉపాధ్యాయులు మాట్లాడుతూ జిల్లా స్థాయిలో ఉత్తమ ఉపాధ్యాయులుగా ఎంపిక కావడం మాకు ఎంతో గర్వకారణమని మా ఎంపికకు కృషిచేసిన ప్రతి ఒక్కరికి, అలాగే మమ్మల్ని సత్కరించిన జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష, జాయింట్ కలెక్టర్ వేణు,జిల్లా విద్యాధికారిణి మాధవి,మండల విద్యాధికారిణి సరస్వతి, జిల్లా అధికారులకు పేరు పేరున ధన్యవాదాలు తెలిపారు. ఉత్తమ ఉపాధ్యాయ అవార్డు మాకు మరింత బాధ్యత పెంచిందని ఇంకా ఎంతో ఉత్సాహంగా పని చేస్తామ న్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా స్థాయి అధికారులు, వివిధ సంఘాల ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

# చీకట్లో మగ్గుతున్న గ్రామాలు...

**- పట్టించుకోని అధికారులు, ప్రజాప్రతినిధులు - సీఐటీయూ జిల్లా సహాయ కార్యదర్శి చిప్పకుర్తి అరవింద్**


**సూర్య, సెంటినరీ కాలనీ**


కమాన్ పూర్ మండల కేంద్రంలో వీధి ధీపాలు కరువై గ్రామాలు చీకట్లో మగ్గుతున్నాయని, అధికారులు, ప్రజాప్రతినిధులు పట్టించుకోవడం లేదని సీఐటీయూ జిల్లా సహాయ కార్యదర్శి చిప్పకుర్తి అరవింద్ ఆవేదన వ్యక్తం చేశారు. ప్రతి ఒక్క వీధిలో 4 నుంచి 5 స్థంబాలకు దీపాలు వెలిగే పరిస్థితి లేదని, 85 వీధి దీపాలు వెలగడం లేదని తెలిపారు. కమాన్ పూర్ మండల కేంద్రంలో ఏ గల్లికి వెళ్లి చూసిన వీధి దీపాలు రాక గల్లీలు అన్ని చీకటి మయంగా మారాయని, గ్రామ పంచాయతీ సిబ్బందికి ఎన్ని సార్లు చెప్పిన పట్టించుకోవడం లేదని అన్నారు. నాణ్యత లేని వీధి దీపాలు పెడుతున్నారని, కాబట్టి నాణ్యమైన వీధి దీపాలు పెట్టాలని కోరారు. అదేవిధంగా సీజనల్ వ్యాధులు పెరుగుతున్న సందర్భంలో










విష జ్వరాలతో ప్రజలు రోగాల భారిన పడుతున్నారని, కాబట్టి విష జ్వరాల భారీ నుంచి ప్రజలను కాపాడాలని, దోమల నివారణకు చర్యలు తీసుకోవడం లేదని, దోమల మందు కొట్టడం లేదని, బ్లీచింగ్ పౌడర్ చల్లడం లేదని ఆరోపించారు. ప్రజల ఆరోగ్యం దృష్టిలో ఉంచుకొని తక్షణమే దోమల నివారణకు చర్యలు తీసుకోవాలని మండల స్పెషల్ ఆఫీసర్ ని కోరారు.



## మహిళా చట్టాలపై అవగాహన సదస్సు

**సూర్య మంథని**

మంథని మండలంలోని సిడిపిఓ ఆఫీస్‌లో అవగాహన కార్యక్రమం చేపట్టడం జరిగింది. ఈ కార్యక్రమంలో జిల్లా బాలల సంరక్షణ విభాగం, నష ముక్త్ భారత్ బృందం పాల్గొని మహిళ హక్కులు, చట్టాలుపై అవగాహన కల్పించారు. మహిళలు లింగ వివక్షత లేకుండా, మహిళా సాధికారత దిశగా ముందుకు సాగాలని, బేటి బచావో బేటి పడావో ముఖ్య ఉద్దేశమని, పరిసరాల పరిశుభ్రత, బాల్య వివాహాలను అరికట్టాలని, పోక్సో చట్టం, మెన్స్ట్రువల్ హైజీన్, సైబర్ నేరాల గురుంచి, గృహ హింస చట్టం, పనిచేసే చోట వేధింపుల చట్టం, అంగన్వాడీ సేవలు, హెల్ప్ లైన్ నంబర్లు, 181, 1098 సేవలు, షి టీం సేవలు, మహిళలకు లబ్ధి చేకూర్చే కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వం ఏర్పాటు చేసిన సంక్షేమ పథకాల గురించి అవగాహన కల్పించారు.ఈ కార్యక్రమంలో సిడిపిఓ పుష్పలత, నషముక్త్ భారత్ సోషల్ వర్కర్ శ్యామల, చైల్డ్ హెల్ప్ లైన్ కౌన్సిలర్ శ్రావణ్, ఔట్రీచ్ వర్కర్ హరీష్, చైల్డ్ హెల్ప్ లైన్ సూపర్వైజర్లు, అంగన్వాడీ సూపర్వైజర్లు స్వప్న, రజిత అంగన్వాడీ టీచర్లు పాల్గొన్నారు.




## బి.ఆర్.ఎస్ & బి.జే.పీ పార్టీ నేతల వ్యాఖ్యలను ఖండించిన యువజన కాంగ్రెస్

**- పెద్దపల్లి జిల్లా యువజన కాంగ్రెస్ ఉపాధ్యక్షుడు ఇరికి మహేష్**

**సూర్య యైటింక్లయిన్ కాలనీ**



రామగుండం ఎమ్మెల్యే రాజ్ ఠాగూర్‌పై బి.ఆర్.ఎస్, బిజెపి పార్టీ నేతలు చేసిన విమర్శలను యువజన కాంగ్రెస్ తీవ్రంగా ఖండిస్తూ ఈ సందర్భంగా ఇరికి మహేష్ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం 2025 ఖరీఫ్ సీజన్ కోసం 10.40 లక్షల టన్నుల యూరియా కేటాయించాలని కేంద్రానికి ప్రతిపాదించగా, కేంద్రం కేవలం 8.30 లక్షల టన్నులు మాత్రమే ఆమోదించింది.ఆమోదించిన యూరియా సరఫరా కూడా పూర్తి చేయక, ఏప్రిల్–సెప్టెంబర్ కాలంలో కేవలం 5.60 లక్షల టన్నుల యూరియా మాత్రమే ఇచ్చింది.దీంతో తెలంగాణ రైతులకు యూరియా కొరత ఏర్పడింది. ముఖ్యంగా 2024 ఖరీఫ్ సీజన్‌లో 32 లక్షల ఎకరాలు సాగు చేయగా, 2025లో అది 55 లక్షల ఎకరాలకు పెరగడం వల్ల యూరియా డిమాండ్ మరింత పెరిగిందని తెలిపారు.అలాగే, బిజెపి నేత కందుల సంధ్యా రాణి కాంగ్రెస్‌పై సత్యదూరమైన ఆరోపణలు చేస్తున్నారని మహేష్ విమర్శించారు.కేంద్ర ప్రభుత్వం గత 20 నెలల్లో పంచాయతీ రాజ్ శాఖకు 2,300 కోట్ల నిధులు విడుదల చేయకపోవడం పెద్ద అన్యాయం అని, ఇంతకీ నిధులు ఇవ్వకుండా బిజెపి నేతలు రాష్ట్రంపై విమర్శలు చేయడం సిగ్గుచేటు అని అన్నారు.ఈ కార్యక్రమంలో మాడిపల్లి సాగర్, బాదె రాజలింగం, కంక సిద్ధు, కిశోర్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## నిల్వ చేసిన ఇసుక ఖాళీ చేయించాలని వినతి

**సూర్య పెద్దపల్లి ప్రతినిధి**



తన భూమిలో నిల్వ ఉంచిన ఇసుకను తీసివేయించాలని ముత్తారం మండలం అడవి శ్రీరాంపూర్ గ్రామానికి చెందిన గట్టు భూమయ్య సోమవారం ప్రజావాణిలో అదనపు కలెక్టర్ డి.వేణుకు వినతిపత్రం అందజేశారు. ఇసుక రీచ్ కోసం తన భూమిని రెండేళ్ల కాలం కోసం కౌలుకు తీసుకున్న వ్యక్తి గడువు పూర్తయినప్పటికీ తన భూమిని తనకు అప్పగించకుండా అందులో సుమారుగా 200 లారీల ఇసుకను నిల్వ ఉంచాడని,తన భూమిలో ఉన్న ఇసుకను ఖాళీ చేయించాలని పలుమార్లు అడిగిన దాటవేస్తున్నడంతో ముత్తారం పోలీస్ స్టేషన్ లో ఫిర్యాదు చేసినట్లు భూమయ్య తెలిపారు. అయినప్పటికీ వాయిదాలు వేస్తూ వస్తున్నాడని తన సమస్యను పరిష్కరించాలని అదనపు కలెక్టర్‌కు అందజేసిన వినతిపత్రంలో కోరారు.

## రాష్ట్ర స్థాయి క్రీడా పోటీలకు తారుపల్లి పంచాయతీ కార్యదర్శి

**సూర్య కాల్వ శ్రీరాంపూర్**



హైదరాబాద్ లోని ఎల్బీస్టేడియంలో ఈనెల 9,10న జరిగే రాష్ట్రస్థాయి ఉద్యోగుల క్రీడా పోటీలలో తారుపల్లి గ్రామ పంచాయతీ కార్యదర్శి ముత్యాల సందీప్ పాల్గొననున్నారు. గతంలో జరిగిన జిల్లా స్థాయి పోటీలలో హాకీ, ఫుట్ బాల్, స్విమ్మింగ్ పోటీలలో ముత్యాల సందీప్ ప్రతిభ కనబరిచి రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపికయ్యారు.ఈ మేరకు పెద్ద పెల్లి డిస్టిక్ యూత్ అండ్ స్పోర్ట్స్ ఆఫీసర్ ఆన్ డ్యూటీ కోసం సౌకర్యం కల్పించినట్లు తెలిపారు.ఈ సందర్భంగా శ్రీరాంపూర్ మండల ఎంపీడీవో అల్లం పూర్ణచందర్ రావు, ఎంపీఓ మహమ్మద్ ఆరిఫ్ హుస్సేన్, సూపరిండెంట్ శ్రీధర్, తోటి పంచాయతీ కార్యదర్శులు, కార్యాలయ సిబ్బంది అభినందించారు.

## అదరగొట్టిన బ్రూస్ మార్షల్ ఆర్ట్స్ అకాడమీ విద్యార్థులు

**సూర్య పెద్దపల్లి ప్రతినిధి**



కరీంనగర్ జిల్లాలో జరిగిన రాష్ట్రీయ ఆల్ స్టైల్ కుంగ్‌ఫూ, కరాటే ఛాంపియన్షిప్ టోర్నమెంట్లో పెద్దపల్లి జిల్లా కేంద్రానికి చెందిన బ్రూస్ మార్షల్ ఆర్ట్స్ అకాడమీ విద్యార్థులు అదరగొట్టారు.కుంగ్‌ఫూ, కరాటే కటాస్ విభాగంలో మంతెన సహాస్రన్ గోల్డ్ మెడల్ సాధించాడు. ప్రతిభ కనబర్చిన విద్యార్థిని ట్రినిటీ విద్యాసంస్థల కరస్పాండెంట్ మాజీ ఎమ్మెల్యే దాసరి మనోహర్ రెడ్డి అభినందించారు. సిహెచ్ శివపూర్ణేశ్వరీ సిల్వర్ మెడల్, సిహెచ్ అనన్య బ్రౌన్ మెడల్ సాధించారు. మెడల్స్ సాధించిన విద్యార్థులను గర్ల్స్ హైస్కూల్ ప్రధానోపాధ్యాయులు అభినందించారు. గంధం దీక్షిత్ సిల్వర్ మెడల్, గంధం వర్షిని గోల్డ్ మెడల్, మంతెన సాకేత్‌లను పెద్దపల్లి జిల్లా ఆల్ స్టైల్ కుంగ్ ఫూ గ్రాండ్ మాస్టర్ ఊదరి యాదగిరి అభినందించారు.

## వంద శాతం అక్షరాస్యత సాధనే లక్ష్యం

**- వయోజన విద్యా అసిస్టెంట్ ప్రాజెక్టు అధికారి శ్రీనివాస్**

**సూర్య - పెద్దపల్లి రూరల్**

పెద్దపల్లి జిల్లాలో అమలవుతున్న ఉల్లాస్ కార్యక్రమం ద్వారా వందశాతం అక్షరాస్యత సాధించి తీరుతామని వయోజన విద్యా అసిస్టెంట్ ప్రాజెక్టు అధికారి శ్రీనివాస్ తెలిపారు. అంతర్జాతీయ అక్షరాస్యత దినోత్సవంను పురస్కరించుకొని విద్యార్థుల ర్యాలీలో పాల్గొని ఉల్లాస్ ప్రాముఖ్యతను వివరించారు. ఈ కార్యక్రమంలో పెద్దపల్లి మండల విద్యాధికారి టి. సురేందర్ కుమార్, అమర్ నగర్ ఉన్నత ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయులు నర్సింగరావు,పెద్దపల్లి క్లస్టర్ సిఆర్‌పి బాలసాని వెంకటేశంతో పాటు పలువురు ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.



# ఉపాధ్యాయులే బావి భారత నిర్దేశకులు

## - కాల్వ శ్రీరాంపూర్ మండల విద్యాధికారి సిరిమల్లె మహేష్

**సూర్య, కాల్వ శ్రీరాంపూర్**

ఉపాధ్యాయులే భావిభారత పౌరులను తీర్చిదిద్దే నిర్దేశకులని కాల్వ శ్రీరాంపూర్ మండల విద్యాధికారి సిరిమల్లె మహేష్ అన్నారు. సోమవారం కాల్వ శ్రీరాంపూర్ మండల కేంద్రంలోని మండల పరిషత్ ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయులు అత్తె రాజారాం ఆధ్వర్యంలో డాక్టర్ సర్వేపల్లి రాధాకృష్ణన్ జయంతి, జాతీయ ఉపాధ్యాయ దినోత్సవం, అలాగే అంతర్జాతీయ అక్షరాస్యత దినోత్సవం వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా డాక్టర్ సర్వేపల్లి రాధాకృష్ణన్ చిత్రపటానికి మండల విద్యాధికారి సిరిమల్లె మహేష్, ఉపాధ్యాయులు పూలమాల లంకరణ చేశారు.ఈ సందర్భంగా పాఠశాల ఏ ఏ పి సి సభ్యులు ,తల్లిదండ్రులు పాఠశాలలో చక్కటి విద్యా బోధన అందిస్తున్న ప్రధానోపాధ్యాయులు అత్తె రాజారాం, ఉపాధ్యాయులు విజయ్ కుమార్, శ్రీనివాస్ లను ముఖ్య అతిథులు



మండల విద్యాధికారి సిరిమల్ల మహేష్ జ్ఞాపిక అందించి ,శాలువా, పుష్ప గుచ్చాలతో సన్మానించి అభినందించారు.ఈ కార్యక్రమ ముఖ్య అతిథులు మండల విద్యాధికారి మహేష్ మాట్లాడుతూ పాఠశాలల్లో చక్కగా బోధించే మంచి ఉపాధ్యాయులు ఉన్నారని, మన గ్రామంలోని తల్లిదండ్రులు తమ పిల్లలందరినీ ప్రభుత్వ పాఠశాలలలో చెప్పించాలన్నారు. మంచి అనుభవం, నైపుణ్యం, అంకితభావం గల ఉపాధ్యాయులను నా చేతులమీదుగా సన్మానించడం ఆనందంగా ఉన్నదన్నారు.అలాగే పిల్లలు మంచి క్రమశిక్షణతో ఉపాధ్యాయులు బోధించే అంశాలు విని మంచి పౌరులుగా ఎదగాలని సూచించారు. పాఠశాల ప్రధానోపాధ్యాయులు మాట్లాడుతూ నవ సమాజ నిర్మాణంలో ఉపాధ్యాయుల పాత్ర ఎంతో ఉంటుందని, గురువు లందరిని మనం గౌరవించాలని కోరారు. ఈ సందర్భంగా అతిథులుగా విచ్చేసిన రాష్ట్ర ఉత్తమ ఉపాధ్యాయులు ఈర్ల సమ్మయ్య , ముఖ్య అతిథులు మండల విద్యాధికారి సిరిమల్లె మహేష్ లను పాఠశాల ప్రధానోపాధ్యాయులు శాలువా పుష్ప గుచ్చాలతో సన్మానించారు.అనంతరం విద్యార్థినీ విద్యార్థులకు ,తల్లిదండ్రులకు స్వీట్లు పంపిణీ చేశారు.ఈ కార్యక్రమంలో ఏ ఏ బి సి చైర్ పర్సన్, సభ్యులు, తల్లిదండ్రులు , విద్యార్థినీ విద్యార్థులు, మధ్యాహ్న భోజన నిర్వాహకులు, పాఠశాల పారిశుద్ధ్య కార్మికురాలు ,తదితరులు పాల్గొన్నారు.

## రోస్టర్ విధానం వెంటనే రద్దు చేయాలి

**సూర్య, పెద్దపల్లి ప్రతినిధి**



మాల సామాజిక వర్గానికి జరిగిన రోస్టర్ విధానాన్ని వెంటనే రద్దు చేయాలని జై భీమ్ సేవదల్ జిల్లా అధ్యక్షులు కట్టేకోలా మధు అన్నారు. సోమవారం పెద్దపల్లి ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయం ముందు మాల మహానాడు నాయకులు ధర్నా కార్యక్రమం నిర్వహించారు. అనంతరం క్యాంపు కార్యాలయం లో వినతిపత్రం అందించారు. ఈ సందర్భంగా కట్టేకోల మధు మాట్లాడుతూ రోస్టర్ విధానాన్ని 16 కు తగ్గించాలని, జీవో 99ని వెంటనే సవరణ చేయాలని డిమాండ్ చేసారు. ఈ కార్యక్రమంలో మాల మహానాడు నాయకులు మాదాసు చందు, కాసర్ల సాంబ శివరావు, చెవుల రాజయ్య, దాసరి రాజయ్య, గిసారాజు, బి.రమేష్, బందేల శ్రీని వాస్, బి.కుమార్ పాల్గొన్నారు.

## ఘనంగా ప్రపంచ ఫిజియోథెరపీ దినోత్సవం

**సూర్య, పెద్దపల్లి ప్రతినిధి**



ప్రపంచ ఫిజియోథెరపీ దినోత్సవాన్ని పెద్దపెల్లి జిల్లా హాస్పిటల్ లో డిసిహెచ్ఎస్, డీఎంహెచ్చో ఆధ్వర్యంలో సోమవారం ఘనంగా నిర్వహించారు. ఫిజియోథెరపీ ఉపయోగాలు దాని ప్రాముఖ్యతను గురించి వివరించారు. జిల్లా ఆసుపత్రిలో ఆధునిక పరికరాలు అందుబాటులోకి రావడంతో ఫిజియోథెరపీ సేవలు గణనీయంగా పెరిగినట్లు వివరించారు. గతంలో నెలకి 200 మంది పేషెంట్స్ కి సేవలు అందిస్తుండగా ఇప్పుడు నెలకు దాదాపుగా 600 మందికి ఫిజియోథెరపీ సేవలు అందిస్తున్నట్లు వివరించారు. జిల్లా ఆసుపత్రిలో అందుబాటులో ఉన్న ఫిజియోథెరపీ సేవలను సద్వినియోగం చేసుకోవాలని సూపరిండెంట్ శ్రీధర్ కోరారు.

## బెదిరింపులకు పాల్పడుతున్న వ్యక్తి పై చర్యలు తీసుకోవాలి

**సూర్య, పెద్దపల్లి ప్రతినిధి**



తమ పంటను ధ్వంసం చేయడమే కాకుండా బెదిరింపులకు పాల్పడిన వ్యక్తి పై చర్యలు తీసుకోవాలని కమాన్పూర్ మండలం పెంచికల్ పేట్ గ్రామానికి చెందిన కోలిపాక లీల, పర్వతాలు దంపతులు సోమవారం ప్రజావాణి లో పిర్యాదు చేశారు.అనంతరం పెద్దపల్లి ప్రెస్ క్లబ్ లో విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ తమకు చెందిన 2 ఎకరాల పంటను ఇరుగురాల శేఖర్ అనే వ్యక్తి గడ్డి మందు స్ప్రే చేసి ధ్వంసం చేసినట్లు ఆవేదన వ్యక్తం చేశారు.ఈ విషయం పై సంబంధిత పోలీస్ స్టేషన్ లో పిర్యాదు చేస్తే తమ పైనే అక్రమ కేసు పెట్టారని వాపోయారు. పంటను నాశనం చేయడమే కాకుండా తమను బెదిరుస్తున్న వ్యక్తి పై చట్టపరమైన చర్యలు తీసుకోని తమకు న్యాయం చేయాలని అధికారులను కోరుతున్నట్లు తెలిపారు.

## సింగరేణి సేవా సమితి కార్యక్రమాలను విజయవంతం చేయాలి

**-ఆర్జీ-3 సేవా అధ్యక్షురాలు నరేంద్ర అలివేణి**

**సూర్య, సెంటినరీ కాలనీ**



రామగుండం-3 & అడ్రియాల ప్రాజెక్ట్ ఏరియాలో సింగరేణి సేవా సమితి ద్వారా 2025-26 ఆర్థిక సంవత్సరానికి గాను నిర్వహించే వివిధ రకాల కార్యక్రమాలను విజయవంతం చేయాలని రామగుండం-3 ఏరియా సేవా అధ్యక్షురాలు నరేంద్ర అలివేణి- సుధాకరరావు అన్నారు.సోమవారం సెంటినరీ కాలనీలోని సేవా భవనం నందు సేవా సభ్యులతో జరిగిన సమీక్ష సమావేశానికి రామగుండం-3 ఏరియా సేవా అధ్యక్షురాలు నరేంద్ర అలివేణి-సుధాకరరావు ముఖ్య అతిథిగా హాజరైనారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ గత సంవత్సరం సెంటినరీ కాలనీ, పరిసర ప్రాంతాల నిరుద్యోగ యువతకు వివిధ వృత్తి శిక్షణ కోర్సులలో శిక్షణ ఇప్పించడం జరిగిందని, వారికి ఈ నెల 12వ తేదీన సెంటినరీ కాలనీ లోని కమ్యూనిటీ హాల్ నందు తెలంగాణ ఖాదీ గ్రామోద్యోగ్ మహా విద్యాలయ హైదరాబాద్ వారు పరీక్షలు నిర్వహించడం జరుగుతుందని, గత సంవత్సరం వివిధ కోర్సుల్లో శిక్షణ పొందిన అభ్యర్థులు అందరూ హాజరు కావాలని, అలాగే ఈ సంవత్సరం కూడా సింగరేణి సేవా సమితి ద్వారా ఉద్యోగుల కుటుంబ సభ్యులకు, పరిసర ప్రాంతాల నిరుద్యోగ మహిళలకు వివిధ రకాల ఉచిత ఉపాధి శిక్షణ కార్యక్రమాలు నిర్వహించడం జరుగుతుందని, ఇట్టి కార్యక్రమాలను అర్హులైన వారు సద్వినియోగం చేసుకోవాలని కోరారు.ఈ కార్యక్రమంలో హాజరైన సేవా సభ్యులు సేవా కార్యదర్శిగా ఆర్.ఉమాదేవి, సంయుక్త కార్యదర్శి గా బి.అరుణ లను ఎన్నుకోవడం జరిగింది. ఈ కార్యక్రమంలో పర్సనల్ విభాగాధిపతి బి.సుదర్శనం, డివైపిఎం వి.సునీల్ ప్రసాద్, కోఆర్డినేటింగ్ ఆఫీసర్ పి.రాజేశం, మాజీ సేవా కార్యదర్శి కె.మల్లేశ్వరి లతో పాటు ఇతర సేవా సభ్యులు, మహిళలు పాల్గొన్నారు.

## తంగళ్లపల్లి కేజీబీవీలో ఆకస్మిక తనిఖీ చేసిన కలెక్టర్ సందీప్ కుమార్ ఝా

**సూర్య, తంగళ్లపల్లి**



తంగళ్లపల్లి మండలకేంద్రంలోని కస్తూర్బాగాంధీ బాలికల విద్యాలయ ం(కేజీబీవీ)లో కలెక్టర్ సందీప్ కుమార్ ఝా ఆకస్మిక తనిఖీ చేశారు.ఈ సందర్భంగా కిచెన్, వంట గది,స్టోర్ రూమ్,భోజనానికి వినియోగించే ఆహార పదార్థాల నాణ్యతను పరిశీలించారు.ఆర్ఓ ప్లాంట్ వినియోగంలో ఉందా? లేదా అని ఆరా తీశారు.అన్ని తరగతి గదుల్లో బోధన కొనసాగుతుండగా, పరిశీలించారు.విద్యార్థులు, ఉపాధ్యాయులు, సిబ్బంది హాజరుపై ఆరా తీశారు.సీఈసీ విద్యార్థులకు ఎకనామిక్స్ పాఠాలు బోధించి,పలు ప్రశ్నలు వేసి సమాధానాలు రాబట్టారు.విద్యాలయం ఆవరణలో గడ్డి, ఇతర వ్యర్థాలు వెంటనే తొలగించాలని పంచాయతీ కార్యదర్శిని కలెక్టర్ ఆదేశించారు.

## రోగులకు తక్షణ స్పందనతో సేవలు అందించాలి

**-ఈడి బి.వెంకన్న జాదవ్**

**సూర్య, సెంటినరీ కాలనీ**



రోగులకు తక్షణ స్పందనతో సేవ లు అందించాల ని సింగరేణి సంస్థ చీఫ్ విజిలెన్స్ అధికారి & ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ (కోల్ మూవ్ మెంట్) బి. వెంకన్న జాదవ్(ఐఆర్ టిఎస్) అన్నారు. ఈ సందర్భంగా ఆయన సింగరేణి ప్రధాన ఆసుపత్రిని ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఆసు పత్రిలో కార్మికులకు, ఉద్యోగులకు అందిస్తున్న వైద్య సదుపాయాలను సమీక్షించి, ఆపరేషన్ థియేటర్, ఓపీ విభాగం, సిటీ స్కాన్ యూనిట్తో పాటు ఇతర విభాగాల పనితీరును ఆయన సందర్శించి, పరిశీలించారు. వైద్యసేవల్లో పారదర్శకత, క్రమశిక్షణ, రోగులకు తక్షణ స్పందనతో సేవలు అందించాల్సిన అవసరాన్ని ఆయన సూచించారు. అనంతరం ఈడి బి.వెంకన్న జాదవ్ ని హాస్పిటల్ సిబ్బంది శాలువాతో సన్మానించారు. ఈ కార్యక్రమంలో సింగరేణి సంస్థ చీఫ్ మెడికల్ ఆఫీసర్ కిరణ్ రాజ్ కుమార్, ఏసిఎంఓ ఉష, ఏసిఎంఓ (కార్పొరేట్) సునీల, హెచ్ఆర్ అవినాష్ తో పాటు వైద్యాధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

## ప్రైవేటు ఆసుపత్రి లో వ్యక్తి వీరంగం

**- కేసు నమోదు**

**సూర్య, జమ్మికుంట**

జమ్మికుంట పట్టణంలోని ఆదిత్య ఆసుపత్రిలో సామాను ధ్వంసం చేసిన వ్యక్తిపై కేసు నమోదు చేసినట్లు పోలీసులు తెలిపారు ఆసుపత్రి భాగస్వామి ఎలుక దేవేందర్ రెడ్డి ఇచ్చిన ఫిర్యాదు మేరకు 7 9 2025 రోజు 9 గంటలకు జగ్గయ్యపల్లి గ్రామానికి చెందిన బొమ్మిదేని సాయి చేతికి దెబ్బ తగిలి తన హాస్పటల్ కి రాగా అతని చేయి కి చికిత్స చేస్తూ ఉండగా బొమ్మిదేని సాయి అన్న అయినా బొమ్మిదేని అజయ్ అను అతడు కోపంగా హాస్పిటల్ లోపలికి వచ్చాడు ఎవడ్రా నా తమ్ముని కొట్టింది అంటూ తమ హాస్పిటల్ లోని ECG మిషన్ ను హాస్పిటల్ లోని ఫర్నిచర్ ను హాస్పిటల్ ముందు గల ఫ్లెక్సీని ధ్వంసం చేశాడని తెలిపారు హాస్పిటల్ లో డ్యూటీ డాక్టర్ ను సిబ్బందిని నానా బూతులు తిట్టి బెదిరించినాడని తమకి దాదాపుగా 2 లక్షల రూపాయల వరకు నష్టం కలిగిందని ఫిర్యాదు చేయగా కేసు రామకృష్ణ తెలిపారు

## రాజన్న ఆలయ అభివృద్ధి పనులను పరిశీలించిన ఈవో ఎల్ రమాదేవి


**సూర్య, వేములవాడ**



శ్రీ రాజరాజేశ్వర స్వామి దేవస్థానంలో జరుగుతున్న అభివృద్ధి పనులలో భాగంగా భీమేశ్వర ఆలయంలో జరుగుచున్న అభివృద్ధి పనులు, భీమేశ్వర సదన్కు సంబంధించిన ఏర్పాట్లను ఆలయ ఈవో ఎల్ రమాదేవి పరిశీలించారు. ఈ సందర్భంగా, ఆలయ అభివృద్ధి పనులను త్వరితగతిన పూర్తి చేయడానికి ఉద్యోగులు అందరూ సహకరి ంచాలని ఆమె సూచించారు. ఈ తనిఖీలో వారి వెంట ఆలయ ఈఈ రాజేష్, డీఈ రఘునందన్, పర్యవేక్షకులు శ్రీకాంత్ చార్యులు మరియు ఇతర ఆలయ సిబ్బంది ఉన్నారు.

## పురుగుల మందు సేవించి వ్యక్తి ఆత్మహత్య

**సూర్య, బీర్పూర్**



బీర్పూర్ మండలం మంగేళ కు చెందిన కందుకూరి రాజేశం (45) సోమవారం గ్రామ శివారులోని అటవీ ప్రాంతంలో పురుగుల మందు సేవించి ఆత్మహత్యకు పాల్పడ్డాడు. మృతుడు 2023 సంవత్సరంలో ఉపాధి నిమిత్తం కత్తర్ దేశం వెళ్లి గత 20 రోజుల క్రితం ఇంటికి తిరిగి వచ్చినప్పటి నుండి విపరీతమైన తలనొప్పితో బాధపడుతూ మానసిక ఒత్తిడికి గురై మందులు వాడిన తగ్గకపోవడంతో జీవితం పై విరక్తి చెంది ఆత్మహత్య చేసుకున్నాడని మృతుడి కొడుకు కందుకూరి చంద్రశేఖర్ ఇచ్చిన ఫిర్యాదు మేరకు ఎస్ ఐ రాజు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేపట్టారు.

# రాష్ట్రంలో విద్యాభివృద్ధికి ప్రభుత్వం కృషి

## - విద్యార్థులను ఉత్తమ పౌరులుగా తీర్చిదిద్దడంలో ఉపాధ్యాయులది కీలకపాత్ర

## - చొప్పదండి ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం

**సూర్య గంగాధర**

విద్యార్థులను ఉత్తమ పౌరులుగా తీర్చిదిద్ది, వారి బంగారు భవిష్యత్తుకు బాటలు వేయడంలో ఉపాధ్యాయులది కీలక పాత్ర అని ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం అన్నారు. ఉపాధ్యాయ దినోత్సవం సందర్భంగా గంగాధర మైనార్టీ బాలికల గురుకుల పాఠశాలలో సోమవారం మండల స్థాయి ఉత్తమ ఉపాధ్యాయులకు పురస్కార ప్రధానోత్సవ కార్యక్రమాన్ని నిర్వహించారు. కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన మండల స్థాయిలో ఎంపికైన 22 మంది ఉత్తమ ఉపాధ్యాయులకు పురస్కారం అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ రాష్ట్రంలోని ప్రభుత్వ పాఠశాలల్లో అన్ని సౌకర్యాలు కల్పిస్తూ విద్యార్థులకు నాణ్యమైన విద్యను అందజేయడానికి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆధ్వర్యంలో కృషి చేస్తుందన్నారు. నియోజకవర్గంలోని అన్ని ప్రభుత్వ పాఠశాలల్లో సౌకర్యాల కల్పనకు కృషి చేస్తామన్నారు. ఉపాధ్యాయులు చిత్తశుద్ధితో పనిచేసే విద్యార్థుల భవిష్యత్తుకు పునాదులు వేయాలని సూచించారు. కార్యక్రమంలో మండల విద్యాధికారి ఏనుగు ప్రభాకర్ రావు, ఉత్తమ ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.



# మిలాద్ ఉన్ నబీ వేడుకల్లో పాల్గొన్న జిల్లా కలెక్టర్

**సూర్య కరీంనగర్**

నగరంలో మిలాద్ ఉన్ నబీ వేడుకలను మర్కజి మిలాద్ కమిటీ ఆధ్వర్యంలో సోమవారం ముస్లింలు ఘనంగా నిర్వహించారు. హుస్సేనీ పుర బొంబాయి స్కూల్ నుంచి నాకా చౌరస్తా, మంచిర్యాల చౌరస్తా, డిఫ్ఎ చౌరస్తా, గీతా భవన్ చౌరస్తా బస్టాండ్, వన్ టౌన్ పోలీస్ స్టేషన్, తెలంగాణ అమర వీరుల స్థూపం మీదుగా రాజీవ్ చౌక్ కరీ ముల్లాషా దర్గా వరకు ర్యాలీ నిర్వహించారు. తెలంగాణ చౌక్ వద్ద ఏర్పాటు చేసిన వేదిక వద్దకు జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి, సిపి గౌస్ ఆలం హాజరై వేడుకల్లో పాల్గొన్నారు. ఈ సందర్భంగా పలువురు వక్తలు ప్రసంగిస్తూ మహమ్మద్ ప్రవక్త జీవితం యావత్తు మానవాళికి ఆదర్శమని అన్నారు. హిందూ ముస్లింల ఐక్యతను చాటుతూ గంగా జమున తెహజీబ్‌లను కాపాడటంలో ఎప్పుడూ తెలంగాణ ముందుంటుం దన్నారు. మర్కజి మిలాద్ కమిటీ అధ్యక్షుడు ఫరీదా బాబా, పలువురు ముస్లిం నాయకులు పాల్గొన్నారు.




# నారాయణపూర్ రిజర్వాయర్‌కు ఎల్లంపల్లి నీటిని విడుదల చేస్తాం

## - రైతులు అధైర్య పడద్దు - ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం



**సూర్య గంగాధర**

చొప్పదండి నియోజకవర్గంలోని చివరి మడి వరకు సాగునీరు అందజేస్తామని ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం సోమవారం ప్రకటనలో తెలిపారు. ఈ ఏడాది సరైన వర్షాలు కురవకపోవడంతో పంటలకు సాగునీరు అందుతుందో, లేదో అని రైతులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారని, రైతులెవ్వరు ఆందోళనకు గురి కావద్దన్నారు. ఎల్లంపల్లి ప్రాజెక్టు నుండి నారాయణపూర్ రిజర్వాయర్‌కు గోదావరి జలాలను విడుదల చేసి, అక్కడి నుండి చొప్పదండి నియోజకవర్గంలోని అన్ని చెరువులను నింపి సాగు సాగునీరు అందజేయాలని సంబంధిత శాఖ సిఈని కోరినట్లు తెలిపారు. సాగునీటి విడుదలకు సీఈ సానుకూలంగా స్పందించినట్లు ఎమ్మెల్యే తెలిపారు. రైతు సంక్షేమమే లక్ష్యంగా పనిచేస్తున్నట్లు, రైతులు ఇబ్బంది పడకుండా నిరంతరం కృషి చేస్తున్నట్లు ఆయన తెలిపారు.

# స్మశాన వాటిక నిర్మాణంలో అవినీతి

**సూర్య జమ్మికుంట**



జమ్మికుంట మున్సిపాలిటీ పరిధిలోని ఆబాది జమ్మికుంట 13వ వార్డు హిందూ స్మశాన వాటిక నిర్మాణంలో నిధుల దుర్వినియోగంపై స్మశాన వాటిక ఆవరణంలో ప్రజా శివసేన సేవా సమితి ఆధ్వర్యంలో నిరసన తెలిపారు. ఈ స్మశాన వాటికకు మున్సిపాలిటీ తరఫున వివిధ పద్దుల ద్వారా 80 లక్షల నిధులు కేటాయించి పనులు చేయగా అవినీతి కారణంగా పనులు పూర్తి కాలేదని ఆరోపించారు. 80 లక్షల్లో 35 లక్షల పని కూడా జరగలేదని ఇప్పటికీ చుట్టూ కాంపౌండ్ వాల్ మెట్లు సిసి రోడ్డు శివుని విగ్రహం పనులు మిగిలే ఉన్నాయని ఆరోపించారు. స్మశాన వాటిక నిర్మాణంలో జరిగిన అవినీతిపైన 5-5-2025 రోజున ప్రజావాణిలో దరఖాస్తు ఇచ్చిన ఇప్పటివరకు పట్టించుకోవడంలేదని ఇప్పటికైనా కలెక్టర్ స్పందించి నిధుల దుర్వినియోగంపై తగిన చర్యలు తీసుకోవాలని విజ్ఞప్తి చేశారు. ఈ సమావేశంలో అధ్యక్షుడు బోళ్ల స్వామి, నేదురి రాము, పిట్టల సదానందం, కొమ్ము రాములు, కైలాసకోటి బిక్షపతి, కైలాస కోటి, సంతోష్ తదితరులు పాల్గొన్నారు.

# ఎంఈఓ రంగనాథ శర్మకు ఘనంగా సన్మానం

## - ఉపాధ్యాయ సంఘాల ఆధ్వర్యంలో

**సూర్య రామడుగు**



రామడుగు మండల విద్యాధికారిగా జీటీవీ రంగనాథ్ శర్మ ఇటీవల బాధ్యతలు చేపట్టారు. కాగా సోమవారం రామడుగు మండలంలోని ప్రభుత్వ ఉపాధ్యాయుల సంఘాల ఆధ్వర్యంలో ఎంఈఓ రంగనాథ శర్మకు శాలువా కప్పి ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయ సంఘాల అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు, సంఘాల నాయకులు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

# కరీంనగర్ పరిస్థితులపై AICC ఇంచార్జ్‌తో చర్చించిన అంజన్ కుమార్

**సూర్య కరీంనగర్**

కాంగ్రెస్ పార్టీ రాబోయే ఎన్నికల వ్యూహం, అలాగే కరీంనగర్ అసెంబ్లీ నియోజకవర్గ పరిస్థితులపై AICC ఇంచార్జ్ తెలంగాణ మీనాక్షి నటరాజన్ తో పిసిసి రాష్ట్ర కార్యదర్శి, జగిత్యాల జిల్లా కాంగ్రెస్ అబ్జర్వర్, జై బాబు జై భీమ్ జై సమ్మిదాన్ రాష్ట్ర కోఆర్డినేటర్ డా. అంజన్ కుమార్ సమావేశమయ్యారు. ఈ సందర్భంగా స్థానిక అంశాలపై సమీక్ష అవసరాన్ని ఆయన ప్రస్తావించారు.



# దుర్గాదేవి నవరాత్రి ఉత్సవాలకు శ్రీకారం

**సూర్య కరీంనగర్**



విద్యానగర్ మిత్ర యూత్ ఆధ్వర్యంలో 21వ సారి శ్రీ దుర్గా దేవి నవరాత్రి ఉత్స వాలు అంగరంగ వైభవంగా నిర్వహించడానికి ఈరోజు మొదటి కర్రనాటి పనులను కమిటీ సభ్యులు ప్రారంభించారు.

# అక్రమ ఇసుక తరలిస్తున్న వారి అరెస్ట్

**సూర్య కరీంనగర్**




కరీంనగర్ రూరల్ పోలీస్‌స్టేషన్ పరిధిలో అక్రమంగా ఇసుక తరలిస్తున్న కొత్తూరి అఖిల్ (22,గొల్లపల్లి),ర్యాకం వెంకటేష్ (32,బొమ్మకల్)లను పోలీసులు పట్టుకొని తహసీల్దార్ సమక్షంలో బైండ్ ఓవర్ చేశారు. ఇదే విధంగా అక్రమంగా మద్యం విక్రయిస్తున్న బెజ్జంకి శివశంకర్ (గోపాల్‌పూర్)పై కేసు నమోదు చేసి బైండ్ ఓవర్ చేసినట్లు ఇన్స్పెక్టర్ ఏ.నిరంజన్ రెడ్డి తెలిపారు.

# విద్యార్థులకు చేతిరాత పోటీలు

**సూర్య, హుజురాబాద్**



హుజురాబాద్ పట్టణంలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో 8, 9, 10వ తరగతుల విద్యార్థులకు చేతిరాత పోటీలు సోమవారం నిర్వహించారు. ఉత్తమ చేతిరాత కలిగిన వారికి బహుమతులు అందజేశారు. ఈ కార్యక్రమంలో పాఠశాల హెచ్ఎం శోభారాణి, గంగిశెట్టి మధురమ్మ, ట్రస్టు నిర్వాహకులు గంగిశెట్టి జగదీశ్వర్,ఉపాధ్యాయులు సమ్మయ్య, పవన్, విద్యార్థులు పాల్గొన్నారు.

# ఉపాధ్యాయులకు ఉత్తమ పురస్కారాలు

**సూర్య, వీణవంక**



ఉపాధ్యాయ దినోత్సవం పురస్కరించుకొని పాఠశాల విద్యాశాఖ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న మండల స్థాయి ఉపాధ్యాయులకు ఉత్తమ ఉపాధ్యాయ పుస్కార ప్రధానోత్సవ కార్యక్రమం స్థానిక ఎంపీడీఓ కార్యాలయంలో నిర్వహించారు. ముఖ్య అతిథులుగా మండల విద్యాధికారి శోభారాణి, ఎంపిడిఓ శ్రీధర్ హాజరై పాల్గొన్నారు. అనంతరం 26 మంది ఉత్తమ ఉపాధ్యాయులకు శాలువాలతో సన్మాన కార్యక్రమం నిర్వహించి అవార్డులు అందజేశారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు పులి అశోక్ రెడ్డి, మోడల్ స్కూల్ ప్రిన్సిపాల్ మొయిజ్ బేగ్ తో పాటు మండలంలోని ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

# ఓటర్ లిస్టులో అభ్యంతరాలపై రాజకీయ పార్టీల సమావేశం

**సూర్య గంగాధర**



గంగాధర మండల పరిషత్ కార్యాలయంలో ఎంపీటీసీ,జెడ్పిటిసిల ముసాయిదా జాబితా పైన అన్ని పార్టీల మండల అధ్యక్షులతో సమావేశం నిర్వహించినట్లు మండల అభివృద్ధి అధికారి దమ్మని రాము తెలిపారు. ఓటర్ లిస్టులో అభ్యంతరాలు మార్పులు సూచనలు సలహాలు ఏమన్నా ఉంటే తెలుపాలని సూచించారు. ఈ సమావేశంలో కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు మనోహర్, బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు నవీన్ రావు, బుచ్చయ్య, ఆదిమల్లు,సాగర్, ప్రవీణ్ పలువురు ప్రజాప్రతినిధులు, మండల పంచాయతీ అధికారి గౌరీ రమేష్,కార్యాలయ సూపరింటెండెంట్ జీవన్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# హరి కుమార్ గౌడ్ కుటుంబాన్ని పరామర్శించిన విద్యసాగర్ రావు

**సూర్య కరీంనగర్**



ఇటీవల మరణించిన బీజేపీ నాయకులు హరి కుమార్ గౌడ్ కుటుంబ సభ్యులను కేంద్ర మాజీ మంత్రి, మాజీ గవర్నర్ విద్యసాగర్ రావు పరామర్శించినారు. ఆయన వెంట మాజీ మేయర్ యాదగిరి సునీల్ రావు తదితరులు ఉన్నారు.

# ‘ఖని’ లో స్క్రాప్ దొంగల బరితెగింపు

## -ఏకంగా ఓ బొగ్గు గనిలోకి చొరబడి భారీ చోరీకి పాల్పడినట్లు వదంతులు!

**సూర్య-గోదావరిఖని:**

రామగుండం పారిశ్రామిక ప్రాంతంలో కేవలం సింగరేణి సంస్థకు సంబంధించిన ఇనుప సామాను, ఇతరత్రా వాటిని అక్రమ పద్ధతుల్లో ఇతర ప్రాంతాలకు తరలించి సొమ్ము చేసుకుంటున్న స్క్రాప్ దొంగలు ఏకంగా పట్టణానికి సమీపంలోని ఓ భూగర్భ గనికి కన్నం వేసినట్లు స్థానికంగా ప్రచారం జరుగుతోంది. వివరాల్లోకి వెళితే సింగరేణి కాలరీస్ రామగుండం ఏరియా-1 పరిధిలోని జిడికె-2 వ బొగ్గు గనిలో మూసివేసి ఉన్న మార్గం ద్వారా ఆదివారం రాత్రి 11:30 నిమిషాల సమయంలో ఆరుగురు వ్యక్తులు టార్చ్ లైట్ లు, కట్టర్ లు, భారీ తాళ్లతో గనిలోకి వెళ్లినట్లు సమాచారం. అయితే ఈ విషయాన్ని అక్కడ ఉన్న ఒక పంపు ఆపరేటర్ చూసి వెంటనే సంబంధిత అధికారులకు సమాచారం అందించడంతో, సింగరేణి సెక్యూరిటీ వారు స్పందించి గని వద్దకు చేరుకుని దొంగతనానికి వచ్చిన వారి



కోసం వెతుకులాట ప్రారంభించినట్లు అధికారులు చెబుతున్నారు. వాస్తవంగా ఆ బొగ్గు గని లోకి వెళ్లే ఒక మార్గాన్ని ఒక సామాన్య కంచె వేసి సింగరేణి అధికారులు స్క్రాప్ దొంగలకు రెడ్ కార్పెట్ వేశారనే ఆరోపణలు లేకపోలేదు. అయితే కొందరు సింగరేణి ఆఫీసర్లు స్క్రాప్ దొంగలను ప్రోత్సహిస్తుండడం ద్వారానే సింగరేణి స్క్రాప్ చోరీకి గురవుతున్నట్లు ఆరోపణలు ఉన్నాయి. ఆదివారం రాత్రి జరిగిన ఈ చోరీ లో పెద్ద మొత్తంలో సింగరేణి కి సంబంధించిన సొత్తును దొంగలు ఎత్తుకెళ్లారనే ప్రచారం జరుగుతుండగా, సంబంధిత సెక్యూరిటీ అధికారి మాత్రం అటువంటిది ఏమీ లేదు అంటూ కొట్టి పారేస్తున్నారు. స్క్రాప్ దొంగలు ఈ మార్గంలో రావడం కొత్తేమీ కాదని, ఒక పంప్ ఆపరేటర్ చూడడం ద్వారానే ఈ దొంగతనం వెలుగు చూసినట్లు పలువురు చర్చించుకుంటున్నారు. ఇదిలా ఉండగా రామగుండం పారిశ్రామిక ప్రాంతంలో ఇబ్బడి ముబ్బడిగా స్క్రాప్ దుకాణాలు ఉండడం చూస్తుంటే, అసలు వీరికి ఎక్కడి నుండి స్క్రాప్ వస్తుందనే అనుమానాలు బలంగా రేకెత్తుతున్నాయి. సింగరేణి సొత్తును కాపాడే సెక్యూరిటీ విభాగం స్క్రాప్ దొంగలతో ములాఖత్ అయ్యారా అనే అనుమానాలు సైతం వెలువడుతున్నాయి. ఇప్పటికైనా సింగరేణి ఉన్నతాధికారులు స్పందించి సింగరేణి సంస్థకు సంబంధించిన విలువైన సొత్తు దొంగల బారిన పడకుండా కట్టుదిట్టమైన భద్రతా చర్యలు చేపట్టాల్సిన అవసరం ఉంది.

## 10న స్థానిక సంస్థల తుది ఓటర్ జాబితా ప్రచురణ

**సూర్య పెద్దపల్లి ప్రతినిధి**



త్వరలో నిర్వహించనున్న ఎంపీటీసీ, జడ్పిటిసి ఎన్నికల ఓటరు తుది జాబితాను ఈనెల 10వ తేదీన ప్రచురణ చేయనున్నట్లు పెద్దపల్లి జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష తెలిపారు. స్థానిక సంస్థల ఓటర్, పోలింగ్ కేంద్రాల జాబితా పై రాజకీయ పార్టీల ప్రతినిధులతో సోమవారం కలెక్టర్ సమావేశం నిర్వహించారు. పోలింగ్ కేంద్రాల వివరాలను, డ్రాఫ్ట్ ఓటర్ జాబితా వివరాలను విడుదల చేశారు. 650 ఓటర్లకు ఒక పోలింగ్ స్టేషన్ ఏర్పాటు చేసినట్లు తెలిపారు. జిల్లాలోని పలు గ్రామాలు మున్సిపాలిటీలో విలీనం అవడం వలన మూడు ఎంపీటీసీ స్థానాలు తగ్గగా ప్రస్తుతం జిల్లాలో 137 ఎంపీటీసీ, 13 జడ్పిటిసి స్థానాలకు ఎన్నికలు జరగనున్నట్లు తెలిపారు.ఒక మేజర్ గ్రామ పంచాయతీ 2 ఎంపీటీసీ స్థానాల పరిధిలో ఉంటే ఒక కుటుంబంలోని సభ్యులందరూ ఒకే ఎంపీటీసీ స్థానంలో ఓటర్లుగా ఉండేలా చర్యలు చేపట్టామని అన్నారు. డ్రాఫ్ట్ ఓటర్ జాబితా, పోలింగ్ కేంద్రాలపై ఎటువంటి అభ్యంతరాలు అందించాలని 9వ తేదీ వరకు అభ్యంతరాలను పరిష్కరించి పదవ తేదీన తుది ఓటర్ జాబితాలు విడుదల చేయనున్నట్లు కలెక్టర్ తెలిపారు. ఓటర్ జాబితా లో అర్హులైన నూతన ఓటర్ల ను రెవెన్యూ డివిజన్ అధికారులు, స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ ఆధ్వర్యంలో కలపాలని సూచించారు.ఈ సమావేశంలో సంబంధిత అధికారులు, వివిధ రాజకీయ పార్టీల ప్రతినిధులు, తదితరులు పాల్గొన్నారు.

## ఆర్చరీ ఛాంపియన్ ను అభినందించిన సీఎం

**సూర్య పెద్దపల్లి ప్రతినిధి**

మహిళా ఆర్చరీ ఛాంపియన్ చికిత తానిపర్తి సోమవారం హైదరాబాద్ జూబ్లీహిల్స్ లోని ముఖ్యమంత్రి నివాసంలో పెద్దపల్లి ఎమ్మెల్యే చింతకుంట విజయ రమణారావుతో కలిసి సీఎం రేవంత్ రెడ్డిని మర్యాదపూర్వకంగా కలిశారు. కెనడాలో జరిగిన 2025 యూత్ వరల్డ్ ఆర్చరీ చాంపియన్షిప్ లో పెద్దపల్లి జిల్లా ఎలిగేడు మండలం సుల్తానాపూర్ గ్రామానికి చెందిన తనిపర్తి చికిత భారతదేశం తరపున బంగారు పతకం, చైనాలోని షాంగైలో జరిగిన సీనియర్ వరల్డ్ కప్ జట్టు పోటీలో రజిత పథకం గెలుచుకున్న తొలి మహిళ గా రికార్డు సృష్టించిందని సీఎం రేవంత్ రెడ్డి అభినందించారు. ఒలంపిక్స్ లో పథకం సాధించేలా ప్రభుత్వం తరపున పూర్తి శిక్షణ అందిస్తామని తెలిపారు.ఈ కార్యక్రమంలో ఎమ్మెల్సీ భాను ప్రసాద్ రావు, స్పోర్ట్స్ అథారిటీ చైర్మన్ శివసేన రెడ్డి, కరీంనగర్ పార్లమెంట్ ఇంచార్జ వెలిచల రాజేందర్ రావు,కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.



## కలెక్టరేట్‌లో 4 రోజులుగా పని చేయని లిఫ్ట్

### - ఇబ్బందుల్లో సిబ్బంది, ప్రజలు - పట్టించుకోని అధికారులు

**సూర్య జగిత్యాల ప్రతినిధి**




జగిత్యాల జిల్లా కేంద్రంలోని కలెక్టరేట్‌లో గల లిఫ్ట్ 4 రోజులుగా పని చేయడం లేదు. దీంతో మొదటి, రెండవ అంతస్తు లోని కార్యాలయాల్లో పని చేసే సిబ్బంది తీవ్ర ఇబ్బందులను ఎదుర్కొంటున్నారు. మరో వైపు ఆయా కార్యాలయాలకు పని నిమిత్తం వచ్చి పోయే ప్రజలు కూడా అసౌకర్యానికి గురవుతున్నారు. లిఫ్ట్ చెడిపోయి నాలుగు రోజులు గడుస్తున్న అధికారులు రిపేర్ చేయించక పోవడం పట్ల పలువురు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. ముఖ్యంలో రిటైర్మెంట్ కు దగ్గరలో ఉన్నవారు, మోకాళ్ళ నొప్పులు, సాయాటిక వంటి నొప్పులతో బాధ పడుతున్న వారు మెట్ల మార్గాన మొదటి, రెండవ అంతస్థులోని తమ కార్యాలయాలకు చేరుకోవడం గగనమవుతుందని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఈ విషయమై కలెక్టరేట్ ఏవో షాదాబ్ హాఖీమ్ ను వివరణ కోరగా రిపేర్ చేసే వారు అందుబాటులో లేకపోవడం వలన జాప్యం అవుతుందన్నారు. అయితే కలెక్టరేట్ లో లిఫ్ట్ చెడిపోయి నాలుగు రోజులు గడుస్తున్నా రిపేర్ చేసే వారు కంపెనీ నుండి అధికారులకు అందుబాటులోకి రాకపోవడం పట్ల స్థానికులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు.

## గ్రీవెన్స్ డే లో బాధితులకు భరోసా

### - జిల్లా ఎస్పీ అశోక్ కుమార్

**సూర్య జగిత్యాల**

ప్రతి సోమవారం ప్రజల సౌకర్యార్థం నిర్వహించే గ్రీవెన్స్ డే లో బాధితుల సమస్యలు పరిష్కారం అయ్యే విధంగా భరోసా కల్పిస్తున్నామని జిల్లా ఎస్పీ అశోక్ కుమార్ అన్నారు. జిల్లా పోలీసు కార్యాలయంలో వివిధ ప్రాంతాల నుండి వచ్చిన 13 మంది అర్జీదారులతో ఎస్పీ స్వయంగా కలసి వారి సమస్యలను తెలుసుకున్నారు. సంబంధిత అధికారులతో ఫోన్ ద్వారా మాట్లాడి, ఫిర్యాదుల పూర్తి వివరాలు సమర్పించాలని అధికారులను ఆదేశించారు. గ్రీవెన్స్ డే లో వచ్చే ఫిర్యాదులను సాధ్యమైనంత త్వరగా పరిష్కరించడంతో పాటు పెండింగులో లేకుండా ఎప్పటికప్పుడు చర్యలు తీసుకుంటున్నామని చెప్పారు. బాధితుల యొక్క ప్రతి ఫిర్యాదును ఆన్ లైన్ లో పొందుపరుస్తూ నిత్యం పర్యవేక్షణ చేస్తున్నట్లు తెలిపారు.




## సింగరేణి 96 మంది అధికారులకు పదోన్నతులు

**సూర్య, సెంటినరీ కాలనీ**

సింగరేణి సంస్థలో 96 మంది అధికారులకు పదోన్నతులు కల్పిస్తూ సిఅండ్ఎండి నూనావత్ బలరాం నాయక్, డైరెక్టర్(పా) గౌతమ్ పోట్రు ఉత్తర్వులు జారీ చేశారు. సీనియర్ అండర్ మేనేజర్ లు, అండర్ మేనేజర్ లు, ఎస్ఈ, డివైఎస్ఈ లకు పదోన్నతి కల్పిస్తూ యాజమాన్యం ఉత్తర్వులు జారీ చేసింది. సూర్య దినపత్రిక లో ఈ నెల 07వ తేదీన సింగరేణి లో “అధికారుల పోస్టు” ల భర్తీకి ఎదురుచూపులు...! అనే కథనం ప్రచురితం అయింది. ఈ కథనానికి యాజమాన్యం స్పందించి అధికారులకు పదోన్నతులు కల్పించింది.

సూర్య ఎఫెక్ట్



## దుబ్బరాజన్న ను దర్శించుకున్న జిల్లా కలెక్టర్

**సూర్య సారంగాపూర్**

మండలంలోని ప్రముఖ పుణ్యక్షేత్రమైన శ్రీదుబ్బరాజేశ్వరస్వామి ఆలయాన్ని జగిత్యాల జిల్లా కలెక్టర్ సత్య ప్రసాద్ దంపతులు దర్శించుకున్నారు. ఈ సందర్భంగా ఆలయ అర్చకులు పూర్ణకుంభంతో స్వాగతం పలికి అభిషేకం ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ దంపతు లకు దేవాలయ కార్యనిర్వహణాధికారి వడ్లూరి అనూష స్వామివారి శేష వస్త్రము, చిత్రపటం, ప్రసాదములు అందజేశారు. ఆయన వెంట తహసిల్దార్ వహీదుద్దీన్, తదితరులున్నారు.



## కరీంనగర్‌లో ఘనంగా మిలాద్ ఉన్ నబి ర్యాలీ

### - శాంతిభద్రతల పర్యవేక్షణ

**సూర్య కరీంనగర్**

మిలాద్ ఉన్ నబి పండుగను పురస్కరించుకుని కరీంనగర్ పట్టణంలో సోమవారం ఘనంగా మిలాద్ ర్యాలీ నిర్వహించారు. ఈ ర్యాలీని కరీంనగర్ పోలీస్ కమిషనర్ గౌష్ ఆలం, ఐపీఎస్ ప్రత్యక్ష పర్యవేక్షణలో నిర్వహించారు. తెలంగాణ చౌక్‌లో జరిగిన ప్రారంభ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ పమేలా సత్పతితో కలిసి పోలీస్ కమిషనర్ పాల్గొన్నారు.ఈ సందర్భంగా పోలీస్ కమిషనర్ గౌష్ ఆలం మాట్లాడుతూ ముస్లిం సోదరులందరికీ పండుగ శుభాకాంక్షలు తెలిపారు. కరీంనగర్ ప్రజలు మత సామరస్యాన్ని పాటిస్తూ అన్ని పండుగలను కలిసిమెలసి జరుపుకోవడం గొప్ప విషయమని ఆయన అన్నారు. ఇటీవల గణేష్ నిమజ్జనం రోజునే మిలాద్ ఉన్ నబి పండుగ రావడంతో, ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా ఉండేందుకు మిలాద్ కమిటీ పెద్దలు ర్యాలీని స్వచ్ఛందంగా మూడు రోజుల తర్వాత నిర్వహించాలని నిర్ణయించడం మత సామరస్యానికి నిదర్శనమని ఆయన కొనియాడారు.ర్యాలీని దృష్టిలో ఉంచుకుని ఎలాంటి అంతరాయం లేకుండా ప్రజలు సురక్షితంగా పాల్గొనేందుకు పటిష్టమైన భద్రతా ఏర్పాట్లు చేసినట్లు పోలీస్ కమిషనర్ తెలిపారు. ట్రాఫిక్ నియంత్రణ, ర్యాలీ మార్గం వెంట సీసీ కెమెరాల పర్యవేక్షణ, పోలీస్ బృందాల సమన్వయం వంటి అంశాలను నిరంతరం పర్యవేక్షించాల్సిందిగా అధికారులకు సూచించారు. ఈ ర్యాలీ ప్రశాంతంగా, విజయవంతంగా ముగిసింది.

# కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ మాజీఅధ్యక్షులు ఎల్లా గౌడ్ మృతి

## - ఎల్లా గౌడ్ మృతి కాంగ్రెస్ పార్టీకి తీరని లోటు

## - ఎల్ల గౌడ్ మృతదేహంపై కాంగ్రెస్ పార్టీ కండువా కప్పి ఘన నివాళులు

**సూర్య చిగురుమామిడి**

చిగురుమామిడి మండలం సుందరగిరి గ్రామానికి చెందిన కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ మాజీఅధ్యక్షులు కక్కెర్ల ఎల్లా గౌడ్(55) అనారోగ్యంతో బాధపడుతూ సోమవారం తెల్లవారుజామున మృతి చెందారు. ఈ సందర్భంగా హుస్నాబాద్ వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్,చిగురుమామిడి కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు కంది తిరుపతిరెడ్డి,కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షుడు ఎనగందుల లక్ష్మణ్ ఎల్లా గౌడ్ మృతదేహంపై కాంగ్రెస్ పార్టీ కండువా కప్పి ఘనంగా నివాళులర్పించారు. ఎల్ల గౌడ్ మృతికి గల కారణాలను వారి కుటుంబ సభ్యులను అడిగి తెలుసుకుని వారిని ఓదార్చారు. మాజీఎమ్మెల్యే బొమ్మ వెంకటేశ్వర్లు ఎమ్మెల్యేగా




ఉన్న సమయంలో ఎల్లగౌడ్ కాంగ్రెస్ గ్రామ శాఖ అధ్యక్షులుగా పనిచేసి ప్రభుత్వ సంక్షేమ పథకాలను పేదలకు అందజేశారని గుర్తు చేశారు.కాంగ్రెస్ పార్టీకి ఎల్లాగౌడ్ చేసిన సేవలను గ్రామస్తులతో, కాంగ్రెస్ పార్టీ కార్యక ర్తలతో, నాయకులతో కలిసి పంచుకున్నారు. గ్రామంలో టెంట్ హౌస్ తోపాటు డెకరేషన్, వంటలు చేయడంలో గ్రామ ప్రజలతో పాటు చుట్టుపక్కల గ్రామాల ప్రజల మన్ననలను ఎల్లా గౌడ్ పొందారు.అందరితో కలివిడిగా ఉంటూ మంచి పేరును సంపాదించుకున్నారు.పాల కేంద్రంలో డైరెక్టర్ గా పనిచేసి పాల ఉత్పత్తిదారు లకు అండగా నిలిచారని రైతులు తెలిపారు. ఎల్లా గౌడ్ మృతి పట్ల గౌడ సంఘం గ్రామ శాఖ అధ్యక్షులు తాళ్లపల్లి సంపత్ గౌడ్,తాళ్లపల్లి రాజయ్య గౌడ్ తోపాటు తాజా మాజీఎంపీటీసీ మెడబోయిన తిరుపతిలు వారి మృతదేహం వద్ద ఘన నివాళులు అర్పించారు. వారి మృతి తీరనిలోటని వారి సేవలను గుర్తు చేశారు.కాగా మృతుడు ఎల్లా గౌడ్ కు భార్య,ఇద్దరు కుమారులు,ఒక కూతురు ఉన్నారు.

## రాష్ట్రస్థాయి కుంగ్ - ఫూ,కరాటే పోటీల్లో విద్యార్థుల ప్రతిభ

**సూర్య ధర్మారం**



కరీంనగర్ జిల్లాకేంద్రంలోని రెవెన్యూ గార్డెన్స్‌లో ఆదివారం నాడు బ్రూస్ మార్షల్ ఆర్ట్స్ అకాడమీ, ఇంటర్ నేషనల్ షావోలిన్ కుంగ్ ఫూ అకాడమీ ఆధ్వర్యంలో నిర్వహించిన 3 వ రాష్ట్రస్థాయి కుంగ్ ఫూ,కరాటే పోటీల్లో ధర్మారం మండలంలోనిబోట్లవనపర్తి కి చెందిన డ్రాగన్ స్వార్డ్ కుంగ్ ఫూ అకాడమీ విద్యార్థులు పలు విభాగాల్లో రాణించి పథకాలు సాధించినట్లు డ్రాగన్ స్వార్డ్ కుంగ్ ఫూ అకాడమి మాస్టర్ లింగంపల్లి రమేష్ తెలిపారు.ఆల్ కలర్ బెల్ట్ అండర్ 10 కటాస్ విభాగంలో పసుపునూటి జయ్ గోల్డ్ మెడల్, అండర్ 12 కటాస్ విభాగం లో పసుపునూటి అద్విక్ గోల్డ్ మెడల్,బాలికల అండర్ 9 కటాస్ విభాగం లో జల్ల అర్పిత గోల్డ్ మెడల్ సాధించారు.విద్యార్థులను డ్రాగన్ స్వార్డ్ కుంగ్ ఫూ అకాడమీ ఫౌండర్ %ద% గ్రాండ్ మాస్టర్ రాజమల్లు,ప్రెసిడెంట్ రాజేందర్,జనరల్ సెక్రటరీ కస్తూరి ప్రవీణ్,సీనియర్ మాస్టర్లు చందు,వెంకటస్వామి అభినందించారు.

## వ్యవసాయ విస్తీర్ణ అధికారి మృతికి నిరసన

**సూర్య జగిత్యాల టౌన్**



కామారెడ్డి జిల్లా దోంగ్లి క్లస్టర్ లో వ్యవసాయ విస్తీర్ణ అధికారిగా విధులు నిర్వహి స్తున్న బస్వ రాజు అధిక పని భారం వలన సెప్టెంబర్ 5 న గుండె పోటు తో మరణించ్చారు. బస్వ రాజుకి తన క్లస్టర్ తో పాటు అదనపు క్లస్టర్ బాధ్యతలు ఉండడం , అలాగే పంటల నష్ట సర్వే ను వేగవంతంగా చేయమనడం , పని ఒత్తిడి పై అతని వివరణ కనీసం వినకుండా షోకాసు నోటీస్ ఇవ్వడం వలన తీవ్ర ఒత్తిడి కి , మానసికంగా కృంగి పోవడం వలన గుండె పోటు వచ్చి మృతి చెందాడు. దీనికి నిరసన గా అన్ని జిల్లా ల లో వ్యవసాయ విస్తరణ అధికారులు సోమవారం నిరసన కార్యక్రమాలు నిర్వహించి జిల్లా వ్యవసాయ అధికారులకు వినతి పత్రాలు ఇవ్వడం జరిగింది. జగిత్యాల జిల్లా లో టీఏఓ తిరుపతి నాయక్, టీపీవోలు షాహిద్ అలీ, శ్రీనివాస్, ఎంఏవోల తో కలిసి జిల్లా వ్యవసాయ అధికారికి వినతి పత్రం అందజేసి , తదుపరి కలెక్టరేట్ ప్రాంగణం లో నిరసన వ్యక్తం చేయడం జరిగింది. ఈ కార్యక్రమం లో జిల్లా వ్యవసాయ విస్తరణ అధికారులు సురేందర్ నాయక్, శ్రీనివాస్, భూమేశ్వర్, ఫిరదోస్, శేఖర్, రాజ్, ప్రశాంత్ ,పాల్గొన్నారు.

## తెలంగాణ ముదిరాజ్ పోరాట సమితి ఎన్నిక.

### - మండల అధ్యక్షుడి చెరుకు సంజీవ్ నియామకం.

### - నియామక పత్రాన్ని అందజేసిన జిల్లా అధ్యక్షులు కునచ్చుల మహేందర్

**సూర్య చిగురుమామిడి**



చిగురుమామిడి మండల అధ్యక్షులుగా మండల కేంద్రానికి చెందిన చెరుకు సంజవ్ ముదిరాజ్ ను నియమిస్తూ సోమవారం ఉత్తర్వులను అందజేసినట్లు ఆ సంఘం జిల్లా అధ్యక్షులు కునచ్చుల మహేందర్ తెలిపారు. చిగురుమామి డి మండలం చిన్న ముల్కనూర్ గ్రామంలోని శ్రీపెద్దమ్మ తల్లి ఆలయంలో జరిగిన సమావేశానికి జిల్లా అధ్యక్షులు కునచ్చుల మహేందర్ ముదిరాజ్, రాష్ట్ర జిల్లా ప్రధాన కార్యదర్శి కీసర సంపత్ ముదిరాజ్,రాష్ట్ర కార్యవర్గ సభ్యులు జనవేని శ్రీనివాస్ ముదిరాజ్,జిల్లా కార్యవర్గం హాజరై పద్మనాయక కళ్యాణ మండపం లో ఈనెల 10న జరిగే ముదిరాజ్ ఆత్మీయ సమ్మేళనం పోస్టర్ లను ఆవిష్కరించారు.అనంతరం మండల అధ్యక్షులుగా నియామక మైన చెరుకు సంజీవ్ మాట్లాడుతూ ముదిరాజుల హక్కులు సాధించే దిశగా తన వంతు ఈ తెలంగాణ ముదిరాజ్ పోరాట సమితి ద్వారా ముందుకు తీసుకెళ్తానని హామీ ఇచ్చారు.ఈ కార్యక్రమంలో జిల్లా ఉపాధ్యక్షులు పురం రాజేశం ముదిరాజ్ వ్యవసాయ మార్కెట్ మాజీ చైర్మన్ చొప్పదండి, జిల్లా కార్యదర్శి బాలంకి మల్లేష్ ముదిరాజ్, జిల్లా అధికార ప్రతినిధి పిల్లి రవీందర్ ముదిరాజ్, తాళ్ల శేఖర్ ముదిరాజ్, హుస్నాబాద్ నియోజకవర్గ ఇన్చార్జి రమేష్ ముదిరాజ్, సంఘాల అధ్యక్షులు చిరంజీవి ముదిరాజ్ గుల్ల కనకయ్య ముదిరాజ్, ఇంద్రా నారాయణ ముదిరాజ్, జెట్టి తిరుపతి ముదిరాజ్, మండల అధ్యక్షులు పెసరి రాజేష్ ముదిరాజ్,ఇందుర్తి సెక్రెటరీ కోన ముత్య ముదిరాజ్ కోన కృష్ణంరాజు ముదిరాజ్ సీనియర్ నాయకులు భీమర లక్ష్మణ్ ముదిరాజ్, మధుకర్ ముదిరాజ్,కాంగ్రెస్ నాయకులు పిల్లి కొమురయ్య ముదిరాజ్,ముదిరాజ్ నాయకులు పాల్గొన్నారు.

## ఓటరు జాబితాపై అభ్యంతరాలు ఉంటే తెలపాలి

**సూర్య పెగడపల్లి**



జరగబోయే స్థానిక సంస్థల రెండవ సాధారణ ఎన్నికల నిర్వహణలో బాగంగా మండల పరిధిలో పదమూడు ఎంపీటీసీ, జెడ్పీటీసీ స్థానాల కు సంబంధించి పోలింగ్ స్టేషన్, ఓటర్ల ముసాయిదా జాబితాపై ఏమైనా అభ్యంతరాలు ఉంటే తెలియజేయాలని ఎంపీడీవో శ్రీనివాస్ రెడ్డి అన్నారు. ఈ ముసాయిదా జాబితా పై స్థానిక ఎంపిడిఓ కార్యాలయంలో సోమవారం అన్ని రాజకీయ పార్టీల మండల స్థాయి నాయకులతో విడుదల చేసిన జాబితా పై సమస్యలపై, అభ్యంతరాలపై ఎంపిడిఓ శ్రీనివాస్ రెడ్డి ప్రత్యేక సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఎంపీడీవో మాట్లాడుతూ మండలంలోని 23 గ్రామాలలోన్ని 13 ఎంపీటీసీలు, జెడ్పీటీసీ గల స్థానాలకు 68 పోలింగ్ స్టేషన్ లు ఏర్పాటు చేసినట్లు తెలిపారు. పోలింగ్ స్టేషన్ ల ముసాయిదా, ఓటరు జాబితా లిస్టును అన్ని రాజకీయ పార్టీల నాయకులకు అందజేశారు. ఈ జాబితా పై రాజకీయ నాయకులతో చర్చ కార్యక్రమం ఏర్పాటు చేసి, ఏవైనా సమస్యలు ఉంటే తెలియజేయాలి అన్నారు. అట్టి అభ్యంతరాలు సంబంధించిన సమస్యలను పరిశీలించి సరి చేస్తామని, అభ్యంతరాలో చేర్పులు, మార్పులు సరిచేసి జిల్లా అధికారికి జాబితాను పంపిస్తామని తెలిపారు. జిల్లా పంచాయతీ అధికారి పరిశీలించిన జాబితాలు వచ్చే నెల 10న మండల పరిషత్ కార్యాలయ నోటీస్ బోర్డ్ పై ఓటర్ జాబితా, పోలింగ్ స్టేషన్ల ముసాయిద జాబితాలు ప్రదర్శిస్తామని ఎంపీడీవో తెలిపారు. ఈ సమావేశంలో మండలంలోని వివిధ పార్టీల నాయకులు ఏఎంసీ చైర్మన్, కాంగ్రెస్ పార్టీ మండల శాఖ అధ్యక్షుడు బుర్ర రాములు గౌడ్,కాంగ్రెస్ పార్టీ మండల ప్రధాన కార్యదర్శి చాట్ల విజయ భాస్కర్,బిజెపి పార్టీ మండల శాఖ అధ్యక్షుడు పల్లె మోహన్ రెడ్డి, బిఆర్ఎస్ పార్టీ మండల శాఖ అధ్యక్షుడు లోక మల్లా రెడ్డి,సిపిఐ పార్టీ జిల్లా కార్యదర్శి ఇరుగురాల భూమేశ్వర్,బి.ఎస్.పి పార్టీ మండల శాఖ అధ్యక్షుడు శంకర్, నాయకులు తోడేటి గట్టయ్య,ప్రవీణ్ తదితరులు పాల్గొన్నారు.

## జాతీయ ఉత్తమ ఉపాధ్యాయ దినోత్సవ వేడుకలు

**సూర్య బీర్పూర్**



బీర్పూర్ మండలంలో జాతీయ ఉత్తమ ఉపాధ్యాయ దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించ బడ్డాయి. ఈ సందర్భంగా మండల స్థాయి ఉత్తమ ఉపాధ్యాయ పురస్కార ప్రధానోత్సవం జరిగింది. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో భీమేష్, డిప్యూటీ తహసీల్దార్ శ్రీనివాస్, సబ్ ఇన్స్పెక్టర్ ఆఫ్ పోలీస్ రాజు, మండల గెజిటెడ్ ప్రధానోపాధ్యాయులు భాస్కర్ రెడ్డి, శ్రీనివాస్ రెడ్డి, సత్యరాజ్, ఎంఈఓ నాగభూషణం పాల్గొన్నారు.రాష్ట్ర స్థాయి, జిల్లా స్థాయి, మండల స్థాయి అవార్డు గ్రహీత ఉపాధ్యాయులను మేమెంటో, సర్టిఫికెట్, శాలువాతో సన్మానించారు. మండలంలోని ఉన్నత, ప్రాథమి కోన్నత ప్రాథమిక పాఠశాలల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు ఉత్సాహంగా పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

## ఫ్లెక్సీ వివాదంపై వెలిచాల రాజేందర్‌రావుకు మద్దతు

### - దళిత సంఘాలు


**సూర్య కరీంనగర్**



కరీంనగర్ మైత్రి హోటల్‌లో జరిగిన విలేకరుల సమావేశంలో దళిత సంఘాల నాయకులు, మాజీ కార్పొరేటర్లు మాట్లాడుతూ కాంగ్రెస్ పార్ల మెంట్ ఇన్చార్జి వెలిచాల రాజేందర్‌రావుపై కొంతమంది చేస్తున్న ఆరోపణలను ఖండించారు. అభిమానులు ఏర్పాటు చేసిన ఫ్లెక్సీల్లో ప్రోటోకాల్ పాటించలేదని విషప్రచారం చేయడం సరికాదన్నారు. రాజేందర్ రావు దళితుల పక్షపాతి, వారితో సమానంగా ఉంటారని గుర్తు చేస్తూ, ఆయనపై సోషల్ మీడియాలో, పత్రికల్లో తప్పుడు ఆరోపణలు చేస్తే సహించేది లేదని హెచ్చరించారు. ఇకనైనా ఫ్లెక్సీ వివాదానికి ఫుల్‌స్టాప్ పెట్టాలని, లేకపోతే తాము తీవ్రంగా ప్రతిస్పందిస్తామని స్పష్టం చేశారు. ఈ సమావేశంలో అర్ష మల్లేశం, సుద్దాల లక్ష్మణ్, లింగంపల్లి శ్రీనివాస్, గంట శ్రీనివాస్, సముద్రాల అజయ్, తాండ్ర శంకర్ బాబు, సరిల్ల ప్రసాద్, కళ్లేపల్లి బాలరాజు, గోస్కి శంకర్, గండి రాజేశ్వర్ తదితరులు పాల్గొన్నారు.

## బెస్ట్ టీచర్ అవార్డు అందుకున్న వేదవ్యాస కరస్పాండెంట్ ఉమామహేశ్వర్

**సూర్య కాల్వ శ్రీరాంపూర్**



కాల్వ శ్రీరాంపూర్ మండల కేంద్రంలోని వేద వ్యాస ఇంగ్లీష్ మీడియం పాఠశాల కరస్పాం డెంట్ జూపాక ఉమామహేశ్వర్ జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష చేతుల మీదుగా సోమవారం బెస్ట్ టీచర్ అవార్డు అందుకున్నారు. మండలంలో వేదవ్యాస కరస్పాండెంట్ జూపాక ఉమామహేశ్వర్ ఒక్కరే బెస్ట్ టీచర్ అవార్డు అందుకోవడం ఎంతో అభినందనీయమని గ్రామస్తులు పేర్కొన్నారు. విద్యార్థులకు విద్యతోపాటు వివిధ రంగాల్లో రాణించడానికి ప్రోత్సహిస్తున్న స్కూల్ యాజమాన్యాన్ని గుర్తించి జిల్లా కలెక్టర్ జూపాక ఉమామహేశ్వర్ కు మెమెంటో అందించి శాలు వాతో సత్కరించడం గర్వించదగ్గ విషయమని విద్యార్థుల తల్లిదండ్రులు పేర్కొన్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ చేతుల మీదుగా ఈ అవార్డు అందుకోవడం జీవితంలో మరిచిపోని రోజుగా గుర్తుంటుందని ఉమామహేశ్వర్ ఆనందం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా తమ పాఠశాల కరస్పాండెంట్ బెస్ట్ టీచర్ అవార్డు అందుకోవడం పట్ల విద్యార్థులు, విద్యార్థుల తల్లిదండ్రులు హర్షం వ్యక్తం చేశారు.

## ఉత్తమ ఉపాధ్యాయులకు సన్మానం

**సూర్య సారంగాపూర్**



సర్వేపల్లి రాధాకృష్ణన్ జయంతి సందర్భంగా జాతీయ విద్యా దినోత్సవ మును పురస్కరించుకొని సారంగాపూర్ మండల కేంద్రంలో ఉత్తమ ఉపాధ్యాయిని ఉపాధ్యాయులకు ఎంపికైన 24 మందిని ఎంపీడీవో చౌదారపు గంగాధర్, మండల విద్యాధికారి కిషోర్ సన్మానిం చారు. ఈ సందర్భంగా ఎంపీడీవో గంగాధర్ మాట్లాడుతూ గురువు విద్యార్థులకు పాఠాలు చెప్పడమే కాకుండా మంచి మనిషిగా ఎదగడానికి మార్గదర్శకుడని పిల్లలను సమాజంలో ఒక మంచి స్థానంలో నిలబెట్టేది గురువు మాత్రమేనని పేర్కొన్నారు. ఉపాధ్యాయులను గౌరవించడం అంటే జ్ఞానాన్ని విద్యను గౌరవించడమేనని అన్నారు. ఈ సమావేశంలో ప్రధానో పాధ్యాయులు సత్యనారాయణ,అచ్యుత రెడ్డి, మధుసూదన్, యుగంధర్ వర్మ ,గోవర్ధన ప్రసాద్, ఉపాధ్యాయిని ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

# దద్దరిల్లిన కాంగ్రెస్ నాయకుల రాస్తారోకో

## - యూరియా ఇస్తారా రాజీనామా చేస్తారా - మోడీ దిష్టిబొమ్మ దహనం

## - తెలంగాణ బిజెపి ఎంపీలు తెలంగాణకు యూరియా తేవాలి

**సూర్య చిగురుమామిడి**



చిగురుమామిడి మండల కేంద్రంలో మండల కాంగ్రెస్ పార్టీ అధ్వర్యంలో హుస్నాబాద్ వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ మండలకాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కంది తిరుపతి రెడ్డి మాట్లాడుతూ దేశానికి అన్నం పెడుతున్న రైతాంగంపై బీజేపీ కక్ష సాధింపు ఆపాలి , బిజెపి ప్రభుత్వం గుజరాత్ కంపెనీల కోసం అన్నదాతలను ఆగం చేస్తున్నారు ఈ కక్ష సాధింపులు ఆపాలి , తక్షణమే తెలంగాణకు అవసరమైన ఎరువులు కేంద్రం పంపించాలి, తెలంగాణ ప్రభుత్వం వచ్చిన వెంటనే రైతు సంక్షేమం కోసం రైతు కి 2లక్షల రుణమాఫీ, సన్న వడ్లకు 500రూ బోనస్, రైతు భరోసా ఎకరాకు 15000రూ , విద్య వైద్యం మహిళ సాధికారక అభివృద్ధి ఇందిరా మహిళా శక్తి పావుల వడ్డీ రుణాలు మహిళలకు ఫ్రీ బస్సు ఇందిరమ్మ ఇళ్లు అంతర్గత సి సి రోడ్లు బిటి రోడ్లు అంగన్వాడీ భవనాలు వివిధ రకాల ప్రజా సంక్షేమ పథకాలను చూసి ఓర్వలేక కేంద్ర బీజేపీ ప్రభుత్వం తెలంగాణపై వివక్ష చూపుతుంది ముఖ్యంగా జనగణన చేసి బీసీలకు 42% రిజర్వేషన్లను అమలు చేయడానికి రాష్ట్ర ప్రభుత్వం క్యాబినెట్ ఆమోదాన్ని ఓర్వలేని కేంద్ర ప్రభుత్వం తెలంగాణ కాంగ్రెస్ ప్రభుత్వాన్ని కక్షకట్టి యూరియా విషయంలో 11 లక్షల మెట్రిక్ టన్నుల యూరియా కావాలని అడిగితే 5.20 లక్షలు మెట్రిక్ టన్నుల యూరియా పంపి రైతులను ఇబ్బంది పడేలా చేస్తున్నారు రైతు లేంతో కష్టపడి పంట పండిస్తుంటే వాళ్లకి పంట ఎదుగుదలకు దిగుబడికి కావలసిన ఎరువులు ఇవ్వకుండా రైతులపై కక్ష కట్టిన బిజెపి ప్రభుత్వం వెంటనే ఎరువులు పంపాలి అని డిమాండ్ చేశారు. కేంద్రంలో బిజెపి రాష్ట్రంలో టిఆర్ఎస్ పార్టీలు కలిసి అసత్య ప్రచారాలు చేస్తూ కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం పై ఆరోపణ చేస్తూ ప్రజలను మోసం చేస్తున్నారు,యూరియా రాష్ట్రానికీ సరిపడా రాకపోవడానికి కారణం బీజేపీ ప్రభుత్వ నిర్లక్ష్యం యూరియా పూర్తి బాధ్యత కేంద్ర బీజేపీ ప్రభుత్వానిదే తెలంగాణ రైతులు మేధావులు ఈ మోసాన్ని గుర్తించి బిఆర్ఎస్ మరియు బీజేపీలకు తగిన గుణపాఠం చెప్పే రోజు వస్తుందని తెలియజేశారు, అన్ని రంగాలలో ముందుకు వెళ్లడం ఓర్వలేక కేంద్ర ప్రభుత్వం. తెలంగాణ రైతన్న మీద కక్ష సాధింపు చర్యలకు పాల్పడుతున్న ప్రధాన మంత్రి నరేంద్ర మోడీ దిష్టి బొమ్మ దహనం చేస్తున్నాం. ఈ కార్యక్రమ ంలో జిల్లా జడ్పి ఫ్లోర్ లీడర్ గికురు రవీందర్, జిల్లా ప్రధాన కార్యదర్శి చిట్టిమల్ల రవిందర్, డీసీసీ అదికార ప్రతినిథి ఐరెడ్డి సత్యనారయణ మార్కెట్, కమిటీ డైరక్టర్ యం డి, కుత్బోద్దిన్ ,బోడిగే పర్షరాములు, ఎస్సీ సెల్ జిల్లా కన్వీనర్ మిట్టపెల్లీ ఆదర్శ్, మండల మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు పొలు స్వప్న, యువజన కాంగ్రెస్ మండలఅధ్యక్షులు బోయిని వేణుగోపాల్,ఎస్సీ సేల్ మండల అధ్యక్షులు అందే మేకల పర్ష రాములు, మండల షోషల్ మీడియా కోఆర్డినేటర్ జిల్లెల్ల రమేష్,మండల ఉపాధ్యక్షులు అందే సురేష్, ఠాకుర్ నరేందర్ సింగ్, ప్రధాన కార్య దర్శి పూల లచ్చి రెడ్డి, యువజన కాంగ్రెస్ ఉపధ్యక్షులు రానప్రతప్ సింగ్, గట్టు ప్రశాంత్ రెడ్డి,సంగం ఉపాధ్యక్షులు పోటు మల్లారెడ్డి, సింగిల్ విండో డైరెక్టర్ కూతురు రవీందర్ రెడ్డి, మండల సీనియర్ నాయకులు మాజీ మండల అధ్యక్షుడు వంగర మల్లేశం, గజ్జెల రాములు, కవ్వంపెల్లి సంజీవ్ భగవాన్ ప్రసాద్, దోమ శ్రీనివాస్ రెడ్డి, దోమ తిరుపతి రెడ్డి,దుల్మిట్ట నరసింహ రెడ్డి, బాలకృష్ణ చారి, బొమ్మగని వేంకటేశ్వర్లుగౌడ్, దేవేందర్ రెడ్డి,గ్రామ అధ్యక్షులు వంగ కనకయ్య, పుధరి వేణు, ఇనుగాల శ్రీనివాస్ రెడ్డి, తెలు వెంకన్న, నరలా రాజయ్య, గాదేపక సునీల్, ఎనగందుల లక్ష్మణ్, పీచు మల్లారెడ్డి .తాజా మాజీ ప్రజప్రతినిధులు శ్రిమూర్తి రమేష్, సుద్దాల ప్రవీణ్, మండల నాయకులు దీలిప్ సింగ్, బోయినీ వంశీ, వోరుగుల ఐలయ్య, యువజన నాయకులు బోయిని ప్రశాంత్, సందీప్,మధు,శివ ,చింటు, గుల్ల రవి, రాజు, పీచు రాజీ రెడ్డి, చెంద్రశేకర్, మురారి రెడ్డి, సంది రాజిరెడ్డి, మచమల్ల కిషోర్, వివిధ సంఘాల నాయకులు మహిళ నాయకురాలు దేవి బొనగిరి జ్యోతి, కార్యకర్తలు సందీ రాజిరెడ్డి, ముసాపురి తిరుపతి, అశోక్, గాదె శ్రీనివాస్,మాధవ రెడ్డి, మధు సుదన్ రెడ్డి,జీల సంపత్, చెంద్రయ్య,గంధం నిలిగిండ, కోటి సుధాకర్,బేజ్జంకి అంజయ్య, రైతులు పెద్ద ఎత్తున నిరసన తెలిపారు.




# క్రీడలతో మానసిక ఉల్లాసం

## - సింగిల్ విండో చైర్మన్ కొత్త శ్రీనివాస్

**సూర్య మంథని**

క్రీడలతో మానసిక ఉల్లాసం చేకూరుతుందని మంథని సింగిల్ విండో చైర్మన్ కొత్త శ్రీనివాస్ అన్నారు. మంథనిలోని జూనియర్ కళాశాల క్రీడా మైదానంలో మంథని, రామగిరి, ముత్తారం, కమాన్ పూర్ మండలాల ప్రభుత్వ, ప్రయివేట్ పాఠశాలల 69వ జోనల్ పోటీలను సింగిల్ విండో చైర్మన్ కొత్త శ్రీనివాస్, ఏఎంసి చైర్మన్ కుడుదుల వెంకన్నతో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా శ్రీనివాస్ మాట్లాడుతూ ఐటీ, పరిశ్రమలు, శాసన సభ వ్యవహారాల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు క్రీడలకు ప్రత్యేక ప్రాధాన్యతనిస్తూ నియోజక వర్గంలో క్రీడా స్థలాల అభివృద్ధికి నిధులు మంజూరు చేస్తూ, క్రీడాస్థలాలను అభివృద్ధి చేస్తున్నారని అన్నారు. అలాగే ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి విద్యతో పాటు క్రీడలను ప్రోత్సహించేందుకు ప్రతి పాఠశాలలో వ్యాయామ ఉపాధ్యాయులను నియమించారని అన్నారు. అలాగే హైదరాబాద్ లో క్రీడా యూనివర్సిటీ కూడా స్థాపించారని అన్నారు. అంతే కాకుండా రాబోయే రోజుల్లో హైదరాబాద్ లో ఒలంపిక్ పోటీలను నిర్వహించేందుకు ప్రభుత్వం ప్రత్యేకంగా కృషి చేస్తు%శీ%దని అన్నారు. క్రీడల్లో రాణించిన వారికి సమాజంలో ప్రత్యేక గుర్తింపు లభిస్తుందన్నారు. విద్యార్థులు క్రీడా స్పూర్తితో క్రీడల్లో రాణించాలని సూచించారు. క్రీడలు శారీరక,మానసిక ఆరోగ్యాన్ని మెరుగుపరుస్తాయని, క్రీడలలో పాల్గొనడం ద్వారా, ఆనందం, ఉత్సాహం, సంతృప్తి వంటి సానుకూల భావోద్వేగాలు కలుగుతాయని అన్నారు. క్రీడలు ఆడటానికి శ్రద్ధ, అప్రమత్తత అవసరం, ఇది మెదడు పనితీరును మెరుగుపరుస్తుందని అన్నారు. ఈ పోటీల్లో 26టీములు పాల్గొనగా, బాల బాలికలకు కబడ్డీ పోటీలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సింగిల్ విండో డైరెక్టర్ రావికంటి సతీష్ కుమార్,మాజీ సర్పంచ్ వోడ్నాల శ్రీనివాస్, మండల విధ్యాధికారులు దాసరి లక్ష్మీ, హరిప్రసాద్, జోనల్ సెక్రటరీ కొమురోజు శ్రీనివాస్, ప్రధానోపాధ్యాయుడు సురేష్ కుమార్, పిడిలు, తదితరులు పాల్గొన్నారు.



# ఎంపీటీసీ,జడ్పీటీసీ ఎన్నికలపై సమీక్ష

**సూర్య,రాయికల్**

రాష్ట్ర ఎన్నికల కమిషన్ ఆదేశాల ప్రకారం ఎంపీటీసీ,జడ్పీటీసీ ఎన్నికల ఓటర్ల జాబితా పై వివిధ పార్టీల నాయకులతో ఎంపిడిఓ సమీక్ష సమావేశం నిర్వహించారు. ఎన్నికల షెడ్యూల్ లో భాగంగా అన్ని గ్రామ పంచాయతీలలో ఎంపీటీసీ స్థానాల వారీగా వోటర్ల జాబితా,పోలింగ్ స్టేషన్ ల జాబితా మండల పరిషద్ కార్యలయం లో ప్రచురించారు. గ్రామ పంచాయితీ లలో ప్రచురించిన జాబితాలలో అభ్యంతరములు, సలహాలు సూచనలను స్వీకరించుటకు పార్టీ నాయకులతో ఎంపిడిఓ కార్యాలయములో సమావేశం నిర్వహించారు ఈ సందర్భంగా పార్టీ నాయకుల నుండి అభ్యంతరాలను స్వీకరించారు. ఈ కార్యక్రమంలో ఎంపిడీవో చిరంజీవి వివిధ పార్టీల నాయకులు గోపిరాజిరెడ్డి,రవీందర్రావు,ఆకుల మహేష్,బర్కం మల్లేశం,నారాయణరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# పోలింగ్ కేంద్రాలపై సమీక్ష

**సూర్య, సెంటినరీ కాలనీ**



రామగిరి మండల పరిషత్ కార్యాలయంలో జెడ్పిటిసి/ ఎంపీటీసీ ఓటర్ లిస్ట్, పోలింగ్ కేంద్రాలకు సంబంధి ంచి ప్రజాప్రతినిధులతో ఎంపి డివో బద్రి శైలజరాణి సమీక్ష సమావేశం నిర్వహించారు. ఓటర్ లిస్ట్, పోలింగ్ కేంద్రాల గురించి చర్చించారు. ఈ కార్యక్రమంలో ప్రజాప్రతినిధులు రొడ్డ బాపు, కొండు లక్ష్మణ్, కండె పోషం, బోగే ప్రకాష్, సూపరిండెంట్ ఉమేష్, సీనియర్ అసిస్టెంట్ రామకృష్ణ, జూనియర్ అసిస్టెంట్ ఎండి.షరీఫ్, జూనియర్ అసిస్టెంట్ కవిత, తదితరులు పాల్గొన్నారు.

# మాల మహానాడు నాయకుల ముందస్తు అరెస్టు.

**సూర్య రామడుగు**



రామడుగు మండలం లో మాల మహానాడు నాయకులను ముందస్తుగా పోలిసులు అరెస్టు చేశారు. మాల మహానాడు రాష్ట్ర నాయకుల పిలుపు మేరకు ఎమ్మెల్యే కాంప్ ఆఫీస్ ముట్టడిలో భాగంగా ముందస్తుగా అరెస్ట్ చేశారు. రామడుగు మండల కేంద్రంలో సోమవారం తెల్లవారుజామును అరెస్టు చేశారు. ఈ సందర్భంగా ఉమ్మడి కరీంనగర్ జిల్లా మాల మహానాడు సోషల్ మీడియా కోఆర్డినేటర్ జవ్వాజ అజయ్ మాట్లాడుతూ రాజ్యాంగ బద్ధంగా వర్గీకరణ జరిగే వరకు జీవో 99 వెనక్కి తీసుకోవాలి రోస్టర్ పాయింట్లు 22నుంచి వన్ పాయింట్ కు తగ్గించాలని సవరించాలని డిమాండ్ చేశారు.. మా పోరాటం ఆపేది లేదన్నారు. ఇలాంటి అరెస్టులకు తాము భయపడేదిలేదన్నారు. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు రాజ్యాంగబద్ధంగా విభజన చేయాలని ప్రభుత్వానికి హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షులు పల్లాంటి చంద్రయ్య గ్రామ శాఖ అధ్యక్షుడు కర్ణ శీను శ్రీరాములపల్లి గ్రామ శాఖ అధ్యక్షులు గాదం మాణిక్యం పాల్గొన్నారు..

# ఎంఈఓ రంగనాథ శర్మను సన్మానించిన జగన్మోహన్ గౌడ్

**సూర్య రామడుగు**



రామడుగు మండల విద్యా శాఖ అధికారిగా ఇటీవల రంగనాథ శర్మ బాధ్యతలు చేపట్టారు.. కాగా సోమవారం రామడుగు మండల కేంద్రం లోని విద్యావనరుల కేంద్రం లో విన్నర్స్ పాఠశాల కరస్పా ండెంట్ పంజాల జగన్ మోహన్ గౌడ్ ఎంఈఓ గా బాధ్యతలు చేపట్టిన రంగనాథ శర్మను శాలువా కప్పి ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా పంజాల జగన్మోహన్ గౌడ్ మాట్లాడుతూ గతంలో పనిచేసిన అంబటి వేణు కుమార్ మండల విద్యాభివృద్ధికి కృషి చేసి మంచి పేరు తెచ్చుకున్నారని అన్నారు. రంగనాథ శర్మ కూడా మండలంలో విద్యాభివృద్ధికి తోడ్పడి మండలానికి మంచి పేరు తీసుకురావాలని అన్నారు.

# సమగ్ర వ్యవసాయ కార్మిక చట్టం అమలు చేయాలి

## - రాష్ట్ర కార్యదర్శి కొయ్యడ సృజన్ కుమార్

**సూర్య కరీంనగర్**



కేంద్ర ప్రభుత్వం సమగ్ర వ్యవసాయ కార్మిక చట్టాన్ని అమలు చేయాలని, ఉపాధి హామీ కూలీలకు 700 రూపాయల వేతనం, 200 రోజుల పని, ఇన్సూరెన్స్ సౌకర్యం, 50 ఏళ్లు నిండిన వారికి 5 వేల పెన్షన్, ఇందిరమ్మ ఇండ్లు, పేదలకు ఇండ్ల స్థలాలు కల్పించాలని బికెఎంయూ రాష్ట్ర కార్యదర్శి కొయ్యడ సృజన్ కుమార్ డిమాండ్ చేశారు. రాష్ట్రంలో రేవంత్ రెడ్డి ప్రభుత్వం వ్యవసాయ కూలీలకు వాగ్దానం చేసిన ఇందిరమ్మ భరోసా కింద 12 వేల రూపాయలు, సామాజిక పెన్షన్ 4 వేల రూపాయలు, వికలాంగులకు 6 వేల రూపాయలు ఇప్పటివరకు ఇవ్వలేదని, హామీలను వెంటనే అమలు చేయాలని ఆయన కోరారు. ఈ నిరసన కార్యక్రమంలో బోయిని అశోక్, గంటె రాజేశం, విలసాగరం అంజయ్య, కూన రవి, చందు, ఐలయ్య, రాజేందర్, లచ్చవ్వ, కనుకవ్వ తదితరులు పాల్గొన్నారు.

# మాల నాయకుల ముందస్తు అరెస్టు

**సూర్య, వీణవంక**




సోమవారం జాతీయ మాల మహానాడు ఆధ్వర్యంలో నియోజకవర్గ ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయాన్ని శాంతియుతంగా ముట్టడి కార్యక్రమం చేపట్టగా ఇందులో భాగంగా వీణవంక మాల మహానాడు మండల అధ్యక్షులు కర్నే నర్సయ్య, పోతుల సురేష్, తప్పెట రమేష్, పోతుల కిరణ్, రాజారత్నం తదితరులను పోలీసులు ముందస్తుగా అరెస్టు చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ జాతీయ మాల మహానాడు రాష్ట్ర అధ్యక్షులు పిల్లి సుధాకర్ పిలుపు మేరకు ఎస్సీ వర్గీకరణలో భాగంగా గ్రూప్ - 3 లో ఉన్న 26 కులాల మాలలకు అన్యాయం చేసే విధంగా ఉన్న జీవో 99 లో భాగమైన ఎమ్మెల్యేలను జీవో 99 పై పునరాలోచన చేసి అసెంబ్లీలో చర్చించి మాలలకు న్యాయం చేకూర్చే విధంగా చేయాలని అన్నారు.

# ఓటమి భయంతోనే కాంగ్రెస్ స్థానిక ఎన్నికలకు దూరం..

## - బిజెపి జిల్లా అధికార ప్రతినిధి మర్రిపెల్లి సత్యమ్.

**సూర్య జగిత్యాల**

స్థానిక సంస్థల ఎన్నికల్లో బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు రాకుండా బిజెపి రాష్ట్ర నాయకులు అడ్డుకుంటున్నారని కేంద్ర మంత్రులు కిషన్ రెడ్డి బండి సంజయ్ ల పై పిసిసి అధ్యక్షుడు మహేష్ కుమార్ మంత్రులు పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, పొన్నం ప్రభాకర్, వాకిటి శ్రీహరి,సీతక్క, కొండా సురేఖలు చేసిన వ్యాఖ్యలు అర్థరహితమని బిజెపి జిల్లా అధికార ప్రతినిధి మర్రిపెల్లి సత్యమ్ విమర్శించారు. గతంలో రాజశేఖర్ రెడ్డి ప్రభుత్వం ముస్లింలకు నాలుగు శాతం రిజర్వేషన్ కల్పిస్తే మతపరమైన రిజర్వేషన్లు రాజ్యాంగ విరుద్ధమని హైకోర్టు సుప్రీంకోర్టు మొట్టికాయలు వేసిన విషయాన్ని పీసీసీ అధ్యక్షుడు మంత్రులు గుర్తె రగాలని అన్నారు. ఇప్పుడు రేవంత్ సర్కార్ ముస్లింల మెప్పుకోసం బీసీల ముసుగులో 10% రిజర్వేషన్లు కల్పించి బీసీలను మోసం చేసే ప్రయత్నం చేస్తుందని బీసీల నుండి ముస్లింలను తొలగిస్తే బీసీ రిజర్వేషన్ బిల్లు పాస్ చేయించే



బాధ్యత మాదేనని కేంద్ర మంత్రులు కిషన్ రెడ్డి బండి సంజయులు హామీ ఇచ్చిన విషయాన్ని గుర్తుంచుకోవాలని అన్నారు. స్థానిక సంస్థల ఎన్నికలకు వెళితే కాంగ్రెస్ పార్టీ ఓడిపోతుందనే భయంతోనే బీసీ రిజర్వేషన్ ముసుగులో కాంగ్రెస్ దొంగ నాటకాలు ఆడుతుందని అన్నారు. కేంద్రమంత్రి బండి సంజయ్‌ని సెక్యూరిటీ లేకుండా వస్తావా అని ప్రశ్నించిన పిసిసి అధ్యక్షుడు రాష్ట్ర మంత్రులు వారి పర్యటనల సందర్భంగా బిజెపి నాయకులను ముందస్తు అరెస్టులు ఎందుకు చేస్తున్నారో సమాధానం చెప్పాలని డిమాండ్ చేశారు. బిజెపి దేవుళ్ల పేరు చెప్పుకొని ఓట్లు అడుక్కునే బిచ్చగాలని విమర్శించిన కాంగ్రెస్ నాయకులు ముస్లింల ఓట్ల కోసం ఎందుకు తహతలాడుతున్నారో సమాధానం చెప్పాలని అన్నారు.కాంగ్రెస్ ఇచ్చిన ఆరు గ్యారెంటీలు 420 హామీలను అమలు చేయనందున ప్రజాక్షేత్రంలో దోషులుగా మిగిలిపోతామనే భయంతో స్థానిక ఎన్నికలు నిర్వహించకుండా కేంద్ర ప్రభుత్వంపై బీజేపీ పార్టీపై బురదజల్లెందుకు అవాకులు చవాకులు పేల్చుతుందని ఎద్దేవా చేశారు. కాంగ్రెస్ నాయకులు, మంత్రులను సెక్యూరిటీ లేకుండా తిరగకుండా చేయడానికి యూరియా కోసం ఇబ్బందులు పడే రైతులు చాలని అన్నారు.ఈసమావేశంలో బిజెపి మండల అధ్యక్షుడు పల్లె మోహన్ రెడ్డి మాజీ అధ్యక్షుడు గంగుల కొమురెల్లి ప్రధాన కార్యదర్శి కొత్తూరి బాబు, తోడేటి గట్టయ్య, ఉపాధ్యక్షులు కోట మల్లేశం నాయకులు లతీష్ తదితరులు పాల్గొన్నారు.

## ఓటర్ జాబితా పై రాజకీయ పార్టీ నేతలతో సమావేశం.

**సూర్య సారంగాపూర్**



సారంగాపూర్ మండల పరిషత్ కార్యాలయంలో ఓటర్ జాబితాపై రాజకీయ పార్టీ ప్రతినిధులతో ఎంపీడీవో చౌదరపు గంగాధర్ సమావేశం నిర్వహించారు.
ఎంపిటిసి, జడ్పిటిసి ఎన్నికలు ఓటర్ లిస్ట్, పోలింగ్ స్టేషన్లో ప్రచురించిన దానిపై అభ్యంతరములు, సలహాల కోసం సమావేశం ను4 వహించినట్లు ఎంపీడీవో చౌడారపు గంగాధర్ తెలిపారు. ఇట్టి సమావేశంలో పర్యవేక్షకులు కృష్ణారెడ్డి,కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు కొండ్ర రామచ ంద్రారెడ్డి, ఆశాది రాజా,యూత్ కాంగ్రెస్ మండల ప్రధాన కార్యదర్శి చేకూట శేఖర్ యాదవ్,యువ నాయకులు బేర మహేష్ పాల్గొన్నారు.

## ఎమ్మెల్సీ రమణ ను కలిసిన పద్మశాలి సంఘం నాయకులు

**సూర్య,రాయికల్**



నూతనంగా ఎన్నికైన పద్మశాలి సంఘ సభ్యులు ఎమ్మెల్సీ ఎల్ రమణ ని మర్యాదపూర్వకంగా కలిసి పుష్ప గుచ్ఛం అందజేశారు. ఈ సందర్భంగా సంఘ అభివృద్ధి కోసం తమ వంతుగా కృషి చేయాలని ఎమ్మెల్సీ రమణను సంఘం నాయకులు కోరారు.ఈ కార్యక్రమ ంలో పద్మశాలి సేవా సంఘం నూతన అధ్యక్షులు భోగ రాజేషం, కోశాధికారి ఆడేపు నర్సయ్య, ఉపాధ్య క్షుడు దాసరి గంగాధర్,మాజీ అధ్యక్షులు తాటి పాములు విశ్వనాథం, యువజన సంఘం అధ్యక్షులు సామల్ల సతీష్, హనుమాన్ వాడ అధ్యక్షుడు సిరిపురం రఘు,శ్రీరాముల కిరణ్ లు పాల్గొన్నారు.

## సింగరేణి యువ బలగం ఆధ్వర్యంలో నిత్యావసర సరుకులు పంపిణీ

**సూర్య, సెంటినరీ కాలనీ**



ఆర్జీ-3 డివిజన్ ఓసిపి-1 ప్రాజెక్ట్ లో ఫిట్టర్ గా పనిచేస్తున్న కే.ఎల్.ఎన్.వి. ప్రసాద్ మనవడు చిరంజీవి అద్విత్ పుట్టినరోజును పురస్కరించుకుని నిరుపేదలకు సహాయం చేయాలని సదుద్దేశంతో సింగరేణి యువ బలగం ఆధ్వర్యంలో లద్నాపూర్ లోని నిరుపేద కుటుంబానికి నెలకు సరిపడా నిత్యావసర సరుకులను సోమవారం సాయంత్రం అందజేయడం జరిగింది. అనంతరం వారు మాట్లాడుతూ ఇట్టి కార్యక్రమం ద్వారా కష్టకాలంలో ఉన్న వారికి ఆర్థిక భారం తగ్గుతుందని, ఇలాంటి పంపిణీ సామాజిక బాధ్యతను తెలియజేస్తుందని, సమాజంలో సహకార భావన పెంచుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో సింగరేణి యువ బలగం సభ్యులు పాశం శ్రీనివాస్ రెడ్డి, వేరగోని సంతోష్,రాజశేఖర్ రెడ్డి, గంది శ్రీను, మండ సురేష్, శ్రీకాంత్ రావు,సంజీవ్ తదితరులు పాల్గొన్నారు.

## భరోసా స్వచ్ఛంద సంస్థ వారిచే శిశు మందిర్ ఆచార్యులకు సన్మానం

**సూర్య కరీంనగర్ టౌన్**



స్థానిక కరీంనగర్‌లోనే శ్రీ సరస్వతీ శిశు మందిర్ ఉన్నత పాఠశాలలో అంతర్జాతీయ అక్షరాస్యత దినోత్సవాన్ని పురస్కరించుకొని భరోసా స్వచ్ఛంద సంస్థ వారిచే ఆచార్యులకు సన్మానం చేయడం జరిగింది. అక్షరాస్యత సాధించటంలో ఉపాధ్యాయుల పాత్ర శ్రేష్ఠమైనదని భరోసా స్వచ్ఛంద కరీంనగర్ అధ్యక్షులు అక్కెనపల్లి నాగరాజు అన్నారు. ఇందులో సంస్థ సభ్యులు శివజ్యోతి, తాటిపెల్లి సతీష్, డా.నాళ్ల సత్య విద్య సాగర్ ఆచార్యులకు సన్మానం చేసారు. భరోసా స్వచ్ఛంద సంస్థ వారు అక్షరాస్యత దినోత్సవాన్ని పురస్కరించుకొని ఆచార్యులకు సన్మానం చేసినందుకు గాను సముద్రాల రాజమౌళి, డాక్టర్ చక్రవర్తుల రమణాచారి, ఇంజనీర్ కోల అన్నారెడ్డి, ఎలగందుల సత్యనారాయణ, మేచినేని దేవేందర్ రావు, రాపర్తి శ్రీనివాస్, గట్టు శ్రీనివాస్, కొత్తూరి ముకుందం, గోలి పూర్ణ చందర్, నడిపెల్లి దీన్ దయాల్ రావు, అప్పిడి వకులాదేవి, తదితరులు కృతజ్ఞతలు తెలియ చేసారు.

## సులబ్ ఆర్గనైజేషన్ సంస్థ పై ఎస్సీ, ఎస్టీ కమిషన్ కు ఫిర్యాదు

**సూర్య, సెంటినరీ కాలనీ**



సింగరేణి లో పనిచేస్తున్న సులభ్ కార్మికులకు ఈఎస్ఐ,ఈ పిఎఫ్, బోనస్ అమలు చేయాలని సింగరేణి సులభ్ వర్కర్స్ యూనియన్ ఆధ్వర్యంలో ఎస్సీ ఎస్టీ ఇంచార్జ్ కమిషనర్ నేనావత్ రాంబాబు కి యూనియన్ నాయకులు ఫిర్యాదు చేశారు. ఈ సందర్భంగా సులభ్ వర్కర్స్ యూనియన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఆకుల వెంకన్న మాట్లాడుతూ సింగరేణిలో విధులు నిర్వహిస్తున్న సులబ్ కాంట్రాక్టు కార్మికులకు బోనస్ ఈఎస్ఐ,ఈపిఎఫ్ సౌకర్యం కల్పించాలని సింగరేణి సులభ్ వర్కర్స్ యూనియన్ ( ఐ ఎఫ్ టి యు) ఆధ్వర్యంలో గత పది సంవత్సరాలుగా పోరాటాలు చేస్తున్నప్పటికీ సింగరేణి యాజమాన్యం పట్టించుకోవడం లేదని తెలిపారు. సులభ్ ఇంటర్నేషనల్ సోషల్ ఆర్గనైజేషన్ సంస్థ ఈఎస్ఐ, ఈపీఎఫ్, బోనస్ చట్టాలను ఉల్లంఘిస్తున్నారని, సులభ్ ఇంటర్నేషనల్ సోషల్ ఆర్గనైజేషన్ సంస్థలో పనిచేసే కార్మికులంతా దళిత వర్గానికి చెందిన ఎస్సి, ఎస్టి కార్మికులు మాత్రమే ఉన్నారని తెలిపారు. ఈ కార్మికుల జీవితాలతోని సులభ్ ఇంటర్నేషనల్ సోషల్ ఆర్గనైజేషన్ సంస్థ ఆటలడుకుంటుందని ఆవేదన వ్యక్తం చేశారు. ఎలాంటి హక్కులు లేకుండా పనిచేయించు కుంటుందని, సింగరేణి యాజమాన్యం గత సంవత్సరం నుండి సులభ్ కార్మికులకు ఈఎస్ఐ, ఈపీఎఫ్,బోనస్ అమలు చేస్తామని హామీ ఇచ్చినప్పటికీ నెరవేర్చడం లేదన్నారు. సులభ్ ఇంటర్నేషనల్ సోషల్ ఆర్గనైజర్ సంస్థ స్వచ్ఛంద సంస్థ పేరు తో దోపిడికి పాల్పడుతుందని, రక్షణ కొరకు హైకోర్టుకు ఆశ్రయిస్తుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో సింగరేణి సులభ్ వర్కర్స్ యూనియన్( ఐఎఫ్టీయూ)రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ డి.బ్రహ్మానందం, రాష్ట్ర నాయకులు ఎన్. సంజీవ్, తదితరులు పాల్గొన్నారు.

## ప్రియ మిల్క్ పార్లర్‌ను ప్రారంభించిన గంగాడి కృష్ణారెడ్డి

**సూర్య, వీణవంక**



వీణవంక మండల కేంద్రంలో సోమవారం ప్రియ మిల్క్ పార్లర్‌ను బిజెపి జిల్లా అధ్యక్షుడు గంగాడి కృష్ణారెడ్డి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామీణ ప్రాంతాలలో ప్రజలకు పాలతో తయారైన ప్రొడక్ట్స్ అందుబాటులోకి తీసుకోవాలనే ఆలోచన మంచిదని, గత 20 సంవత్సరాల నుంచి కరీంనగర్ ఉమ్మడి జిల్లాలలో సేవాలాందిస్తూ ప్రియా మిల్క్ పార్లర్ వాళ్ళు ఇంకా ఇలాంటి సంస్థలు ప్రతి పల్లెల్లో విస్తరించాలని మనసారా కోరుకుంటున్నానని అన్నారు. ఈ కార్యక్రమంలో వీణవంక గ్రామ మాజీ సర్పంచ్ నీల కుమార స్వామి, ప్రియా సేల్స్ మేనేజర్ డైరెక్టర్ నర్సింగారావు, మాజీ జెడ్పిటిసి దాసరపు ప్రభాకర్, నర్సింగాపూర్ మాజీ సింగిల్ విండో అధ్యక్షులు గంగాడి తిరుపతి రెడ్డి, జిల్లా కార్యదర్శి నరసింహ రాజు, బిజెపి మాజీ మండల అధ్యక్షులు రామిడి ఆదిరెడ్డి, మదన్ మోహన్ రెడ్డి, రవీందర్, కొమురయ్య, వెంకటేష్, వినోద్, శ్రీనివాస్ రెడ్డి, గ్రామ ప్రజలు, నాయకులు పాల్గొన్నారు.

## దివ్యాంగ విద్యార్థులకు ఉచిత నిర్ధారణ పరీక్షలు

**సూర్య, హుజురాబాద్**

హుజురాబాద్ పట్టణంలోని జిల్లా పరిషత్ సెకండరి బాలుర పాఠశాల ఆవరణలో సోమవారం జిల్లా విద్యాశాఖ, అలీమ్ కో ల సంయుక్త ఆధ్వర్యంలో హుజురాబాద్, జమ్మికుంట, వీణవంక, ఇల్లంతకుంట, సైదాపూర్, శంకరపట్నం మండలంలోని దివ్యాంగుల పిల్లలకు నిర్ధారణ పరీక్షలు జరిపారు. ఈ శిబిరంలో హుజురాబాద్ బస్తీ దవాఖాన డాక్టర్ జరీనా, జిల్లా సమగ్ర శిక్ష ఐఈ కో ఆర్డినేటర్ ఆంజనేయులు, హుజురాబాద్ మండల విద్యాధికారి భూపతి శ్రీనివాస్‌లు పాల్గొని 6 మండలాలకు చెందిన 94 మంది దివ్యాంగులైన పిల్లలకు చికిత్సలు నిర్వహించారు. ప్రత్యేక అవసరాలు ఉన్న పిల్లలకు పరీక్షలు నిర్వహించడమే కాకుండా వారికి అవసరమైన కృత్రిమ పరికరాలను అందించే కార్యక్రమం త్వరలో జరుగుతుందని తెలియజేశారు. ఈ ఉచిత నిర్ధారణ శిబిరంలో 6 మండలాల ఇంక్లూజివ్ రిసోర్స్ పర్సన్స్ బొంగుని వెంకటేష్, రావుల స్వాతి, సదయ్య, రాజ్ కుమార్, సీఆర్పీలు గూండా రాజిరెడ్డి, రవిబాబు తదితరులు పాల్గొన్నారు.

## రాజస్థాన్ లో ఐఎఫ్ డబ్ల్యూజే జాతీయ సమావేశాలు విజయవంతం చేయాలి

### - జాతీయ కౌన్సిల్ సభ్యులు బాపురావు

**సూర్య, హుజురాబాద్**



ఈనెల 11, 12, 13 వ తేదిలలో రాజస్థాన్ లోని జోధ్ పూర్ లో జరిగే ఐఎఫ్ డబ్ల్యూజే జాతీయ సమావేశాలను విజయవంతం చేయాలని టిడబ్ల్యూ జేఎఫ్ జిల్లా కార్యదర్శి, జాతీయ కార్యవర్గ సభ్యులు కుడుతాడు బాపురావు అన్నారు. ఈ జాతీయ సమావేశాలకు దేశవ్యాప్తంగా 500 మంది ప్రతిని ధులు హాజరవుతారని, ఈ సమావేశాల్లో భాగంగా " డిజిటల్ యుగంలో జర్నలిజం - మారుతున్న పరిస్థితులు - సవాళ్ళు " అన్న అంశంతో పాటు, " బ్లాక్ మెయిలింగ్ - ఎల్లో జర్నలిజం - తీవ్రమైన ఆందోళన ", " జర్నలిస్టుల రక్షణ - మీడియా యాజమాన్యాలు, ప్రభుత్వాల పాత్ర ", " జర్నలిస్టుల విశ్వసనీయత - పత్రికల సామాజిక బాధ్యత " తదితర అంశాలపై, జర్నలిస్టుల సంక్షేమం, సమస్యల పై సమావేశాల్లో చర్చించడం జరుగుతుందని, ముఖ్యంగా జర్నలిస్టుల రక్షణ చట్టం, సీనియర్ జర్నలిస్టులకు జాతీయ పెన్షన్ స్కీం, జర్నలిస్టుల వేజ్ బోర్డు, రద్దయిన రైల్వే రాయితీ, పాసుల పునరుద్ధరణ తదితర అంశాల పై చర్చించి భవిష్యత్ కార్యాచరణ రూపొందిస్తారని అన్నారు.

## ఫీడర్లకు 100% మ్యాపింగ్ పూర్తి చేయాలని సూచనలు

### - పర్యవేక్షక ఇంజనీర్ మేక రమేష్ బాబు

**సూర్య కరీంనగర్ టౌన్**

కరీంనగర్ సర్కిల్ సమావేశ మందిరంలో సోమవారం జరిగిన జిల్లా మీటింగ్‌లో పర్యవేక్షక ఇంజనీర్ మేక రమేష్ బాబు సూచనలు చేశారు. డీటీఆర్‌లు, ఫీడర్లకు 100% మ్యాపింగ్ చేయాలని, బంచుడు ఫీడర్ల బ్రేకర్ల పనులను త్వరగా పూర్తి చేయాలని ఆదేశించారు. సోలార్ పవర్ ప్లాంట్ అప్లికేషన్‌ల ఇన్స్పెక్షన్ త్వరగా పూర్తి చేసి, ఆగిపోయిన లేదా కాలిపోయిన మీటర్లను వెంటనే మార్చాలని %ూజు%లకు ఆదేశాలు జారీ చేశారు.ఈ సమావేశంలో డిఈలు కె.ఉపేందర్, జంపాల రాజం, ఎం.తిరుపతి, పి.చంద్రమౌళి, ఎస్ఏఓ రాజేంద్రప్రసాద్, ఏడీలు, ఏఈలు, సబ్ ఇంజనీర్లు తదితరులు పాల్గొన్నారు.



# 54వ జోనల్ పోటీలకు ముస్తాబవుతున్న మైన్స్ రెస్క్యూ స్టేషన్

## - పనులు పరిశీలించిన జీఎంలు

**సూర్య, సెంటినరీ కాలనీ**

సింగరేణి సంస్థలో ఈ నెల 10వ తేదీ నుంచి 54వ జోనల్ మైన్స్ రెస్క్యూ పోటీలు జరగనున్నాయి. ఆర్జీ–2 డివిజన్ 8వ కాలనీ లోని మైన్స్ రెస్క్యూ స్టేషన్ లో ఈ పోటీలు నిర్వహిస్తారు. ఈ పోటీలు సిఅండ్ఎండి నూనావత్ బలరాం నాయక్ ఆదేశాలతో డైరెక్టర్లు ఎల్.వి.సూర్యనారాయణ (ఆపరేషన్స్), కొప్పుల వెంకటేశ్వర్లు(ప్లానింగ్ అండ్ ప్రాజెక్ట్స్), గౌతం పొట్రూ(పా), మోకాళ్ళ తిరుమలరావు (ఈఅండ్ఎం), డిజిఎంఎస్ ఆధ్వర్యంలో నిర్వహించనున్నారు. పోటీలకు రెస్క్యూ స్టేషన్ ముస్తాబవుతోంది. ఈ పోటీలలో 6 పురుషుల, మహిళా రెస్క్యూ జట్లు పాల్గొంటాయి. 10వ తేదీన ఉదయం ఈ పోటీలను ప్రారంభిస్తారు. జిడికె–7 ఎల్ఈపి గనిలో రెస్క్యూ పోటీలు నిర్వహిస్తారు. సుమారు 20 మంది డిజిఎంఎస్ అధికారులు జట్ల పనితీరును పర్యవేక్షించి, మూల్యాంకనం చేస్తారు. 11వ తేదీన సాయంత్రం 4:00 గంటలకు ముగింపు ఫంక్షన్ జరుగుతుంది. ఈ సందర్భంగా విజేత జట్లకు బహుమతులను ప్రదానం చేస్తారు. ఈ సందర్భంగా సేఫ్టీ జీఎం చింతల శ్రీనివాస్, రెస్క్యూ జీఎం కాంరెడ్డి శ్రీనివాస్ రెడ్డి, ఆర్జీ–2 జీఎం బండి వెంకటయ్య, రామగుండం రీజియన్ సేఫ్టీ జీఎం సుంకరి మధుసూదన్, రెస్క్యూ సూపరిండెంట్ గంట రాజేందర్ రెడ్డి పనులను పర్యవేక్షిస్తున్నారు.











## పని భారం తగ్గించాలని ఏఎన్ఎం ల నిరసన

**సూర్య, హుజురాబాద్ రూరల్**



హుజురాబాద్ మండలం చెల్పూర్ లోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రం ఎదుట సోమవారం ఏఎన్ఎంలు పని ఒత్తిడి తగ్గించాలంటూ ధర్నా చేపట్టారు. ఈ సందర్భంగా వారు పి.హెచ్.సి వైద్యాధికారి డాక్టర్ మధుకర్ కు వినతి పత్రం అందజేశారు. అనంతరం వారు మాట్లాడుతూ అనవసర టార్గెట్లు ఇచ్చి ఒత్తిడి చేయవద్దని అన్నారు. 32 రకాల మొబైల్ యాప్ లలో ఆన్ లైన్ డేటా ను పొందుపరచడం సాధ్యం కాదని, తలకు మించిన భారం అవుతుందని ఆవేదన వ్యక్తం చేశారు. పలు రకాల ఆన్ లైన్ డాటా ఎంట్రీలతో ఏఎన్ఎంలలా కాకుండా కంప్యూటర్ ఆపరేటర్లగా పని చేయాల్సి వస్తుందని అన్నారు. అలాగే లేని గర్భిణీ స్త్రీల వివరాలను కూడా నమోదు చేయాలని టార్గెట్లు ఇస్తూ ఒత్తిడికి గురి చేస్తున్నారని అన్నారు. ఇచ్చిన రిపోర్టులనే పదేపదే ఇవ్వాల్సి వస్తుందని, కొన్ని యాప్ లలో ఓటీపీ వివరాలు పొందుపరిచేందుకు తక్కువ సమయం కేటాయించడంతో మరింత ఒత్తిడి పెరుగుతుందన్నారు. కొందరు ప్రజలు ఓటిపి చెప్పేందుకు నిరాకరిస్తుండడంతో టార్గెట్లు పూర్తికాక పనిచేసిన చేయనట్లుగా ఉన్నతాధికారులు భావిస్తున్నారని వాపోయారు. ప్రజల ఆరోగ్యాన్ని కాపాడే ఏఎన్ఎమ్ ల ఆరోగ్యాలు ప్రమాదంలో పడే పరిస్థితి దాపురించిందని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో ఏఎన్ఎంలు వజ్ర, కరుణ, జీనత్, జయ, శోభ తదితరులు పాల్గొన్నారు.

## ఆర్చరీ ప్రపంచ విజేత చికితను అభినందించిన సీఎం

**సూర్య, ఎలిగేడు**




పెద్దపల్లి జిల్లా ఎలిగేడు మండలం సుల్తాన్ పూర్ కు చెందిన ప్రపంచ విజేత తానిపర్తి చికితను సోమవారం హైదరాబాద్ జూబ్లీహిల్స్ లోని తన నివాసంలో రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అభినందించారు. కెనడాలో జరిగిన మహిళ ఆర్చరీ 20 25 యూత్ వరల్డ్ ఛాంపియన్ షిప్ పోటీలో విజయం సాధించి బంగారు పతకంతో భారత తొలి యువ మహిళగా చరిత్ర సృష్టించింది. ఈ సందర్భంగా చికితను సీఎం రేవంత్ రెడ్డి శాలువాతో సన్మానించి మెమెంటోను అందజేశారు. ఒలంపిక్స్ లో పతకం సాధించేలా ప్రభుత్వం తరపున పూర్తి శిక్షణ అందించేందుకు సహకరిస్తామని హామీ ఇవ్వడంతో చికిత, కుటుంబ సభ్యులు సీఎంకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో పెద్దపల్లి ఎమ్మెల్యే చింతకుంట విజయ రమణారావు,ఎమ్మెల్సీ భాను ప్రసాదరావు, స్పోర్ట్స్ అథారిటీ చైర్మన్ శివసేన రెడ్డి, కరీంనగర్ పార్లమెంట్ ఇంచార్జ్ వెలిచాల రాజేందర్ రావు సుల్తానాపూర్ మాజీ సర్పంచ్ అర్షనపల్లి వెంకటేశ్వర్లురావు, కొండ తిరుపతి గౌడ్, పలువురు కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు ఉన్నారు.

## తమ భూమిని తమకు కేటాయించాలంటున్న వారసుని కుటుంబ సభ్యులు

**- సంబంధిత అధికారులపై చర్యలు తీసుకోవాలి**

**సూర్య, ముస్తాబాద్**



స్వాతంత్ర్య సమరయోధుల త్యాగాల వల్లే నేడు మనం స్వేచ్ఛగా జీవిస్తున్నాం. అలాంటి సమరయోధుల త్యాగాలను స్మరించుకుంటూ వారిని గౌరవించవలసిన బాధ్యత నేటి తరంపై ఉంది. కొంతమంది అధికారులు గౌరవించడం అటుంచి వారి గౌరవాన్ని విస్మరించిన సంఘటన ముస్తాబాద్ మండలంలో చోటుచేసుకుంది. ముస్తాబాద్ మండలానికి చెందిన ఓ సమరయోధు నికి ప్రభుత్వం ఇచ్చిన భూమికి వారి కుటుంబ సభ్యులకు తెలియకుండా ఎన్ఓసి లేకుండా ఇతరుల పేరు మీదికి భూమి మార్పిడి అయ్యింది.అప్పటి పట్వారి,గిరిద్వారు కేవలం మామూల్లో కోసం ఉద్దేశపూర్వ కంగా ఆ భూమిని ఇతరులకు పట్టా భూమిగా మార్చారన్నారు.పట్టా చేసుకున్న సదరు వ్యక్తి రైతుబంధు తో పాటు రైతు రుణమాఫీని ఆ భూమి పై పొందాడు.ఆ కాలంనాటి పట్వారి,గిరిద్వారుపై,అక్రమ పట్ట చేసుకొని రైతుబంధు రైతు రుణమాఫీ తీసుకున్న వ్యక్తులపై చట్టాపరమైన చర్యలు తీసుకొని డబ్బులను రికవరీ చేయాలన్నారు.తమకు తెలియకుండా అన్యకాం తమైన భూమిని ప్రభుత్వం తీసుకోకుండా తమకు పట్టా చేసి న్యాయం చేయాలని సమరయోధు కుటుంబ సభ్యులు వారసులు కోరుతున్నారు.

## జి.ఓ. 3 డిఎ బకాయిలు విడుదల చేయాలి.

**- స్టేట్ టీచర్స్ యూనియన్ జిల్లా అధ్యక్షులు మొగిలి లక్ష్మణ్**

**సూర్య, కోనరావుపేట**

కోనరావుపేట మండలంలోని మామిడిపల్లి జడ్పీ హైస్కూల్లో స్టేట్ టీచర్స్ యూనియన్ మండల కమిటీ ఎన్నికలు స్టేట్ టీచర్స్ యూనియన్ జిల్లా అధ్యక్షులు మొగిలి లక్ష్మణ్ ఆధ్వర్యంలో సోమవారం నిర్వహించారు. ఈ ఎన్నికల్లో మండల అధ్యక్షుడిగా బి. రవి, ప్రధాన కార్యదర్శిగా శ్రీకాంత్, కోశాధికారిగా చంద్రశేఖర్,ఆర్థిక శాఖ సభ్యులుగా శ్రీనివాస్, రజిత, మండల ఉపాధ్యక్షులుగా గంగాధర్, మండల మహిళ ఉపాధ్యక్షులుగా శారద, అపర్ణ, జిల్లా కార్యదర్శులుగా రవి, రమాకాంత్,, మండల కార్యదర్శులుగా శ్యామ్, జి. శేఖర్, ప్రవేశిక, సమీన బాపు లను ఎన్నుకున్నారు. ఎన్నికల ప్రక్రియను జిల్లా అధ్యక్షుడు మొగిలి లక్ష్మణ్, ప్రధాన కార్యదర్శి రేవోజు సదానందం నిర్వహించారు.ఈ సందర్భంగా జిల్లా నాయకులు మాట్లాడుతూ ..ఉపాధ్యాయుల సమస్యల పరిష్కారానికి కట్టుబడి ఉన్నామని, జి.ఓ. నంబర్ 3 డిఏ బకాయిలను ప్రభుత్వం వెంటనే విడుదల చేయాలని, పెండింగ్‌లో ఉన్న పి.ఆర్.సి నివేదికను అమలు చేయాలని డిమాండ్ చేశారు.



## పోలీసులు అదుపులో మాల మహానాడు నాయకులు

**సూర్య, హుజురాబాద్**



తమకు జరుగుతున్న అన్యాయాలను నిరసిస్తూ ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయాల ముట్టడి మాల మహానాడు పిలుపునిచ్చిన నేపథ్యంలో సోమవారం హుజురాబాద్ ప్రాంతానికి చెందిన మాల మహానాడు నాయకులను పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ జీవో నెంబర్ 99 రోస్టర్ పాయింట్ విధానం వల్ల ఎస్సీ లలో మూడవ గ్రూప్ గా ఉన్న 26 మాల, ఉపకులాలకు అన్యాయం జరుగుతుంద న్నారు. దీని నివారణ కోసం తెలంగాణ మాల మహానాడు రాష్ట్ర కమిటీ ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయాలు ముట్టడి, ధర్నాకు పిలుపునిచ్చిందని అన్నారు. మాల మహానాడు ఆందోళన కార్యక్రమాలను భగ్నం చేయడానికి పోలీసులు తమను అర్ధరాత్రి అదుపులోకి తీసుకున్నారని అన్నారు. పోలీసుల అదుపులో ఉన్న వారిలో మాల మహానాడు రాష్ట్ర కార్యదర్శి పసుల స్వామి, హుజురాబాద్ నియోజకవర్గం ఇంచార్జి జూపాక శ్రీనివాస్, మండల అధ్యక్షుడు నీరటి రమేష్ కుమార్, నాయకులు ముక్క రమేష్, తొగరు సంపత్, కోడం నర్సింగ్, జూపాక నర్సింగ్, ముక్క రఘుపతి, గద్దల జయరాజ్ తదితరులు ఉన్నారు. కాగా వారిని సొంత పూచికత్తుపై సాయంత్రం విడుదల చేశారు.

## కాంగ్రెస్ నాయకుడి పరామర్శించిన ఐఎన్టీయూసీ నాయకులు

**సూర్య, సెంటినరీ కాలనీ**



సింగరేణి సంస్థ ఆర్జీ–3 డివిజన్ ఐఎన్టీయూసీ రెసిడెన్షియల్ కమిటీ మెంబర్, సీనియర్ కాంగ్రెస్ నాయకులు సత్రం సమ్మయ్య తల్లి లక్ష్మీ మృతి చెందగా వారిని ఆర్జీ–3 ఐఎన్టీయూసీ వైస్ ప్రెసిడెంట్ కోట రవీందర్ రెడ్డి పరామర్శించారు. చిత్రపటానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో సెంట్రల్ కమిటీ నాయకులు ఎల్లంకి రామారావు, ఉయ్యాల కుమార్, మద్దె రాజకుమార్, గిరివేని కొమురయ్య, అసిస్టెంట్ బ్రాంచ్ సెక్రటరీ సందేల కుమార్, రెసిడెన్షియల్ కమిటీ మెంబర్స్ బత్తుల రమేష్, బుద్ది సదానందం, మర్రి ఓదెలు, ఫిట్ సెక్రటరీలు రామిండ్ల మనోహార్, కనపర్తి నరసింహాచారి, అసిస్టెంట్ సెక్రటరీ దుండే రాజేందర్, తదితరులు పాల్గొన్నారు

## ఉత్తమ ఉపాధ్యాయులు తిరుపతి రెడ్డి ని సన్మానించిన కలెక్టర్

**సూర్య, సెంటినరీ కాలనీ**



పెద్దపల్లి జిల్లా కేంద్రంలో జరిగిన ఉపాధ్యాయ దినోత్సవ వేడుకలు–2025 లలో ఉత్తమ ఉపాధ్యాయులు గా ఎన్నికైన కృష్ణవేణి టాలెంట్ స్కూల్, హిల్–పోర్ట్ హై స్కూల్, సాయి ప్రగతి విద్యానికేతన్ పాఠశాలల కరస్పాండెంట్ చందుపట్ల తిరుపతి రెడ్డి ని పెద్దపల్లి జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష, జిల్లా విద్యాధికారి మాధవి శాలువాతో సత్కరించి, మెమెంటో అందించారు. జిల్లా స్థాయిలో ఉత్తమ ఉపాధ్యాయునిగా చందుపట్ల తిరుపతి రెడ్డి ఎన్నిక పట్ల పాఠశాల ప్రిన్సిపాల్ బర్ల శ్రీనివాస్, డైరెక్టర్స్ శ్రీధర్ బాబు, రంజిత్ రెడ్డి, ఉపాధ్యాయిని, ఉపాధ్యాయులు, విద్యార్థిని, విద్యార్థులు హర్షం వ్యక్తం చేశారు.

## ఫిజియోథెరపీ అనేది ఔషధం లేకుండా ఆరోగ్యానికి దారి చూపే మార్గం

**- లయన్ డాక్టర్ శరణ్య యాదవ్**

**సూర్య, సెంటినరీ కాలనీ**



ప్రపంచ ఫిజియోథెరపీ దినోత్సవం సందర్భంగా ప్రకృతి వైద్య నిపుణురాలు, లయన్స్ క్లబ్ అడ్మినిస్ట్రేటర్ డాక్టర్ శరణ్య యాదవ్ అవగాహన కల్పిస్తూ , మెళకువలను వివరించారు. చిన్న పిల్లలకు ఉచితంగా ఫిజియోథెరపీ చేయడం జరిగింది. అనంతరం డాక్టర్ శరణ్య యాదవ్ మాట్లాడుతూ ఫిజియోథెరపీ అంటే కేవలం వ్యాయామం కాదని, ఇది మన శరీరానికి కదలికను, ఆరోగ్యాన్ని తిరిగి ఇస్తుందన్నారు. క్రీడాకారుల గాయాల నుంచి కోలుకోవడానికి, పెద్దవారు మళ్లీ నడవడానికి, సాధారణ వ్యక్తులు నొప్పులు తగ్గించుకోవడానికి ప్రతి ఒక్కరికీ ఫిజియోథెరపీ ఉపయోగపడుతుంద న్నారు. ఇప్పటి కాలంలో కూర్చునే జీవనశైలి, ఒత్తిడి, వ్యాయామం లేకపోవ డం వల్ల ఆరోగ్య సమస్యలు పెరుగుతున్నాయన్నారు. వీటిని నివారించ డానికి ఫిజియోథెరపీ మనకు సహాయం చేస్తుందని, మనమందరం ఫిజియోథెరపీ ప్రాముఖ్యతను తెలుసుకొని ఆరోగ్యంగా, చురుకుగా ఉండాలని కోరారు.

# 22వ తేదీ నుంచి శ్రీ భద్రకాళీ ఆలయంలో శరన్నవరాత్రి ఉత్సవాలు

## - భద్రకాళి ఆలయ అర్చకులు డాక్టర్ సముద్రాల విజయ సారథి

**సూర్య, సెంటినరీ కాలనీ**

సింగరేణి సంస్థ ఆర్జీ–3 డివిజన్ ఓసీపీ–1 ప్రాజెక్ట్ ఫేస్–2 లోని శ్రీ భద్రకాళి ఆలయంలో దసరా శరన్నవరాత్రి ఉత్సవాలను ఈ నెల 22వ తేదీ నుంచి అక్టోబర్ 02వ తేదీ వరకు ఆలయ కమిటీ ఆధ్వర్యంలో నిర్వహించనున్నట్లు శ్రీ భద్రకాళి ఆలయ ప్రధాన అర్చకులు డాక్టర్ సముద్రాల విజయసారథి ఒక ప్రకటనలో తెలిపారు. శరన్నవరాత్రుల ఉత్సవాల్లో భాగంగా అమ్మవారు 11 రోజులపాటు 11 అవతారాల్లో భక్తులకు దర్శనమిస్తారని తెలిపారు. 22వ తేదీన



ఆశ్వీయుజ శుద్ధ పాడ్యమి అమ్మవారు శ్రీ బాలా త్రిపుర సుందరీ దేవి అలంకారంతో దసరా ఉత్సవాలు ప్రారంభమవుతాయని తెలిపారు. 23న శ్రీ గాయత్రీ దేవి, 24న శ్రీ అన్నపూర్ణాదేవి, 25న శ్రీ కాత్యాయనిదేవి, 26న శ్రీ మహాలక్ష్మీదేవి, 27న శ్రీ లలితా త్రిపుర సుందరీ దేవి, 28న శ్రీ మహా చండీ దేవి, 29న మూలా నక్షత్రం రోజున శ్రీ సరస్వతీ దేవి, 30న శ్రీ దుర్గాదేవి, అక్టోబర్ 1న శ్రీ మహిషాసురమర్దినీ దేవి, అక్టోబర్ 2న విజయదశమి రోజున శ్రీ రాజరాజేశ్వరి దేవి అలంకారంలో అమ్మవారు దర్శనమిస్తారని వివరించారు. ప్రతి ఏడు లాగానే నిత్య హెూమం, ప్రత్యేక పూజలు, అర్చనలు ఘనంగా జరిగే ఈ ఉత్సవాలలో భక్తులు పాల్గొని శ్రీ భద్రకాళిని దర్శించి, అమ్మవారి కృపకు పాత్రులు కాగలరని తెలిపారు.

## రాష్ట్రస్థాయి కుంగ్ - ఫూ,కరాటే పోటీల్లో విద్యార్థుల ప్రతిభ

**సూర్య, ధర్మారం**

కరీంనగర్ జిల్లాకేంద్రంలోని రెవెన్యూ గార్డెన్స్‌లో ఆదివారం నాడు బ్రూస్ మార్షల్ ఆర్ట్స్ అకాడమీ, ఇంటర్ నేషనల్ షావోలిన్ కుంగ్ ఫూ అకాడమీ ఆధ్వర్యంలో నిర్వహించిన 3 వ రాష్ట్రస్థాయి కుంగ్ ఫూ,కరాటే పోటీల్లో ధర్మారం మండలంలోనిబొట్లవనపర్తి కి చెందిన డ్రాగన్ స్వార్డ్ కుంగ్ ఫూ అకాడమీ విద్యార్థులు పలు విభాగాల్లో రాణించి పథకాలు సాధించినట్లు డ్రాగన్ స్వార్డ్ కుంగ్ ఫూ అకాడమి మాస్టర్ లింగంపల్లి రమేష్ తెలిపారు.అల్ కలర్ బెల్ట్ అండర్ 10 కటాస్ విభాగంలో పసుపునూటి జయ్ గోల్డ్ మెడల్, అండర్ 12 కటాస్ విభాగం లో పసుపునూటి అద్విక్ గోల్డ్ మెడల్,బాలికల అండర్ 9 కటాస్ విభాగం లో జల్ల అర్పిత గోల్డ్ మెడల్ సాధించారు.విద్యార్థులను డ్రాగన్ స్వార్డ్ కుంగ్ ఫూ అకాడమీ ఫౌండర్ %oc% గ్రాండ్ మాస్టర్ రాజమల్లు,ప్రెసిడెంట్ రాజేందర్,జనరల్ సెక్రటరీ కస్తూరి ప్రవీణ్,సీనియర్ మాస్టర్లు చందు,వెంకటస్వామి అభినందించారు.

## వ్యవసాయ విస్తీర్ణ అధికారి మృతికి నిరసన

**సూర్య, జగిత్యాల టౌన్**

కామారెడ్డి జిల్లా దోంగ్లి క్లస్టర్ లో వ్యవసాయ విస్తీర్ణ అధికారిగా విధులు నిర్వహి స్తున్న బస్వ రాజు అధిక పని భారం వలన సెప్టెంబర్ 5 న గుండె పోటు తో మరణించారు. బస్వ రాజుకి తన క్లస్టర్ తో పాటు అదనపు క్లస్టర్ బాధ్యతలు ఉండడం , అలాగే పంటల నష్ట సర్వే ను వేగవంతంగా చేయమనడం , పని ఒత్తిడి పై అతని వివరణ కనీసం వినకుండా షోకాసు నోటీస్ ఇవ్వడం వలన తీవ్ర ఒత్తిడి కి , మానసికంగా కృంగి పోవడం వలన గుండె పోటు వచ్చి మృతి చెందాడు. దీనికి నిరసన గా అన్ని జిల్లా ల లో వ్యవసాయ విస్తరణ అధికారులు సోమవారం నిరసన కార్యక్రమాలు నిర్వహించి జిల్లా వ్యవసాయ అధికారులకు వినతి పత్రాలు ఇవ్వడం జరిగింది. జగిత్యాల జిల్లా లో టిఏఈఏ తిరుపతి నాయక్, టిఏవోలు షాహిద్ అలీ, శ్రీనివాస్, ఎంఏవోల తో కలిసి జిల్లా వ్యవసాయ అధికారికి వినతి పత్రం అందజేసి , తదుపరి కలెక్టరేట్ ప్రాంగణం లో నిరసన వ్యక్తం చేయడం జరిగింది. ఈ కార్యక్రమం లో జిల్లా వ్యవసాయ విస్తరణ అధికారులు సురేందర్ నాయక్, శ్రీనివాస్, భూమేశ్వర్, ఫిరదోస్, శేఖర్, రాజ్, ప్రశాంత్ ,పాల్గొన్నారు.

## జాతీయ ఉత్తమ ఉపాధ్యాయ దినోత్సవ వేడుకలు

**సూర్య, బీర్పూర్**

బీర్పూర్ మండలంలో జాతీయ ఉత్తమ ఉపాధ్యాయ దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించ బడ్డాయి. ఈ సందర్భంగా మండల స్థాయి ఉత్తమ ఉపాధ్యాయ పురస్కార ప్రధానోత్సవం జరిగింది.ఈ కార్యక్రమంలో ఎంపీడీవో భీమేష్, డిప్యూటీ తహసీల్దార్ శ్రీనివాస్, సబ్ ఇన్స్పెక్టర్ ఆఫ్ పోలీస్ రాజు, మండల గెజిటెడ్ ప్రధానోపాధ్యాయులు భాస్కర్ రెడ్డి, శ్రీనివాస్ రెడ్డి, సత్యరాజ్, ఎంఈఓ నాగభూషణం పాల్గొన్నారు.రాష్ట్ర స్థాయి, జిల్లా స్థాయి, మండల స్థాయి అవార్డు గ్రహీత ఉపాధ్యాయులను మేమెంటో, సర్టిఫికెట్, శాలువాతో సన్మానించారు. మండలంలోని ఉన్నత, ప్రాథమి కోన్నత ప్రాథమిక పాఠశాలల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు ఉత్సాహంగా పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

## ఉత్తమ ఉపాధ్యాయులకు సన్మానం

**సూర్య, సారంగాపూర్**

సర్వేపల్లి రాధాకృష్ణన్ జయంతి సందర్భంగా జాతీయ విద్యా దినోత్సవ మును పురస్కరించుకొని సారంగాపూర్ మండల కేంద్రంలో ఉత్తమ ఉపాధ్యాయని ఉపాధ్యాయులకు ఎంపికైన 24 మందిని ఎంపీడీవో చౌడారపు గంగాధర్, మండల విద్యాధికారి కిషోర్ సన్మాని చారు. ఈ సందర్భంగా ఎంపీడీవో గంగాధర్ మాట్లాడుతూ గురువు విద్యార్థులకు పాఠాలు చెప్పడమే కాకుండా మంచి మనిషిగా ఎదగడానికి మార్గదర్శకుడని పిల్లలను సమాజంలో ఒక మంచి స్థానంలో నిలబెట్టేది గురువు మాత్రమేనని పేర్కొన్నారు. ఉపాధ్యాయులను గౌరవించడం అంటే జ్ఞానాన్ని విద్యను గౌరవించడమేనని అన్నారు.

## తెలంగాణ ముదిరాజ్ పోరాట సమితి ఎన్నిక.

### - మండల అధ్యక్షుడి చెరుకు సంజీవ్ నియామకం.

### - నియామక పత్రాన్ని అందజేసిన జిల్లా అధ్యక్షులు కునచ్చుల మహేందర్

**సూర్య, చిగురుమామిడి**

చిగురుమామిడి మండల అధ్యక్షులుగా మండల కేంద్రానికి చెందిన చెరుకు సంజవ్ ముదిరాజ్ ను నియమిస్తూ సోమవారం ఉత్తర్వులను అందజేసినట్లు ఆ సంఘం జిల్లా అధ్యక్షులు కునచ్చుల మహేందర్ తెలిపారు.చిగురుమామి డి మండలం చిన్న ముల్కనూర్ గ్రామంలోని శ్రీపెద్దమ్మ తల్లి ఆలయంలో జరిగిన సమావేశానికి జిల్లా అధ్యక్షులు కూనచ్చుల మహేందర్ ముదిరాజ్, రాష్ట్ర జిల్లా ప్రధాన కార్యదర్శి కీసర సంపత్ ముదిరాజ్,రాష్ట్ర కార్యవర్గ సభ్యులు జనవేని శ్రీనివాస్ ముదిరాజ్,జిల్లా కార్యవర్గం హాజరై పద్మనాయక కళ్యాణ మండపం లో ఈనెల 10న జరిగే ముదిరాజ్ ఆత్మీయ సమ్మేళనం పోస్టర్ లను ఆవిష్కరించారు.అనంతరం మండల అధ్యక్షులుగా నియామక మైన చెరుకు సంజీవ్ మాట్లాడుతూ ముదిరాజుల హక్కులు సాధించే దిశగా తన వంతు ఈ తెలంగాణ ముదిరాజ్ పోరాట సమితి ద్వారా ముందుకు తీసుకెళ్తానని హామీ ఇచ్చారు.ఈ కార్యక్రమంలో జిల్లా ఉపాధ్యక్షులు పురం రాజేశం ముదిరాజ్ వ్యవసాయ మార్కెట్ మాజీ చైర్మన్ చొప్పదండి, జిల్లా కార్యదర్శి బాలంకి మల్లేష్ ముదిరాజ్, జిల్లా అధికార ప్రతినిధి పిల్లి రవీందర్ ముదిరాజ్, తాళ్ల శేఖర్ ముదిరాజ్, హుస్నాబాద్ నియోజకవర్గ ఇన్చార్జి రమేష్ ముదిరాజ్, సంఘాల అధ్యక్షులు చిరంజీవి ముదిరాజ్ గూళ్ల కనకయ్య ముదిరాజ్, ఇంద్రా నారాయణ ముదిరాజ్, జెట్టి తిరుపతి ముదిరాజ్, మండల అధ్యక్షులు పెసరి రాజేష్ ముదిరాజ్,ఇందుర్తి సెక్రెటరీ కోన ముత్య ముదిరాజ్ కోన కృష్ణంరాజు ముదిరాజ్ సీనియర్ నాయకులు భీమర లక్ష్మణ్ ముదిరాజ్, మధుకర్ ముదిరాజ్,కాంగ్రెస్ నాయకులు పిల్లి కొమురయ్య ముదిరాజ్,ముదిరాజ్ నాయకులు పాల్గొన్నారు.

## ఫ్లెక్సీ వివాదంపై వెలిచాల రాజేందర్‌రావుకు మద్దతు

### - దళిత సంఘాలు

**సూర్య, కరీంనగర్**

కరీంనగర్ మైత్రి హెూట ల్‌లో జరిగిన విలేకరుల సమావేశంలో దళిత సంఘాల నాయకులు, మాజీ కార్పొరేటర్లు మాట్లాడుతూ కాంగ్రెస్ పార్ల మెంట్ ఇన్చార్జి వెలిచాల రాజేందర్‌రావుపై కొంతమంది చేస్తున్న ఆరోపణలను ఖండించారు. అభిమానులు ఏర్పాటు చేసిన ఫ్లెక్సీల్లో ప్రోటోకాల్ పాటించలేదని విష్రచారం చేయడం సరికాదన్నారు. రాజేందర్ రావు దళితుల పక్షపాతి, వారితో సమానంగా ఉంటారని గుర్తు చేస్తూ, ఆయనపై సోషల్ మీడియాలో, పత్రికల్లో తప్పుడు ఆరోపణలు చేస్తే సహించేది లేదని హెచ్చరించారు. ఇకనైనా ఫ్లెక్సీ వివాదానికి ఫుల్‌స్టాప్ పెట్టాలని, లేకపోతే తాము తీవ్రంగా ప్రతిస్పందిస్తామని స్పష్టం చేశారు. ఈ సమావేశంలో అర్క మల్లేశం, సుద్దాల లక్ష్మణ్, లింగంపల్లి శ్రీనివాస్, గంట శ్రీనివాస్, సముద్రాల అజయ్, తాండ్ర శంకర్ బాబు, సరిల్ల ప్రసాద్, కళ్లేపల్లి బాలరాజు, గోస్కి శంకర్, గండి రాజేశ్వర్ తదితరులు పాల్గొన్నారు.

## బెస్ట్ టీచర్ అవార్డు అందుకున్న వేదవ్యాస కరస్పాండెంట్ ఉమామహేశ్వర్

**సూర్య, కాల్వ శ్రీరాంపూర్**

కాల్వ శ్రీరాంపూర్ మండల కేంద్రంలోని వేద వ్యాస ఇంగ్లీష్ మీడియం పాఠశాల కరస్పాం డెంట్ జూపాక ఉమామహేశ్వర్ జిల్లా కలెక్టర్ కొయ శ్రీ హర్ష చేతుల మీదుగా సోమవారం బెస్ట్ టీచర్ అవార్డు అందుకున్నారు. మండలంలో వేదవ్యాస కరస్పాండెంట్ జూపాక ఉమామహేశ్వర్ ఒక్కరే బెస్ట్ టీచర్ అవార్డు అందుకోవడం ఎంతో అభినందనీయమని గ్రామస్తులు పేర్కొన్నారు. విద్యార్థులకు విద్యతోపాటు వివిధ రంగాల్లో రాణించడానికి ప్రోత్సహిస్తున్న స్కూల్ యాజమాన్యాన్ని గుర్తించి జిల్లా కలెక్టర్ జూపాక ఉమామహేశ్వర్ కు మెమెంటో అందించి శాలు వాతో సత్కరించడం గర్వించదగ్గ విషయమని విద్యార్థుల తల్లిదండ్రులు పేర్కొన్నారు.





## అక్షరాస్యత దినోత్సవం సందర్భంగా ర్యాలీ

**సూర్య, వీర్నపల్లి**

వీర్నపల్లి మండలం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ప్రాథమిక పాఠ శాల విద్యార్థులు విద్యార్థులతో కలిసి ప్రపంచ అక్షరాస్యత దినో త్సవం సందర్భం గా ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా ఉపాధ్యాయులు మాట్లాడుతూ.. ప్రతి పిల్లవాణ్ణి చదువులో రాణించేలా ప్రోత్సహించడం అక్షరాస్యత అనేది చదువుకోవడానికి రాయడానికి విద్యావంతులు చేయగా నిర్వహించబడు తుందని అన్నారు పిల్లలు చదువు గొప్పతనం గురించి ప్రత్యేకించి ఆడపి ల్లలు చదువు ప్రాముఖ్యతను గురించి విద్యార్థులు నినాదాలు చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ఉపాధ్యాయులు, ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయులు, తదితరులు పాల్గొన్నారు.

## జూలపల్లి గ్రామంలో పలుచోట్ల రోడ్డు మరమ్మత్తులు

**సూర్య, సెంటినరీ కాలనీ**



కమాన్ పూర్ మండలం జూలపల్లి గ్రామంలో పలుచోట్ల రోడ్డు మరమ్మ త్తులు చేయించడం జరిగిందని మండల యువజన అధ్యక్షుడు రెబల్ రాజ్ కుమార్ తెలిపారు. ఐటీ శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు, దుద్దిళ్ల శ్రీను బాబు ఆదేశాల మేరకు జూలపల్లి గ్రామంలో పలుచోట్ల రోడ్డు మరమ్మ త్తులు చేయించడం జరిగిందని తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ జెడ్పిటిసి శివ శంకరయ్య, మాజీ వార్డు మెంబర్ భీమరాజు, అల్లి సురేష్, బండ కొమురయ్య, మిడిదొడ్డి సుధాకర్, బాచి, అల్లి కొమురయ్య, సొప్పరి సంతోష్, గద్దం రాజ మహేందర్, చరణ్ రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.





## తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ విస్తృతస్థాయి కార్యవర్గ సమావేశం

**సూర్య, వేములవాడ**

గాంధీ భవన్లో ప్రారంభమైన టీపీసీసీ అధ్యక్షులు ఎమ్మెల్సీ మహేష్ కుమార్ గౌడ్ అధ్యక్షతన తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ విస్తృతస్థాయి కార్యవర్గ సమావేశం నిర్వహించారు. ముఖ్యఅతిథిగా పాల్గొన్న ఏఐసీసీ ఇంచార్జీ మీనాక్షి నటరాజన్ ,ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క హాజరయ్యారు. సమావేశంలో పాల్గొన్న టీపీసీసీ ఉపాధ్యక్షులు, ప్రధాన కార్యదర్శులు, డీసీసీ అధ్యక్షులు, టీపీసీసీ ఉమ్మడి జిల్లాల ఇంచార్జ్ లు, అనుబంధ సంఘాల ఛైర్మన్ లు, కార్పొరేషన్ చైర్మన్ లు, జై బాపు, జై భీమ్, జై సంవిధాన్ కో ఆర్డినేటర్లు, జిల్లా కమిటీ కోసం వేసిన పరిశీలకులు, అధికార ప్రతినిధులు, జై బాపు జై భీమ్, జై సంవిధాన్ కమిటీ సభ్యులు తదితరులు ఉన్నారు.

## బాధిత కుటుంబాన్ని పరామర్శ

**సూర్య, వీర్నపల్లి**

సిఐటియు జిల్లా ప్రధాన కార్యదర్శి ఎగమంటి ఎల్లారెడ్డివీర్నపల్లి మండలం భూక్యతండ గ్రామంలో ఇటీవల గుగులోత్ ఈర్య అనారోగ్యంతో మరణించగా వారి కుటుంబాన్ని సిఐటియు జిల్లా అధ్యక్షుడు ఎగమంటి ఎల్లారెడ్డి ,హమాలి సంఘం అధ్యక్షులు అన్నారం రాజేశం పరామర్శించారు. ఈ కార్యక్రమంలో ,రాజు కాంతయ్య ,అజ్మీరా గోవింద్, బానోత్ బాలు ,మాలోతు మదన్ నాయక్, భూక్య తులసిరాం, గుగులోత్ మోహన్ ,తదితరులు పాల్గొన్నారు.



# కొత్త సంఘాల ఏర్పాటుపై దృష్టి సరించాలి

**సూర్య జగిత్యాల ప్రతినిధి**




గ్రామీణ పేదరిక నిర్మూలన ద్వారా ఇంకా సంఘాలలో చేరని మహిళలను గుర్తించి వారిని సంఘాలల్లో చేర్పించాల్సిన బాధ్యత ప్రతి సెర్ప్ సిబ్బంది పైన, మండల సమాఖ్య, గ్రామ సమాఖ్య ల పైన ఉన్నదని,సెర్ప్ నిర్దేశించిన లక్ష్యాన్ని ప్రతి ఒక్కరు పూర్తి చేయాల్సిందేనని జిల్లా గ్రామీణభివృద్ధి శాఖ అధికారి యం. రఘువరణ్ అన్నారు. సోమవారం జిల్లా కేంద్రంలో జగిత్యాల జిల్లా సమాఖ్య సమావేశ మందిరంలో మొదటి సమావేశం జిల్లా సమాఖ్య అధ్యక్షురాలు ఆధ్వర్యంలో నిర్వహించడం జరిగింది. ఇట్టి సమావేశం లో డి. ఆర్. డి. ఓ. మాట్లాడుతు గ్రామాల్లో మహిళా సంఘాలలో లేని వారిని గుర్తించి ప్రతి గ్రామ సంఘం 4 రకాల సంఘాలు చేయాలని అందులో 18 నుండి 59 యేండ్ల లోపు ఉన్న వారిని సాధారణ సంఘాలుగా, 60సంవత్సరాలు ఆ పైన ఉన్న వారిని వయోజన సంఘాలుగా, అలాగే దివ్యంగులను గుర్తించి దివ్యంగా సంఘాలలో తప్పనిసరిగా చేర్పించి సంబంధిత బ్యాంక్ లల్లో ఖాతాలు తీయించి ఆన్లైన్ లో అప్లోడ్ చేయాలని అన్నారు. సెర్ప్ ఎపిడీ ఎస్. సునీత మాట్లాడుతు మహిళలు తమ పొదుపులతో, బ్యాంక్ రుణాలతో ఆదాయ భివృద్ధి యూనిట్లు ఏర్పాటు చేసుకోవాలని, ఇందిరా మహిళా శక్తి కార్యక్రమాలను వేగ వంతం చేయాలనీ, ప్రభుత్వం ద్వారా మహిళా సంఘాలకు డ్రెస్ కోడ్ చీరలు వస్తున్నాయని అన్నారు. బ్యాంక్ లింకేజి, స్త్రీనిధి కార్యక్రమాలు,మార్కెటింగ్ కొనుగోలు కేంద్రాలు, పింఛన్ల పంపిణి, వ్యవసాయ, వ్యవసాయేతర కార్యక్రమాలు, యూనిట్ల ఏర్పాటు, డిజిటల్ పద్ధతుల ద్వారా మహిళా సంఘాల సభ్యులు పొదుపులు, అప్పుల చెల్లింపులు, బ్యాంక్ లు అందుబాటులో లేని చోట బి. సి. పాయింట్ల ఏర్పాటు, మండల, గ్రామ సమాఖ్య ల పుస్తకాల నిర్వహణ, సమావేశాల నిర్వహణ, అంతర్గత అడిట్ నిర్వహణ, జిల్లా సమాఖ్య కార్యక్రమాలు తదితర అంశాలపై చర్చించడం జరిగింది. ఈ సందర్భంగా రాష్ట్ర స్థాయిలో ముఖ్య మంత్రి గారిచే ఉత్తమ అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీ అధ్యక్షురాలు గా రాష్ట్ర అవార్డు పొందిన మల్యాల మండలం కి చెందిన అంజలి ని ప్రత్యేకంగా అభినందించడం జరిగింది. జిల్లా డి. పి. యం. లు రమేష్, నారాయణ, నాగేశ్వర్ రావు, శ్రీనిధి ఆర్. యం.రాం నారాయణ, జిల్లా సమాఖ్య అధ్యక్షురాలు సరోజన, కార్యదర్శి అమని, జిల్లా ఎపియం లు వి. గంగాధర్, కే. చక్రవర్తి, ఆర్. త్రివేణి,యం. ఏ. హుస్సేన్,డి. యం. జీ లు యం. దాస్,కే. దేవయ్య,సంతోష్, జిల్లా సమాఖ్య అసిస్టెంట్ భాగ్య,కిరణ్, 18 మండలాల మండల సమాఖ్య అధ్యక్షురాళ్ళు తదితరులు హాజరయ్యారు.

## బీజేపీ జిల్లా ఉపాధ్యక్షునికి భారత్ సురక్ష సమితి నాయకుల సన్మానం

**సూర్య జగిత్యాల ప్రతినిధి**



భారతీయ జనతా పార్టీ నూతన జిల్లా ఉపాధ్యక్షులుగా మ్యాదరి అశోక్ ఎంపిక కావడం పట్ల భారత్ సురక్ష సమితి నాయకులు హర్షం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా మ్యాదరి అశోక్‌ని సోమవారం జగిత్యాలలోని మార్కండేయ దేవాలయంలో శాలువాలతో సత్కరించారు. అలాగే పద్మశాలి సంఘం నూతన అధ్యక్షులు గంగాధర్,ప్రధాన కార్యదర్శి గదాసు రాజేందర్ ని సన్మానించారు.ఈ కార్యక్రమంలో రాష్ట్ర ఉపాధ్యక్షులు రాజు,జిల్లా ప్రధాన కార్యదర్శి అక్కినపెల్లి కపినాథం,మాజీ కౌన్సిలర్ అరవ లక్ష్మి,చిట్ల గంగాధర్, జిల్లా కార్యదర్శి సింగం గంగాధర్,నరెందుల శ్రీనివాస్,ఎడమల వెంకన్న, వేముల దేవరజం,బండారి మల్లికార్జున్,బశెట్టి ప్రభాకర్,బండి సత్యనారాయణ,బొందుకురి శ్రీనివాస్,కృష్ణ,గొల్లపల్లి సత్యనారాయణ గౌడ్,మహేష్, రాజేందర్,కొత్తకొండ బలాన్న,సిరిపురం గంగారం, వీరన్న,తునికి అంజన్న తదితరులు పాల్గొన్నారు.

## మండల ఉత్తమ ఉపాధ్యాయుడు శ్రీనివాస రెడ్డి

**- అభినందించిన తోటి ఉపాధ్యాయులు**

**సూర్య చందుర్తి**



సర్వేపల్లి రాధాకృష్ణ జయంతి సందర్భంగా రాష్ట్ర ప్రభుత్వం ఎంపిక చేసే ఉత్తమ ఉపాధ్యాయుడు అవార్డుకు చందుర్తి మండలం కిష్టంపేట గ్రామ మండల పరిషత్ ప్రాథమిక పాఠశాలలో పనిచేస్తున్న తాటిపెల్లి శ్రీనివాస్ రెడ్డి ఉత్తమ మండల ఉపాధ్యాయునిగా ఎంపికయ్యారు. ఈ సందర్భంగా తోటి ఉపాధ్యాయులు మాట్లాడుతూ...బడి అనే నారుమడిలో విద్య అనే విత్తనం వేసిఅక్షరం అనే నీరు పోసి చెడు అనే కలుపు తీసి... మంచి నీతి అనే ఫలాన్ని సమాజానికి అందించే వాడే ఉపాధ్యాయుడు. అజ్ఞానం అనే అంధకారాన్ని తొలగించి, జ్ఞానమనే వెలుగును ప్రసాదించే చైతన్య శిల్పి గురువు. సమాజ దేవాలయానికి నిజమైన రక్షకుడు. అందుకే మన సమాజంలో అమ్మా నాన్నల తరువాతి స్థానం గురువులకు ఇచ్చారు అని అన్నారు. సంప్రదాయాలకు పెద్దపీట వేసి మన దేశంలో గురువులకు ఉన్నత స్థానం ఇచ్చారు. అందుకే ప్రతి ఏడాది సెప్టెంబర్ 5న జాతీయస్థాయిలో ఉపాధ్యాయ దినోత్సవం ఘనంగా జరుపు కుంటున్నాము. చందుర్తి మండల స్థాయిలో ఉత్తమ అవార్డు అందుకుంటున్న శ్రీనివాస్ రెడ్డికి పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు అన్నాడి రజిత రెడ్డి, తోటి ఉపాధ్యాయులు పాము వెంకట్,లకావత్ రవి,రాదేష్ శర్మలు అభినందనలు తెలిపారు.

## అన్నపూర్ణకు ఎత్తిపోత 3.23 టిఎంసిలు

**సూర్య, ఇల్లంతకుంట**



ఇల్లంతకుంట మండలం అనంతగిరి గ్రామ సమీపంలోని అన్నపూర్ణ రిజర్వాయర్ లోకి 2 పంపుల ద్వారా నీటి ఎత్తిపోత కొనగుతుంది.3.5 టీఎంసిల సామర్ధ్యంగల రిజర్వాయర్ లో 3.23టిఎంసి నీరు చేరుకోవడంతో నిండు కుండలా తలపిస్తుంది.మిడ్ మానేరు నుండి 6400 క్యూసెక్కుల నీటిని ఎత్తిపోయగా,11 వ ప్యాకేజిలోని రంగనాయక రిజర్వాయర్ కు 6600ల క్యూసెక్కుల నీటిని వదులుతున్నారు.అన్నపూర్ణ జలాశయం నిండు కుండలా అవడంతో సందర్శకులు, అనంతగిరి పోచమ్మతల్లీ ఆలయానికి వచ్చే భక్తుల తాకిడి పెరిగింది.వీక్షిస్తూ సెల్ఫీ ఫోటోలు తీసుకుంటూ ఆనందాన్ని వ్యక్తం చేస్తున్నారు.

## తెగిన తుంగా చెరువు మరమ్మత్తు చేస్తున్న యువకులు...

**సూర్య వీర్నపల్లి**



వీర్నపల్లి మండలం లొద్ది తండ గ్రామంలో తుంగా చెరువు మత్తడి ప్రతి సంవత్సరం తెగి పోతుంది. అధికారులకు పలుమార్లు మరమ్మత్తులు చేయాలని చెప్పిన పట్టించుకున్న పాపాన పోలేదు, సోమవారం గ్రామ యువత పెద్దలు కలిసి మరమ్మత్తులు చేస్తూ ఇకనైనా అధికారులు పట్టించుకోవాలని కోరుతున్నామని అన్నారు. ఈ కార్యక్రమంలో మాలోతు సాయి కుమార్, ప్రకాష్,శ్రీరామ్, గోవింద్, మురళి, బాలు తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థులకు స్పోర్ట్స్ టి షర్ట్స్ అందించిన ఉపాధ్యాయ దంపతులు

**సూర్య చందుర్తి**



చందుర్తి మండలం మర్రిగడ్డ ఎస్సీ కాలనీ ప్రాథమిక పాఠశాలలో చదువుచున్న 32 మంది విద్యార్థులకు స్పోర్ట్స్ టీ షర్ట్స్‌ను స్థానికులైన ఉపాధ్యాయ దంపతులు బండ నర్సయ్య, చంద్రకళలు అందజేశారు. ఈ సందర్భంగా వారిని ప్రధానోపాధ్యాయురాలు భార్గవి గతంలో కూడా వారి సహకారాన్ని గుర్తు చేసుకొని సంతోషం వ్యక్తం చేశారు. అలాగే తల్లిదండ్రులు కూడా వారిని అభినందించారు. గ్రామంలోని విద్యావంతులు, గ్రామస్తులు, పెద్దలు వివిధ సంఘాలకు సంబంధించిన నాయకులు పాఠశాల అభివృద్ధికి తోడ్పాటును అందించాలని ఉపాధ్యాయ బృందం కోరడం జరిగింది. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు భార్గవి, ఉపాధ్యాయులు రామస్వామి, విద్యార్థులు పాల్గొన్నారు.

## ఘనంగా అనంతగిరి శ్రీ ముత్యాల పోచమ్మతల్లీ ఆలయ వార్షికోత్సవ పూజలు

**సూర్య ఇల్లంతకుంట**



ఇల్లంతకుంట మండలం అనంతగిరి శ్రీ ముత్యాల పోచమ్మతల్లీ దేవస్థాన 6వ వార్షిక మహోత్సవ వేడుకల సందర్భంగా దేవస్థాన చైర్మన్ కొలపురి అంతగిరి ఆధ్వర్యంలో శ్రీ శ్రీ శ్రీ మహారుద్ర, మహా చండి, సహిత మహాశక్తి యాగలు ఆలయ అర్చకులు చెలుపూరి సత్యయ్య చార్యులు, నిర్వాహక పురోహితులు కొత్తపల్లి శంకర చార్యులు సోమవారం ఘనంగా నిర్వహించారు.ఈ వేడుకలకు దేవాదాయ, ధర్మాదాయ శాఖ ఉమ్మడి కరీంనగర్ జిల్లా సహాయ కమిషనర్ సుప్రియ హాజరయ్యారు.ఈ సందర్భంగా ఆలయ చైర్మన్ కోలపురి అంతగిరి మాట్లాడుతూ ఆలయాభివృద్ధికోసం మానకొండూరు ఎమ్మెల్యే డా. కవ్వంపల్లి సత్యనారాయణ సహకారంతో ప్రభుత్వ దృష్టికి తీసుకెళ్తానన్నారు. దేవాదాయ శాఖ అధికారులు అభివృద్ధికి కృషి చేయాలని కోరారు.ఈ కార్యక్రమంలో పాలక వర్గ సభ్యులు, ఆలయ ఇ ఓ మారుతిరావు, అర్చకులు, భక్తులు, నాయకులు, గ్రామస్థులు పాల్గొన్నారు.

## కందికట్కూరు ప్రైమెరి స్కూల్లో అక్షరాస్యత దినోత్సవం

**సూర్య ఇల్లంతకుంట**



మండల పరిషత్ ప్రాథమిక పాఠశాల కందికట్కూర్(ఎస్సీ కాలనీ) పాఠశాలలో అంతర్జాతీయ అక్షరాస్యత దినోత్సవ వేడుక నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థులకు కథల పోటీలను నిర్వహించడం జరిగింది. గెలుపొందిన విద్యార్థులకు ప్రథమ,ద్వితీయ బహుమతులను ప్రధానం చేశారు. ఈ సందర్భంగా ప్రధానోపాధ్యాయులు బద్దం రవీందర్ రెడ్డి మాట్లాడుతూ అక్షరాస్యత ప్రాధాన్యతను విద్యార్థులకు వివరించారు.ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు అనవోజు రాజు, అంగన్వాడీ టీచర్ లక్ష్మి,ఉపాధ్యాయులు విద్యార్థిని, విద్యార్థులు పాల్గొన్నారు.

## కరాటే పోటీల్లో ప్రతిభ చాటిన ప్రగతి విద్యార్థులు

**సూర్య,రాయికల్**



కరీంనగర్ జిల్లా కేంద్రంలో జరిగిన మూడవ రాష్ట్రస్థాయి కుంగ్ ఫు, కరాటే పోటీల్లో రాయికల్ పట్టణంలోని ప్రగతి ఉన్నత పాఠశాలకు చెందిన కదకుంట్ల సాత్విక్,స్తంభం పావని,చిలివేరి సమన్వి, బూర్గుల శ్రీకృతి,చిలివేరి విహాన్,మిసాలీలు అద్భుత ప్రతిభను ప్రదర్శించి బంగారు పతకం సాధించారు.ఈ సందర్భంగా విద్యార్థులను ప్రగతి పాఠశాల యాజమాన్యం అభినందించారు.ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ బాలె శేఖర్ మాట్లాడుతూ విద్యార్థులు చదువుతో పాటు తమ అభిరుచికి అనుగుణంగా వివిధ రంగాలలో రాణించాలని విద్యార్థులకు సూచించారు.ఈ కార్యక్రమంలో అకాడమిక్ డైరెక్టర్ బాలె నిఖిల్ కుమార్ పాల్గొన్నారు.

## గుంతల్లో మట్టి పోయించి తాత్కాలిక మరమ్మతులు

**- ఎమ్మెల్యే ఆదేశాలతో...**

**సూర్య బోయినపల్లి**



మండలం కేంద్రం నుండి కొదురుపాక వెళ్లే ప్రధాన రహదారి దేశాయిపల్లి గ్రామంలోని వరద కాలువ వద్ద ఇటీవల కురిసిన భారీ వర్షాలకు రోడ్డు దెబ్బతినటంతో సోమవారం చొప్పదండి శాసనసభ్యులు మేడిపల్లి సత్యం ఆదేశాల మేరకు గుంతల్లో మట్టి పోయించి తాత్కాలిక మరమ్మతులు చేయడం జరిగింది.చొప్పదండి శాసనసభ్యులు మేడిపల్లి సత్యం సూచన మేరకు శాశ్వత పరిష్కారం దిశగా అధికారులు ఇప్పటికే 35 లక్షల బీటి రోడ్డుకు ఎస్టిమేషన్ వేసి టెండర్ల ప్రక్రియ ముగియగానే శాశ్వతంగా రోడ్డు నిర్మాణం చెప్పటటం జరుగుతుంది అని నాయకులు తెలియజేయటం జరిగింది.ఈ కార్యక్రమం లో బోయినపల్లి మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు వన్నెల రమణ రెడ్డి, వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ ఎల్లేష్ యాదవ్, మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ నిమ్మ వినోద్ రెడ్డి, యువజన కాంగ్రెస్ జిల్లా అధ్యక్షులు కొడగాని వెంకటేష్, మాజీ సర్పంచ్ మడిశెట్టి జనార్దన్, కాంగ్రెస్ పార్టీ నాయకులు ఏమిరెడ్డి సురేందర్ రెడ్డి, కొనుకటి మధుకర్, దిలీప్ రెడ్డి పాల్గొన్నారు.

## బ్యాంకు మేనేజర్ ను సన్మానించిన బీజేపీ శ్రేణులు

**సూర్య చందుర్తి**



చందుర్తి మండల కేంద్రంలోని తెలంగాణ గ్రామీణ బ్యాంక్ మేనేజర్గా లింగంపేట గ్రామానికి చెందిన గుడిసె విజయ్ సోమవారం బాధ్యతలు చేపట్టగా చందుర్తి మండల బీజేపీ అధ్యక్షుడు మోకిలే విజేందర్ మండల బీజేపీ నాయకులతో కలిసి శాలువాతో సన్మానించారు.ఈ కార్యక్రమంలో భారతీయ జనతా పార్టీ మండల ప్రధాన కార్యదర్శి మర్రి షిర్డీ మల్లేశం సీనియర్ నాయకులు చిలుమల హనుమయ్య చారి, మండల కార్యదర్శి కొక్కుల నరేష్, తిరుపతి, మండల యువ మోర్చా అధ్యక్షులు మోత్కుపల్లి రాజశేఖర్ పాల్గొని, మండలంలో అన్ని గ్రామాల రైతులకు వ్యవసాయం సంబంధించిన ఆర్థికంగా ఆదుకోవాలని ఈ సందర్భంగా సూచించారు.

## అంపశయ్య నవీన్, అంతడుపల రమాదేవిలకు

# పొన్నం సత్తయ్య జీవితసాఫల్య పురస్కారం

**- ఈ నెల 13న రవీంద్ర భారతిలో ప్రధానం**







**సూర్య కరీంనగర్**

మంత్రి పొన్నం ప్రభాకర్ తండ్రి పొన్నం సత్తయ్య గౌడ్ చారిటబుల్ ట్రస్టు ద్వారా ఏటా రచయితలకు, కళాకారులకు అందించే పొన్నం సత్తయ్య జీవితసాఫల్య పురస్కారాలకు ఈ ఏడాది సాహిత్యం విభాగంలో ప్రముఖ నవలా రచయిత అంపశయ్య నవీన్, కళారంగంలో అంతడుపల రమాదేవి లు ఈ అవార్డులకు ఎంపికయ్యారు. ఎంపిక కమిటీ కన్వీనర్ డా.పొన్నం రవిచంద్ర సారధ్యంలో జ్యూరీ కమిటీలో సీనియర్ పాత్రికేయులు కేంద్ర సమాచార శాఖ మాజీ కమిషనర్ మాడభూషి శ్రీధర్, సీనియర్ జర్నలిస్ట్ దిలీప్ రెడ్డి, తెలంగాణ రాష్ట్ర భాషా సాంస్కృతిక శాఖ సంచాలకులు మామిడి హరికృష్ణ, రచయిత్రి అయినంపూడి శ్రీ లక్ష్మీ సభ్యులుగా ఉన్న కమిటీ ఈ వార్డులను ఎంపిక చేసి చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ రాష్ట్ర మంత్రి పొన్నం ప్రభాకర్ కు ఎంపిక పత్రాన్ని అందచేసారు. గత మూడు సంవత్సరాలు ఈ అవార్డులను సాహిత్య విభాగంలో నాళేశ్వరం శంకరం, నలిమెలా భాస్కర్, చంద్రబోస్ లు అందుకోగా కళాకారుల విభాగంలో ఒగ్గు ధర్మయ్య, కామ్రేడ్ విమలక్క, బలగం ఫేమ్ కొమురమ్మ అందుకున్నారు. ఈ సంవత్సరం కమిటీ పలువురు రచయితలు, కళాకారుల పేర్లను పరిశీలించి అంపశయ్య నవీన్, అంతడుపుల రమాదేవి పేర్లను ఎంపిక చేశారు.

**- అంపశయ్య నవీన్**

నవీన్ రచనలు నిజాయితీ, సామాజిక చైతన్యం, వ్యక్తిగత మానసిక స్థితులకు ప్రతిబింబంగా నిలుస్తాయి. వీరి రచనలు ఎక్కువగా వస్తు ఆధారిత, విప్లవాత్మక మనో వైజ్ఞానిక కోణంలో ఉంటాయి. తెలుగు నవలా జానర్‌లో సైకలాజికల్ రియలిజం తీసుకొచ్చిన రచయితల్లో అగ్రగణ్యుడు.

**- అంతడుపుల రమాదేవి**

రమాదేవి తెలంగాణ ఉద్యమంలో బతుకమ్మ పాటలు ,తెలంగాణ అస్తిత్వ గానాలతో తనదైన స్వరాలతో దశాబ్దల కాలం నుండి ఎన్నో భక్తిగీతాలు తెలంగాణ జానపద పాటలతో ఉత్తేజపరుస్తున్న కళాకారిణి ప్రజా గాయని అంతడుపుల రమాదేవి.పొన్నం సత్తయ్య 15వ వర్ధంతి సందర్భంగా ఈనెల 13వ తేదీ సాయంత్రం 6 గంటలకు రవీంద్రభారతిలో ఈ అవార్డులను ప్రధానం చేయనున్నారు. అవార్డు గ్రహీతలకు రూ.51 వేల నగదుతో పాటు మెమెంటో, ప్రశంసా పత్రాన్ని అందించడం జరుగుతుంది అని పొన్నం సత్తయ్య చారిటబుల్ ట్రస్టు ఉపాధ్యక్షులు పొన్నం అశోక్ గౌడ్ ఒక ప్రకటనలో తెలిపారు.

# సి.పి.గె.ట్ ఉచిత ఆన్లైన్ కోచింగ్ ద్వారా ర్యాంకుల పంట

**- స్టేట్ ఫస్ట్ ర్యాంక్ సాధించిన పుట్టి అఖిల**

**సూర్య కరీంనగర్**

స్థానిక శ్రీ రాజరాజేశ్వర ప్రభుత్వ ఆర్ట్స్,సైన్స్ కళాశాల (స్వయం ప్రతిపత్తి) వృక్షశాస్త్ర విభాగ ఆధ్వర్యంలో ప్రభుత్వ డిగ్రీ కళాశాల సంఘం సహకారంతో మూడు నెలలుగా నిరంతరాయంగా కొనసాగిన ఆన్లైన్ ఉచిత కోచింగ్ ద్వారా వృక్ష శాస్త్ర విభాగంలో సోమవారం విడుదల చేసిన పీజీ ఎంట్రెన్స్ ఫలితాలలో రాష్ట్ర మొదటి ర్యాంకు సాధించిన పుట్టి అఖిల తో పాటుగా దాదాపుగా 40 ర్యాంకులు సాధించడం జరిగింది. ఈ సందర్భంగా ప్రభుత్వ డిగ్రీ కళాశాలల సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి డాక్టర్ కడారు సురేందర్ రెడ్డి మాట్లాడుతూ ఎస్ ఆర్ ఆర్ కళాశాలతో పాటుగా హైదరాబాదులోని ఆర్ బి వి ఆర్ ఆర్ రెడ్డి ఉమెన్స్ కాలేజ్,ప్రభుత్వ మహిళ డిగ్రీ కళాశాల జగిత్యాల,ఎస్ కె ఎన్ ఆర్ డిగ్రీ కళాశాల జగిత్యాల సంయుక్తంగా నిర్వహించిన ఈ ఆన్లైన్ కోచింగ్ లో రాష్ట్రంలోనే మొదటి ర్యాంకు సాధించిన పుట్టి అఖిలను అభినందిస్తూ పుట్టి అఖిలతో పాటుగా బి.మేఘమాల రాష్ట్ర 6 ర్యాంకు, సిహెచ్. సాగరిక 53వ ర్యాంకు, సుమయ జబీన్ 69 వ ర్యాంకు, ఆర్. సుధాకర్ 57 వ ర్యాంకు, కే.మౌనిక 98 వ ర్యాంకు, జి. నర్మదా 96వ ర్యాంకు, డి. మౌనిక 134 ర్యాం కు, వి. మహేందర్ 324 వ ర్యాంకు, సిహెచ్. పల్లవి రెడ్డి 334వ ర్యాంకు, కే. అంజలి 819 వ ర్యాంకు, ఎన్. రోజా 893 వ ర్యాంకు, బి. అఖిల 957 వ ర్యాంకు, తో పాటుగా ఇతర ముఖ్యమైన ర్యాంకులు 40 మంది విద్యార్థులు సాధించారని, వీరందరిని అభినందిస్తూ దీనికి కన్వీనర్‌గా వ్యవహరించిన డాక్టర్ పడాల తిరుపతిని మరొక మారు అభినందిస్తూ వృక్ష శాస్త్ర విభాగాధిపతి డాక్టర్ తిరుక్కోవల శ్రీనివాస్ తో పాటుగా పాల్గొన్న రిసోర్స్ పర్సన్స్ వృక్ష శాస్త్ర విభాగ సహాయ ఆచార్యులు అందరినీ డాక్టర్ కడారు సురేందర్ రెడ్డి తో పాటుగా ప్రభుత్వ డిగ్రీ కళాశాల ప్రిన్సిపల్, ఎస్ కే ఎన్ ఆర్ ప్రొఫెసర్ అరిగేలా అశోక్, ఆర్ బి వి ఆర్ ఆర్ ఉమెన్స్ కళాశాల ప్రిన్సిపల్ ప్రొఫెసర్ జై అచ్యుతాదేవి, బి జె ఆర్ కాలేజ్ ప్రిన్సిపల్ విజయ్ కుమార్, ఈ కార్యక్రమంలో ఆరంభించిన చీఫ్ ఫ్యాటర్న్‌గా వివరించిన ప్రొఫెసర్ డి రాజేంద్ర సింగ్ జాయిం ట్ డైరెక్టర్ కమిషనర్ ఆఫ్ కాలేజీ ఎడ్యుకేషన్ కార్యక్రమాన్ని ప్రారంభించారు. ముఖ్య కీనోట్ స్పీకర్గా వివరించిన ప్రొఫెసర్ బి. దిగంబరావ్, ఆర్ బి వి ఆర్ ఆర్ ఉమెన్స్ కళాశాల కరస్పాం డెంట్ కం సెక్రటరీ ప్రొఫెసర్ సుదర్శన్ రెడ్డి, ఈ ఆన్లైన్ కోచింగ్‌లో పాలు పంచుకున్న రిసోర్స్ పర్సన్స్ను విద్యార్థులను అభినందించారు. చివర గా ఎస్సార్ ప్రభుత్వ ఆర్ట్స్ అండ్ సైన్స్ కళాశాల ప్రిన్సిపల్ ప్రొఫెసర్ కల్వకుంట రామకృష్ణ మాట్లాడుతూ గత ఐదు సంవత్సరాలుగా ఉచిత ఆన్లైన్ కోచింగ్ జాతీయ స్థాయిలో నిర్వహించడం అభినందనీయమని రాష్ట్రంలోనే మొదటి ర్యాంకు సాధించిన పుట్టి అఖిలను అభినందిస్తూ కళాశాల పేరు ప్రఖ్యాతులు ఇలాగే నిలవాలని వృక్ష శాస్త్ర విభాగాన్ని మరొక మారు అభినందించారు.



## ఓటర్ జాబితా పై సమీక్ష

**- ఎంపిడివో**

**సూర్య వీణవంక**



ఎన్నికల కమిషనర్ ఆదేశాల మేరకు స్థానిక సంస్థ ఎన్నికలను దృష్టిలో ఉంచుకొని ఇటీవల తయారు చేసిన ఓటర్ జాబితా ప్రక్రియలో ఏమైనా అవకతకలు ఉన్నట్లయితే సరిచేసుకోవడానికి వీలుగా ఎంపిడివో కార్యాలయంలో ఏర్పాటు చేసిన గ్రామపంచాయతీ ఓటర్ల జాబితా పై అభ్యంతరాలు తెలుపుట గురించి అన్ని జాతీయ రాజకీయ పార్టీలతో ఎంపిడివో శ్రీధర్ సమావేశం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి సీనియర్ నాయకులు ముసిపట్ల తిరుపతి రెడ్డి, ఎండి. సాహెబ్ హుస్సేన్, పోతుల నర్సయ్య, ప్రజా ప్రతినిధులు పాల్గొన్నారు.

## ఏఎస్పీని కలిసిన రాజన్న ఆలయ ఈఓ

**సూర్య వేములవాడ**



వేములవాడ శ్రీ రాజ రాజేశ్వర స్వామి దేవస్థానంలో ఈఓ బాధ్యతలు చేపట్టిన రమాదేవి ఏఎస్పీ కుమారి శేషాద్రిని రెడ్డిని మర్యాద పూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా ఏఎస్పీకి స్వామి వారి శేష వస్త్రం, లడ్డు ప్రసాదం అందజేశారు. ఆలయ అభివృద్ధి పనులపై చర్చించి, ఇరు విభాగాల సమన్వయంతో దేవస్థానాన్ని అభివృద్ధి పథంలో ముందుకు తీసుకెళ్లే విషయంలో సంప్రదింపులు జరిపారు.

## తెలంగాణ రైతాంగ సాయుధ పోరాట వారోత్సవాలను జయప్రదం చేయండి

**- సీపీఐ జిల్లా కార్యదర్శి పంజాల శ్రీనివాస్**

**సూర్య కరీంనగర్**



సీపీఐ నగర సమితి సమావేశంలో ముఖ్య అతిథిగా పాల్గొన్న జిల్లా కార్యదర్శి పంజాల శ్రీనివాస్ మాట్లాడుతూ, సెప్టెంబర్ 11న బద్దం ఎల్లారెడ్డి విగ్రహానికి పూలమాల వేసి కరీంనగర్‌లో భారీ బైక్ ర్యాలీతో తెలంగాణ రైతాంగ సాయుధ పోరాట వారోత్సవాలను ప్రారంభిస్తున్నట్లు తెలిపారు. ఈ ఉత్సవాలు 11 నుంచి 17 వరకు నిర్వహించనున్నట్లు పేర్కొన్నారు. ఈ పోరాటంలో 4500 మంది కమ్యూనిస్టు కార్యకర్తలు ప్రాణత్యాగం చేశారని, లక్షల ఎకరాల భూమి పేదలకు పంచారని, నిజాం చెరనుండి 8000 గ్రామాలను విముక్తి చేసిన చారిత్రక ఘట్టమని గుర్తు చేశారు. బీజేపీ ఈ పోరాట చరిత్రను వక్రీకరిస్తోందని విమర్శించారు. ఈ సమావేశంలో కసిరెడ్డి సురేందర్రెడ్డి, పైడిపల్లి రాజు, కటిక రెడ్డి, బుచ్చన్న యాదవ్, బీర్ల పద్మ, కొట్టే అంజలి, గామినేని సత్తయ్య, ఆకునూరి రమేష్, నునావత్ శ్రీనివాస్, కూన రవి, బాకం ఆంజనేయులు, సంపత్ రెడ్డి పాల్గొన్నారు.

## మండల స్థాయి క్రీడా పోటీలను ప్రారంభించిన ఎంపిడివో, ఎంఈఓ

**సూర్య వీణవంక**



వీణవంక మండలంలోని మండల స్థాయి ప్రాథమిక ఉన్నత పాఠశాలలో క్రీడా పోటీలను సోమవారం ఎంపిడివో శ్రీధర్, ఎంఈఓ శోభారాణి పాల్గొని క్రీడలను ప్రారంభించారు. అనంతరం వారు మాట్లాడు తూ క్రీడాకారులకు క్రీడలు స్ఫూర్తినివ్వడమే కాకుండా, క్రీడల ద్వారా శారీరక, మానసిక ఆరోగ్యాన్ని, క్రమశిక్షణ, శారీరక ఆరోగ్య ప్రయోజనాలు కలుగుతాయని పేర్కొన్నారు. వాటి వల్ల శరీర బలాన్ని పెంచడమే కాకుండా, ఆరోగ్యకరమైన జీవితం ఉంటుందని అన్నారు. ఈ కార్యక్రమంలో హెచ్ఎం పులి అశోక్ రెడ్డి, వెంకటరాజన్, ఉపాధ్యాయులు, విద్యార్థిని, విద్యార్థులు పాల్గొన్నారు.

## ఎంపీపీఎస్ బొమ్మకల్ పాఠశాలలో ఉపాధ్యాయులకు సన్మానం

**సూర్య కరీంనగర్**




ఎంపీపీ ఎస్ బొమ్మకల్ పాఠశాలలో ఉపాధ్యాయ దినోత్సవ సందర్భంగా ప్రైమరీ స్కూల్, జడ్.పి.హెచ్.ఎస్ ఉపాధ్యాయులకు సన్మానం కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ప్రాథమిక ప్రధానోపాధ్యాయులు కే.శ్రీనివాస్, హై స్కూల్ ప్రధానోపాధ్యాయులు డి.జ్యోతి, పురుమళ్ళ శ్రీనివాస్, వి.ఓ అనిత, ఉపాధ్యాయులు గీత, స్వరూప, శ్రీనివాస్, దేవేందర్, అంజిరెడ్డి, హేమలత, కవిత తదితరులు పాల్గొన్నారు.

## ఉత్తమ ఉపాధ్యాయురాలికి సన్మానం

**సూర్య హుజురాబాద్ రూరల్**



హుజురాబాద్ మండలం శాలపల్లి - ఇందిరానగర్ గ్రామంలో ప్రభుత్వ ప్రాథమిక పాఠశాల హెచ్ఎం పప్పుల శారద ను సోమవారం పలువురు ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో శాలపల్లి పద్మశాలి గ్రామ శాఖ అధ్యక్షులు వేముల రమేష్, బిసి ఆజాది ఫెడరేషన్ జిల్లా అధ్యక్షుడు చిలుకమారి శ్రీనివాస్, జడల సదాశివ, ముషం సత్యం, నగేష్, శ్రీనివాస్, అంజయ్య, సుధాకర్, మాజీ ఎంపిటిసి గద్దెల లలిత, ప్రాథమిక పాఠశాల చైర్మన్ మ్యాడద శ్రీలత, బింగి రాణి, ఎడ్ల రిషిత, కొడిగోటి రాణి, దేవోజు స్వరాజ్యం, కేత అనిత తదితరులు పాల్గొన్నారు.

## మల్లన్న స్వామి ఆలయ నిర్మాణానికి
# విరాళాలు ఇచ్చిన ఎన్నారై దారం సతీష్

**సూర్య చందుర్తి**

చందుర్తి మండల కేంద్రంలోని స్థానిక గౌడ కులస్తుల ఆధ్వర్యంలో ఎల్లమ్మ దేవాలయం ఆవరణలో చేపడుతున్న మల్లికార్జున స్వామి ఆలయ నిర్మాణానికి తమ వంతు సహకారంగా మండల కేంద్రానికి చెందిన దారం నర్సయ్య కుమారుడు ఎన్నారై దారం సతీష్ వారి తమ్ముళ్ళైనా దారం రామచంద్రం, దారం అనిల్, దారం సంతోష్ వారి కుటుంబ సభ్యులతో కలిసి రెండు లక్షల ఒక వెయ్యి పదహారు రూపాయల నగదును ఆలయ నిర్మాణానికి గాను గ్రామ పెద్దల ఆధ్వర్యంలో గౌడ కులస్తులకు సోమ వారం రోజున అందజేశారు. ఈ సందర్భంగా సింగిల్విండో చైర్మన్ తిప్పని శ్రీనివాస్, కాంగ్రెస్



సీనియర్ నాయకులు గొట్టె ప్రభాకర్, పులి సత్యములు మాట్లాడుతూ స్థానిక గౌడ కులస్తుల ఆధ్వర్యంలో నిర్మిస్తున్న మల్లన్న స్వామి ఆలయం నిర్మాణ పనులు దాదాపు పూర్తి కావస్తున్నాయని ఆలయ నిర్మాణానికి స్వామి వారి కృప కటాక్షము లతో గ్రామానికి చెందిన అన్ని కుల సంఘాల వారు ఎన్నారైలు అలాగే గ్రామానికి చెందిన ప్రముఖులు ఆలయ నిర్మాణములో భాగంగా ఆర్థికంగా ఎంతో సహకారాలు అందించారని ఇక కూడా అందిస్తున్నారని ఆలయ నిర్మాణంలో భాగస్వాములైన ప్రతి ఒక్కరిపై స్వామి వారి ఆశీస్సులు కృపా కటాక్షములు ఎల్లవేళలా ఉండి వారి కుటుంబాలు సుఖ సంతోషాలతో జీవిం చేలా ఉండాలని ఈ సందర్భంగా అన్నారు. ఆలయ నిర్మాణంలో భాగంగా నిర్మాణ పనులను వేగవంతముగా పూర్తి చేయుటకు సహకరించిన పులి నారాయణ, కత్తి తిరుపతి, గుగ్గిల గంగాధర్ లకు ఈ సందర్భంగా కృతజ్ఞతలు తెలిపారు, ఈ కార్యక్రమంలో నాయకులు చిలుక పెంటయ్య, భైరగోని రమేష్, లింగాల మల్లయ్య, నల్మాస్ రవీందర్ రెడ్డి, దారం నరసయ్య కుటుంబ సభ్యులు, గౌడ కులస్తులు పాల్గొన్నారు.

## భవన నిర్మాణ కార్మిక సంఘం సిఐటియు జిల్లా ప్రధాన కార్యదర్శి ఎగమంటే ఎల్లారెడ్డి

**సూర్య వీర్నపల్లి**



వీర్నపల్లి మండలం గర్జనపల్లి గ్రామంలో భవన నిర్మాణ కార్మికు లతో సీఐటీయూ నాయకులు విలేకరుల సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా జిల్లా ప్రధాన కార్యదర్శి ఎల్లారెడ్డి మాట్లాడుతూ, కార్మికుల ప్రయోజనాలను పెంచినందుకు ప్రభుత్వాన్ని అభినందించారు. సాధారణ మరణానికి ఇచ్చే సహాయం 1.30 లక్షల నుంచి 2.30 లక్షలకు, మరియు ప్రమాదవశాత్తు మరణానికి ఇచ్చే సహాయం 6.30 లక్షల నుంచి 10.30 లక్షలకు పెంచడాన్ని స్వాగతించారు.అయితే, వెల్ఫేర్ బోర్డ్‌ను ప్రైవేటీకరణ చేయడం పట్ల ఆయన తీవ్ర అభ్యంతరం వ్యక్తం చేశారు. దీని వల్ల కార్మికులు తీవ్రంగా నష్టపోతారని, ప్రభుత్వం వెంటనే ఈ నిర్ణయాన్ని వెనక్కి తీసుకోవాలని డిమాండ్ చేశారు. లేనిపక్షంలో పెద్ద ఎత్తున ఉద్య మాలు చేపడతామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు గుంటుకు నరేందర్, జిల్లా సహాయ కార్యదర్శి ఈశంపల్లి రాజేల్లయ్య, దోమకొండ రాజయ్య, మాట్ల రాజయ్య, ఇసంపల్లి రాజయ్య, నలిమిటి రాములు, పోయేటి అజయ్, గజ్జెల ఎల్లయ్య, దోమకొండ భూమా రాజ్, ఇసంపల్లి భూమయ్య, తదితరులు పాల్గొన్నారు.

## గర్జనపల్లిలో ఘనంగా అంతర్జాతీయ అక్షరాస్యతా దినోత్సవం

**సూర్య వీర్నపల్లి**




అంతర్జాతీయ అక్ష రాస్యత దినోత్స వాన్ని పురస్కరించు కొని వీర్నపల్లి మండలం గర్జనపల్లి గ్రామంలోని ప్రభు త్వ పాఠశాల విద్యార్థులు అక్షరా స్యత పట్ల అవగాహన ర్యాలీ తీశారు. గ్రామం లోని వృద్ధులకు, నిరక్షరా స్యులకు చదువు విలువ గురించి వివరిస్తూ, విద్య యొక్క ఆవశ్యకత గురించిన అవగాహన కల్పించారు. గ్రామ కూడలిలో మానవహారంగా ఏర్పడి నినాదాలు చేశారు. ఇంచార్జీ ప్రధానోపాధ్యాయులు కూలేరి ప్రేమ్ సాగర్ మాట్లాడుతూ.. గ్రామంలో సంపూర్ణ అక్షరాస్యత సాధించేందుకు, చదువుకున్న యువత నిరక్షరాస్యులను అక్షరాస్యులుగా మార్చడానికి ఈచ్ వన్ టీచ్ వన్‌లినే ప్రోగ్రాంలో భాగస్వాములు కావాలని పిలుపు నిచ్చారు.ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయ సిబ్బంది మంజుల, సుల్తాన్ శ్రీనివాస్, కవిత, శేఖర్, విద్యార్థులు పాల్గొన్నారు.

## ఘనంగా ప్రపంచ ఫిజియోథెరపీ దినోత్సవ వేడుకలు

**సూర్య రామడుగు**

రామడుగు మండలం గోపాలరావుపేట గ్రామంలో ప్రపంచ ఫిజియోథెరపీ దినోత్సవ వేడుకలను ఘనంగా జరుపుకున్నారు. ఈ సందర్భంగా గ్రామం లోని హరి ఫిజియోథెరపీ రీ హ్యాబిలిటేషన్ క్లినిక్‌లో ఫిజియోథెరపీ వైద్యులు డాక్టర్ హరికృష్ణ చేతుల మీదుగా కేక్ కట్ చేసి స్వీట్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో గ్రామస్తులు యువకులు పాల్గొన్నారు.

## సైబర్ నేరాలపై అవగాహన కార్యక్రమం

**సూర్య కరీంనగర్**

సైబర్ క్రైమ్ డీఎస్పీ నర్సింహారెడ్డి ఆదేశాల మేరకు, కరీంనగర్ సైబర్ క్రైమ్ పోలీస్ స్టేషన్ సిబ్బంది ఆధ్వర్యంలో షాహీన్ ఉమెన్స్ జూనియర్ కాలేజీలో సైబర్ అవగాహన కార్యక్రమం నిర్వహించబడింది.ఈ కార్యక్రమంలో విద్యా ర్థులు, అధ్యాపకులకు ఫిషింగ్ సందేశాలు, డిజిటల్ అరెస్టు మాఫియా, OTP-APK మోసాలు, మొబైల్ హ్యాకింగ్, KYC డేటా దుర్వినియోగం, ఫేక్ ప్రొఫైల్స్, e-Challan మోసాలు, ఫేక్ కస్టమర్ సర్వీస్ కాల్స్, ఇన్వెస్ట్మెంట్ స్కామ్స్, రివ్యూ–రేటింగ్ స్కామ్స్, గిఫ్ట్ కార్డ్ స్కామ్స్ వంటి వివిధ సైబర్ నేరాలపై అవగాహన కల్పించారు.అలాగే గుర్తు తెలియని లింకులు క్లిక్ చేయకూడదు, APK ఫైళ్లు డౌన్‌లోడ్ చేయకూడదు. OTP/ బ్యాంక్ వివరాలు పంచుకోవద్దు, పోలీసులు ఫోన్ ద్వారా "డిజిటల్ అరెస్ట్" చేయరని గుర్తుంచుకోవాలి వంటి జాగ్రత్త సూచనలు విద్యార్థులకు తెలియ జేశారు.ఈ కార్యక్రమంలో సైబర్ క్రైమ్ సబ్ ఇన్స్పెక్టర్ జోష్న, సిబ్బంది రవి, వెంకటేష్, అరుణ్, వసీం అక్రమ్, మాధవి పాల్గొన్నారు. మీ ప్రాంతంలోని కళాశాలలో లేదా సంస్థలో సైబర్ అవగాహన కార్యక్రమం నిర్వహించా లనుకుంటే సంప్రదించవలసిన నంబర్: 8712665866. సైబర్ మోసా లకు గురైతే వెంటనే 1930 నంబర్‌కు కాల్ చేయండి లేదా www. cybercrime.gov.in ద్వారా ఫిర్యాదు చేయవచ్చు అని వారు తెలిపారు.

## ఘనంగా ప్రపంచ "అక్షరాస్యత"దినోత్సవం...

**సూర్య రామడుగు**

ప్రపంచవ్యాప్తంగా నిరక్షరాశులను నిర్మూలించే లక్ష్యంతో సెప్టెంబర్ 8వ తేదీని ప్రపంచ అక్షరాస్యత దినోత్సవంగా జరుపుకోవాలని ఆనవాయితీగా జరుగుతోంది అని ప్రముఖ వ్యాపారి సామాజికవేత ఎం శ్రీనివాస్ కుమార్ తెలిపారు. సోమవారం పాత్రికేయులతో శ్రీనివాస్ మాట్లాడుతూ అందరికీ విద్యను అందిస్తూ ప్రోత్సహించేందుకు అక్షరాస్యత అన్ని స్థాయిల్లో అన్ని వర్గాలలో సంపూర్ణ అక్షరాస్యత సాధన కొరకు దానిని ప్రపంచవ్యాప్తంగా విస్తరించడం కొరకు 1966 అక్టోబర్ 26 రోజున యునెస్కో తీర్మానం చేసి ప్రతి సెప్టెంబర్ 8న అంతర్జాతీయ అక్షరాస్యత దినోత్సవంగా ప్రకటించడం జరిగింది. 1967 నుండి ప్రతి సంవత్సరం సెప్టెంబర్ 8న అక్షరాస్యత దినోత్సవం రూపొందించి ప్రభుత్వం విద్యావ్యాప్తికి అనేక పథకాలను రాత్రి బడులను అక్షరాస్యత కార్యక్రమాలను అనేకమైనటువంటి విద్యా వ్యాప్తి కొరకు సంపూర్ణ అక్షర సాధించే దిశగా అనేక పథకాలలో పాఠశాలలను రూపొందించి విద్యావ్యాప్తికి ప్రభుత్వాలు కృషి చేస్తున్నాయి అని అన్నారు.

## రూ. 2.18 కోట్లతో 33/11 కేవీ నూతన సబ్ స్టేషన్ మంజూరు

**- ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్‌కు కృతజ్ఞతల వెల్లువ**

**సూర్య వేములవాడ**

వేములవాడ శ్రీ రాజరాజేశ్వర స్వామి దేవస్థానానికి ఆధునిక విద్యుత్ సౌకర్యాలు కల్పించేందుకు రాష్ట్ర ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకుంది. వేములవాడ పట్టణంలో రూ. 2 కోట్ల 18 లక్షల వ్యయంతో 33/11 కేవీ సామర్థ్యంతో నూతన విద్యుత్ సబ్ స్టేషన్ నిర్మాణానికి రాష్ట్ర ప్రభుత్వం గ్రీన్ సిగ్నల్ ఇచ్చింది.ఈ మేరకు రాష్ట్ర విద్యుత్ సంస్థ సీఎండీ వరుణ్ రెడ్డి అధికారిక ఉత్తర్వులు జారీ చేశారు. ఈ సబ్ స్టేషన్ నిర్మాణం వల్ల దేవ స్థానంలో లో వోల్టేజ్ సమస్యలు లేకుండా ఉండటంతో పాటు పరిసర ప్రాంతాలకు నాణ్యమైన విద్యుత్ సరఫరా కల్పించగలుగుతారు.ఈ సబ్ స్టేషన్ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, ఉప ముఖ్యమంత్రి శ్రీ బట్టి విక్రమార్క సహాయ సహకారాలతో, వేములవాడ శాసనసభ్యులు, ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ నిరంతర ప్రయత్నాలతో మంజూరు అయింది. విద్యుత్ సబ్ స్టేషన్ మంజూరుకు తమ వంతు కృషి చేసిన ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్‌కు స్థానికులు కృతజ్ఞతలు తెలిపారు.

## మండల ఉత్తమ ఉపాధ్యాయులకు ఘన సన్మానం

**సూర్య చందుర్తి**



మండల స్థాయి ఉత్తమ ఉపాధ్యాయ అవార్డులను మండల విద్యావనరుల కేంద్రం లో స్థానిక తహసీల్దార్ శ్రీనివాస్, మండల పరిషత్ అభివృద్ధి అధి కారిని రాధ, మండల విద్యాధికారి ఒరుగంటి వినయ కుమార్‌లు ఉత్తమ ఉపాధ్యాయులకు అందజేశారు. ఈ సందర్భంగా పలువురు వక్తలు విద్య గురించిన గొప్పతనాన్ని చదువు వల్ల కలిగే ప్రయోజనాలను వివరించారు ఈ సందర్భంగా మండల విద్యాధికారి మాట్లాడుతూ ఉపాధ్యాయులే సమాజ నిర్మాతలని విద్యార్థులు ఉన్నత శిఖరాలను అధిరోహించాలంటే గురువు యొక్క మార్గ దర్శనం ఖచ్చితంగా అవసరమని అన్నారు ప్రత్యక్షంగానే కాకుండా పరోక్షంగా కూడా గురువు భోదనకు ఉత్తేజితం చేయగలడని ద్రోణాచార్యుని విగ్రహ ప్రతిరూపంతో గొప్ప విలువిద్యకాడిగా ఎదిగిన ఏకలవ్యుడే సాక్షమని అన్నారు ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు యూని యన్ బాధ్యులు కటుకూరి ముఖేష్ తాటికొండ సంజీవ్ ఎడ్ల కిషన్ ప్యారం లక్ష్మీనారాయణ పుప్పాల శ్రీనివాస్ చారి కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయులు సత్యనారాయణ, సందరగిరి మల్లేశం, లచ్చిరెడ్డిలు పాల్గొన్నారు.

## ఎస్సీ వర్గీకరణ జీవో 99చట్టాన్ని రద్దు చేయాలి

**- జాతీయ మాలల ఐక్యవేదిక జిల్లా అధ్యక్షుడు దోసల చంద్రం**

**సూర్య గంభీరావుపేట**




తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం తీసుకొచ్చిన ఎస్సీ వర్గీకరణ జీవో 99 చట్టాన్ని వెంటనే రద్దు చేయా లని జాతీయ మాలల ఐక్యవేదిక రాజన్న సిరిసిల్ల జిల్లా అధ్యక్షుడు దోసల చంద్రం ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. సోమవారం మండల కేంద్రంలో విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. ఎస్సీ మాల ఉద్యోగస్తులకు విద్యార్థులకు ప్రభుత్వ రంగంలోగాని ప్రైవేటు రంగంలో గానీ 16వ సంఖ్యను 22కు పెంచేసరికి మాలల సమాజానికి తీవ్ర అన్యాయం జరుగుతుందని, అందుకే జీవో 99 చట్టాన్ని రద్దు చేయాలని అన్నారు. సోమవారం రాష్ట్రంలోని ప్రతి నియోజ కవర్గంలో ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయం ముట్టడి ఉన్నందున పోలీసులు తెల్లవారుజామునే ముందస్తు అక్రమ అరెస్టులు చేయడం జరిగిందన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వానికి మాలలు అండగా ఉండి అధికారంలోకి తెస్తే మాలలకు తీవ్ర అన్యాయం చేస్తున్నారని, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి స్పందించి మాలలకు న్యాయం చేయాలని దోసల చంద్రం ప్రభుత్వాన్ని కోరారు.

## క్రీడలతో మానసిక ఉల్లాసం

**సూర్య మల్లాపూర్**



క్రీడలతోనే శారీరకంగా మానసికంగా ఉల్లాసం కలుగు తుందని మండల విద్యాశాఖ అధికారి దామోదర్ రెడ్డి అన్నారు. జిల్లా స్థాయి ఎంపికకు మండలంలోని చిట్టాపూర్ గ్రామంలో మండల స్థాయి స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ (ఎస్‌జీఎఫ్) క్రీడలను ప్రారంభించారు. అథ్లెటిక్స్, కబడ్డీ, కోకో, వాలీబాల్ పోటీలు నిర్వహిస్తు న్నట్లు తెలిపారు. విద్యార్థులు విద్యతో పాటు క్రీడా రంగాల్లో రాణించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు లక్ష్మన్న, ఇంచార్జ్ ప్రధానోపాధ్యాయులు కృష్ణస్వామి, ఎస్టీఎప్ మండల కార్యదర్శి చంద్రకల, వివిధ గ్రామాల పాఠశాల విద్యార్థులు పాల్గొన్నారు.

## నిర్వహణ లోపం... వెలగని వీధి దీపం...

**సూర్య మల్లాపూర్**

పంచాయతీ పాలకులు లేకపోవడం, అధికారుల నిర్లక్ష్యం కారణంగా మండలంలోని రేగుంట గ్రామస్థులు అంధకారంలో మగ్గుతున్నారు. కొన్ని నెలలుగా వీది దీపాలు వెలగడం లేదని చీకట్లో భయానకంగా వుంటున్నా మని కాలనీ వాసులు వాపోతున్నారు. గ్రామపంచాయతీ నిధులు లేకపోవ డమే కారణమా..?కార్యదర్శి నిర్లక్ష్యమా..? ఏది ఏమైనప్పటికీ నెలలపాటుగా అంధకారంలో వుంటున్నామని గ్రామంలో కనీస వీధిదీపాలు ఏర్పాటు చేయకపోవడం కార్యదర్శి విధులపై అసంతృప్తి వ్యక్తం చేస్తున్నారు. త్వరి తగతిన సమస్య పరిష్కారించకపోతే దర్నా చేస్తామంటు సోషల్ మీడియా వేదికగా ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. ఇప్పటికైనా అధికారులు స్పందించి వీధీదీపాలు ఏర్పాటు చేస్తారా..అంధకారంలో వదిలేస్తారా వేచి చూడాలి. కార్మికుల ప్రయోజనాలు ప్రభుత్వం పెంచడం అభినందనీయం.